Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 01 Vol.No.01 | సంచిక : 302 Issue No.302 | శుక్రవారం Friday | అక్టోబరు 24, 2025 24 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## పెట్టుబడులకోసం పరుగులు..

- అపార అవకాశాలున్నాయని వెల్లడి
- పెట్రో కెమికల్ రంగంలో చొరవ చూపాలని పిలుపు
- దక్షిణాసియాకు చేరువలో వ్యూహాత్మక ప్రాంతంగా ఏపీ
- అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని టెక్ కంపెనీలకు ఆహ్వానం
- రెండో రోజు పర్యటనలో అబుదాబి పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ

2 పేజీలో..



అబుదాబి : దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.




### ప్రభుత్వమొక్కటే పరిపాలనలో పొరపెచ్చులు..!

- ఉపముఖ్యమంత్రి పిర్యాదు చేస్తే...
- ఉప సభాపతి అవన్నీ ఉత్తుత్తి కావచ్చేమో అంటున్నారు...
- హోంమంత్రి మాకు లేని ఇబ్బంది మీకేల అంటారు...
- గోదావరి జిల్లాలలో పేకాట ఊపిరినిస్తుందట
- కానీ కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది
- ఉక్కుపాదం మోపితే ఉపముఖ్యమంత్రి ఉగ్రరూపం దాల్చడం వెనుక..?
- కూటమిలో వేరు కుంపట్లు ఉన్నాయా..?
- భీమవరం డిఎస్పీ వ్యవహారంపై భిన్న వాదనలకు...!
- డిజిపి నివేదిక ఇస్తారా...నిలుపుదల చేస్తారా..
- పవనిజం లో పొరపాట్లు దొర్లుతున్నాయా...
- జనసైనికులలో అభ్యంతరాలకు అడ్డుకట్ట పడ్డట్లేనా..?
- పవనిజమా...రఘురాముడి నిజమా..!
- పోలీసులకు సవాల్‌గా మారిన పేకముక్కల కథ..

# ఏది నిజం.. ఎవరిది నిజం..?

(రామమోహన్ రెడ్డి)

ఏది నిజం...ఎవరిది నిజం అంటే అందుకు మౌనమే సమాధానం చెబుతుంది. ఒకే ప్రభుత్వం లో ఉన్న పెద్దలు ఒక సమస్య పై భిన్న స్వరాలు వ్యక్తపరుస్తున్న నేపధ్యంలో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతాయన్నది సహజం. సాధారణంగా అధికార ప్రతిపక్ష పార్టీలు ఒక సమస్యపై విభిన్న రీతిలో స్పందించటం పరిపాటి.కానీ స్వపక్షంలో నే విపక్షాల లాగా వేరు వేరు వాదనలు బైటికి వచ్చినప్పుడు ప్రజల్లో ఒకింత ఆలోచన ధోరణి మారుతుందనేది బహిరంగ సత్యం. అంటే స్వపక్షం అన్నది బాహ్య ప్రపంచంలో బాగా ఉన్నా అంతర్లీనంగా అనేక అపోహలు ఉన్నాయనేది స్పష్టం అవుతోందని చెప్పాలి.

సాధారణంగా ఒకే పార్టీకి చెందిన వారు ప్రభుత్వం లో ఉంటే స్వపక్షంలో విపక్ష ధోరణి ఉన్నా వారి భావాలు బహిరంగ పరచాలంటే కొంత అడ్డుకట్ట అడ్డుగా వస్తుంది.కానీ నవ్యాంధ్రప్రదేశ్‌లో సమర్ధవంతమైన, పరిపాలన దక్షత కలిగి,ఏ విషయంలో నైనా మేదో మథనం చేసి ముందుకు వెళ్లే దార్శనికత ఉన్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నా కూటమి గా ఉండటం మూలాన కూటమి లో ఉన్న కింది స్థాయి నాయకులు, కార్యకర్తలలో లోపిస్తున్న సమన్వయంతో సమస్యల పరిష్కారం లో కొంత ఇబ్బంది కర వాతా వరణం ఉందనే అపోహలు తలెత్తు తున్నాయి. ఇప్పుడు అలాంటిదే నేటి భీమవరం డీఎస్పీ వ్యవహారం కాబోలు. జూదం అంటే డబ్బు లేదా ఇతర విలువైన వస్తువులను లాభం పొందే ఆలోచనతో ఫలితం ఏమిటో కచ్చితంగా తెలియని ఏదైనా ఆటలో నియోగించడం.

2 పేజీలో..

## వివేకా కేసులో మరో కీలక మలుపు..



2 పేజీలో..

- హైదరాబాద్ కోర్టులో సునీతారెడ్డి పిటిషన్
- వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టును ఆశ్రయించిన కుమార్తె సునీత
- మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అభ్యర్థిస్తూ పిటిషన్ దాఖలు
- సుప్రీంకోర్టు సూచనల మేరకే ట్రయల్ కోర్టులో పిటిషన్
- అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉందని ఆందోళన
- సాక్షులను ప్రభావితం చేస్తున్నారని పిటిషన్‌లో ఆరోపణ

అమరావతి ప్రజా భూమి ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు జరపాలని కోరుతూ ఆయన కుమార్తె డాక్టర్ ఎన్. సునీతా రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడండి



2 పేజీలో..

- అవసరమైన జిల్లాలకు ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు పంపండి
- అప్రమత్తతే అన్నిటికీ పరిష్కారం..
- భారీవర్షాలపై దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అప్రమత్తంగా ఉండాలని యంత్రాంగానికి ఆదేశాలు
- ప్రభావిత జిల్లాలకు అత్యవసర నిధులు మంజూరు




## బాలకృష్ణ తాగి అసెంబ్లీకి రావడమేంటి..?

- స్పీకర్ విచక్షణ ఏమైనది..
- తుని లో బాలిక పైటీడీపీ లీడర్ అత్యాచారం ..
- ఒక నాయకుడు ఏఎస్పీని తిట్టడమేమిటి...
- వ్యవస్థీకృతంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు..
- జనార్ధన్ రావు,సురేంద్ర,జయచంద్రా రెడ్డి ఒక మాఫియా ముఠా...
- గూగుల్ సెంటర్ కు భూమిపూజ చేసిందే తమ ప్రభుత్వం..
- రాష్ట్రం ఎటూ పోతుందో అర్థం కావడం లేదు...
- రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ నడుస్తోంది..
- కూటమి ప్రభుత్వం పై వైసీపీ అధినేత జగన్

2 లో

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి: ఈ రాష్ట్రంలో ప్రభుత్వం లేదని పొలిటికల్ గవర్నెన్స్ నడుస్తోందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం ఆయన తాడేపల్లి వైసీపీ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడు తూ తునిలో బాలికపై టిడిపి నేత చేసిన అఘాయిత్యం పై దుమ్మెత్తిపోశారు.





## భరద్వాజ తీర్థం గాలికి వదిలారు..

(పెరిమిడి రఘు, ప్రజాభూమి ఆర్సిఇంచార్జ్, శ్రీకాళహస్తి)

భరద్వాజ తీర్థం పక్కనే కూర్చుని, నీటి అలలు తాకే చల్లని గాలిని ఆస్వాదించేవారు భక్తులు... చిన్నపిల్లల నవ్వులు, యాత్రికుల సందడి, నక్షత్ర వనంలో ఊయలల ఊగిసలాట... ఇవన్నీ ఇప్పుడు జ్ఞాపకాలే. ఒకప్పుడు కళకళలాడిన ఈ తీర్థం నేడు పిచ్చి మొక్కలతో నిండిపోయి పాడుబడిపోయింది. కార్తీక మాసం మొదలైనా, ఈ పవిత్ర ప్రదేశం వైపు భక్తుల కాలు కూడా తిరగడం లేదు. ఇదేనా అభివృద్ధి అని శ్రీకాళహస్తి ప్రజలు మండిపడుతున్నారు. దేవస్థానం అధికారులు భరద్వాజ తీర్థాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుతామని హామీ ఇచ్చి మాట తప్పారంటూ విమర్శిస్తున్నారు...పూర్తి వివరాలు వెళితే... శ్రీకాళహస్తి పరిసర ప్రాంతంలోని భరద్వాజ తీర్థం ఒకప్పుడు యాత్రికులు, స్థానికులతో కళకళలాడేది. దేవస్థానం ఆధ్వర్యంలో దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన అధికారులు, ఇప్పుడు ఆ మాటను గాలికి వదిలేశారు. కార్తీక మాసం ప్రారంభమైనా తీర్థం పరిసరాల్లో ఒక్క కదలిక కనిపించడం లేదు.

- భరద్వాజ తీర్థం పాడైపోయింది- పిచ్చి మొక్కలే పరిసరాల అలంకారం
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పి గాలికి వదిలిన దేవస్థానం అధికారులు
- కార్తీక మాసం మొదలైనా భక్తుల కదలికే లేదు భరద్వాజ తీర్థం దుర్వాసనలో మునిగింది
- పవిత్ర తీర్థం పక్కనే చెత్త, పిచ్చి మొక్కల రాజ్యం
- నక్షత్ర వనం పేరు మిగిలి - ఊయాల జ్ఞాపకం మాత్రమే!
- పిల్లల ఆటస్థలంగా ఉండేది, ఇప్పుడు పాడుబడిన ప్రదేశం స్థానికుల ఆగ్రహం
- తీర్థాన్ని అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిన అధికారులు
- పండుగల టైంలో కళకళలాడే ప్రదేశం ఇప్పుడు నిశ్శబ్దంలో



2 లో




## మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

» కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, విజయనగరం : ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాకు చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు పొరపాటున బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో అక్కడి నేవీ అధికారుల ఏపీ మత్స్యకారులను బందీలు చేశారు. ప్రస్తుతం ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే బాధితులను తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకువచ్చే చర్యలను వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ సమస్యపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తో చర్చించి పరిస్థితిని వివరించారు.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం !



దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్ధిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవ డంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దాని నుండి వైదొలగడం గమనార్హం. సుప్రీం కోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరం లోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది.

అయినా, అత్యున్నత న్యాయ స్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలో ని బిజెపి ప్రభుత్వంతో పా టు, కేంద్ర ప్రభు త్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయిం చేందుకు శక్తివం చన లేకుండా పాటుప డ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసం చా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలీటి మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్య లను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

## ఏది నిజం.. ఎవరిది నిజం..?

మొదటి పేజీ తరువాయి

సాధారణంగా ఈ ఆట ఫలితం కొద్ది సమయంలోనే వెల్లడి చేయబడుతుంది.అయితే ఈ జూదం అనేక కుటుంబాలని విచ్ఛిన్నం చేస్తుంది అందుకే ప్రభుత్వాలు ఈ క్రీడ పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడరు.కానీ భీమవరం ,గోదావరి జిల్లాల్లో పేకాట పదమూడు ముక్కలాట అనేది ఒక సరదాగా నిత్యం ఆడుతూ ఉంటారన్నది బహిరంగ సత్యం. ఆ జిల్లా వాసులు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా వారి మానసిక పునరుత్తేజానికి ఈ ఆటను ఎంచుకుంటారు. ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా డబ్బున్న వారి సరదాకు ఏవి అడ్డురావు.ఎటొచ్చి పేదవాడికే అన్ని చట్టాలు అనేది నానాటి నుండి నేటి వరకు జరుగుతున్న తీరు.అయితే ఇక్కడ ప్రధానంగా ఆలోచింప చేస్తున్న విషయమే అచ్చర్యానికి గురి చేస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ అనేక సందర్భాలలో పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం పరపాటిగా మారిందనే విషయాలు చర్చల్లో నడుస్తున్నాయి.పిఠాపురం లో జనసైనికులకు టీడీపీ కార్యకర్తల మధ్య తలెత్తిన వివాదం కావచ్చు.. ఆయన ఏజెన్సీ పర్యటన లో భద్రతా వైఫల్యం ఇలా సంఘటనలు అనేకం చోటు చేసుకున్న పవన్ కోపం టీ కప్పులో తుఫాన్ లాంటిదన్న సద్విమర్శ కూడా లేకపోలేదు.అయితే ఇక్కడ భీమవరం డీఎస్పీ విషయం లో ఉపముఖ్యమంత్రి హోదాలో ఆగ్రహం వ్యక్తం చేస్తే ఉపసభాపతి రఘురామ చాలా నింపాదిగా మీడియా సమావేశంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు,అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తో కలిసి భీమవరం డీఎస్పీ వ్యవహారం కు ముగింపు పలకడం చక్కటి పరిణామంగ కూటమి నేతలు భావిస్తున్న ప్రతిపక్ష పార్టీల నుంచి కొన్ని విమర్శలు ఎదుర్కొక తప్పడం లేదు.పదమూడు ఆకుల పేక ముక్కల కథకు తాత్కాలిక ముగింపు పడినట్లయింది.

## పెట్టుబడులకోసం పరుగులు..

మొదటి పేజీ తరువాయి

యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఎ స్క్వేర్‌లో ఏడీఎన్ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలు గురించి చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం అన్నారు. ఏడీఎన్ఓసీ%-%ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారం పైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.

**అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్‌తోనూ భేటీ**

అబుదాబీ చాంబర్ చైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సీఎం తెలిపారు. కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందన్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 ఇంటర్నేషనల్ సంస్థను ఏఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

**టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్**

అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్నార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్స్పెక్షన్ సీఈవో ఆశీష్ కోషి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్‌తో పాటు పరిశ్రమలశాఖ, ఈడీబీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భరద్వాజ తీర్థం గాలికి వదిలారు..



**పిచ్చి మొక్కలతో నిండిన తీర్థం పరిసరం**

ఒకప్పుడు సేదతీరే ప్రదేశంగా ఉన్న లోబావి ఇప్పుడు పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఎక్కడ చూసిన పాడుబడ్డ ఆట వస్తువులు, పచ్చిక మొక్కలతో కప్పబడి ఉన్న మార్గాలు మాత్రమే కనిపిస్తున్నాయి. యాత్రికులు రావాలన్న ఆసక్తి కోల్పోతున్నారు. స్థానికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**దేవస్థానం అధికారులపై మండిపడుతున్న ప్రజలు**

భరద్వాజ తీర్థం, నక్షత్ర వనం వంటి ప్రదేశాలు పండగల సమయంలో యాత్రికులతో కళకళలాడేవి. ఇప్పుడు ఆ దృశ్యం కనిపించడం లేదు. పండగల టైంలో ఇక్కడ సందడి ఉండేది... ఇప్పుడు పిచ్చి మొక్కలే కనిపిస్తున్నాయి. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నక్షత్ర వనం పేరు మిగిలి, రూపం మాయమైంది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవోగా పెద్దిరాజు ఉన్న సమయంలో నక్షత్ర వనంలో చిన్నపిల్లల కోసం ఉయ్యాలు, ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. అప్పట్లో పిల్లలు ఉత్సాహంగా ఆడుకునేవారు. ఇప్పుడు అవన్నీ పాడైపోయి, ఉయ్యాలు కూడా కనిపించకుండా పోయాయి.

**దుర్గంధంతో యాత్రికుల ఇబ్బంది..**

భరద్వాజ తీర్థంలోని నీరు పూర్తిగా పాడైపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. నీటి స్వచ్ఛత లేకపోవడంతో యాత్రికులు అక్కడ నిలబడలేకపోతున్నారు. ఇంత పవిత్రమైన తీర్థం ఈ స్థాయికి దిగజారడం దేవస్థానం నిర్లక్ష్యానికి నిదర్శనం.అంటూ ప్రజలు మండిపడుతున్నారు.

**మహాశివరాత్రికి ముందే అభివృద్ధి చేయాలి**

స్థానికులు, భక్తులు దేవస్థానం అధికారులను వేడుకుంటున్నారు ఇంకనైనా వచ్చే మహాశివరాత్రికి ముందే తీర్థాన్ని శుభ్రపరచి, ఆట వస్తువులు పునరుద్ధరించి, సుందరంగా తీర్చిదిద్దాలి. భక్తులకు, స్థానికులకు ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.అని విజ్ఞప్తి చేస్తున్నారు.

**తిరిగి రావాలి..**

ఒకప్పుడు యాత్రికులతో సందడిగా, పిల్లల నవ్వులతో నిండిన భరద్వాజ తీర్థం ఇప్పుడు క్షీణావస్థలో ఉంది. అధికారులు కనీసం ఇప్పుడు అయినా చొరవ చూపి పాత కీర్తి తెచ్చిపెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

బుధవారం రాత్రి ఇదే విషయంపై విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా జై శంకర్ తెలియజేశారు. అలానే బంగ్లాదేశ్ లో ఉన్న ఇండియా మిషన్, కోస్ట్ గార్డ్ లతో నిరంతరం ఇదే విషయంపై సంప్రదింపులు జరుపుతున్నట్టు రామ్మోహన్ నాయుడుకు విదేశాంగ శాఖ మంత్రి ప్రస్తుత పరిస్థితిని తెలియజేశారు. కాగా, విజయనగరం జిల్లా భోగాపురం ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు.. ఈ నెల 13న విశాఖలోని రెల్లివీధికి చెందిన సత్యనారాయణకు చెందిన బోటును తీసుకొని చేపల వేటకు వెళ్ళారు. బుధవారం తెల్లవారుజామున వేట కొనసాగిస్తుండగా పొరపాటున బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి వెళ్లినట్టు గుర్తించారు. దీంతో అక్కడి నౌకాదళ అధికారులు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. ఈ సంఘటనపై ఇప్పటికే దుబాయ్ పర్యటనలో సీఎం చంద్రబాబు నాయుడు సైతం సత్వరమే స్పందించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా నిరంతరం అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించడమే కాకుండా వారిని జాగ్రత్తగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## వివేకా కేసులో మరో కీలక మలుపు..

తదుపరి దర్యాప్తు కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల సూచించిన నేపథ్యంలో, ఆమె ఈ పిటిషన్‌ను దాఖలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో దర్యాప్తును కేవలం కొందరికే పరిమితం చేస్తే అసలైన సూత్రధారులు తప్పించుకునే ప్రమాదం ఉందని, ఇప్పటికే తండ్రిని కోల్పోయి తీవ్ర వేదనలో ఉన్న తనకు అన్యాయం జరగకూడదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సాక్షులను ప్రభావితం చేసేందుకు తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని స్వయంగా సీబీఐ, ఏపీ పోలీసులే సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారని ఆమె గుర్తుచేశారు. ఈ కేసులో ఐదో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి, కడప జైలులో అప్రూవర్‌గా మారిన నాలుగో నిందితుడు దస్తగిరితో భేటీ అయి, ఆయన్ను ప్రలోభపెట్టేందుకు, బెదిరించేందుకు ప్రయత్నించారని సునీత ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆమె కోర్టుకు విన్నవించారు. అంతేకాకుండా, వివేకా వద్ద పీఏగా పనిచేసిన ఎంవీ కృష్ణారెడ్డి, తొలుత ఫిర్యాదు చేసి.. ఆ తర్వాత తనపైన, తన భర్త రాజశేఖర్ రెడ్డిపైన, అప్పటి సీబీఐ దర్యాప్తు అధికారి రాంసింగ్‌పైన తప్పుడు కేసు పెట్టారని సునీత పేర్కొన్నారు. అయితే ఏపీ పోలీసులే విచారణ జరిపి అది అసత్య కేసని తేల్చి తుది నివేదిక ఇచ్చారని ఆమె తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో, కేసును లోతుగా దర్యాప్తు చేసి సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసేలా సీబీఐని ఆదేశించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు.

## ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడండి

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షప్రభావిత జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య తదితర జిల్లాల పరిస్థితిపై మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఆర్టిజీఎస్ అధికా రులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీవర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితం అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు ఎస్డీఆర్ బృందాలను, నెల్లూరు జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తక్షణం మోహరించాలని ముఖ్యమంత్రి సూచనలిచ్చారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, రహదారులు, భవనాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, పిల్లలకు పాలు లాంటి ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. తీవ్ర వర్షాల కారణంగా కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని సీఎం అధికారులకు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పంట నష్టం జరక్కుండా చూడాలని సీఎం సూచనలిచ్చారు. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహాలతో చెరువులు నింపేందుకు చర్యలు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు.

## బాలకృష్ణ తాగి అసెంబ్లీకి రావడమేంటి..?

అలాగే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఏఎస్పీ పై చేసిన వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు.అలాగే ప్రస్తుతం రాష్ట్రంలోప్రధాన సమస్య గా నడుస్తున్న నకిలీ మద్యం మొలకలచెరువు సంఘటన పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు." వ్యవస్థీకృత పద్ధతిలో అక్రమ మద్యం అమ్ముతున్నారు. ఈ రకమైన మద్యం మాఫియా ప్రపంచ చరిత్రలోనే లేదు. రాష్ట్రంలో నకిలీ మద్యం ఫ్యాక్టరీలు కనిపిస్తున్నాయి. వారు తయారు చేసిన నకిలీ మద్యాన్ని వారి షాపుల్లోనే (మాఫియా చేతుల్లో ఉన్న షాప్‌లు) అమ్ముతున్నారు. ఇంకా పర్మిట్‌రూమ్‌ల్లోనూ, బెల్టుషాపుల్లోనూ అమ్ముతున్నారు.నకిలీ మద్యం వెనక ఉన్నది టీడీపీ ఇన్‌ఛార్జ్. ఆయన టీడీపీ అభ్యర్థి. జయచంద్రారెడ్డి. ఆయన గత ఎన్నికల్లో పోటీ కూడా చేశాడు. మరో వ్యక్తి జనార్ధన్‌రావు. మరో వ్యక్తి సురేంద్రనాయుడు. వీరంతా ఒక మాఫియా. వారు గత ఎన్నికల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం కూడా చేశారు.

ఇదే జనార్ధన్‌రావు విదేశాల్లో ఉండి, రెండు రోజుల్లో వచ్చి రెండు రోజుల్లో లొంగిపోతాడని ఎల్లో మీడియాలో ముందే ఊదరగొట్టారు. దీన్ని సీబీఐకి అప్పగిస్తే, అన్ని వాస్తవాలు తెలుస్తాయి. కానీ, చంద్రబాబు ఆ పని చేయకుండా, ఎప్పుడూ సిట్‌పైనే ఆధారపడతాడు. ఎందుకంటే ఆ సిట్ పూర్తిగా



చంద్రబాబు అందుబాటులోనే ఉంటుంది.మద్యం ఇకపై అమ్మేటప్పుడు బాటిళ్లపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అసలు ఆ షాప్‌లు ఎవరి చేతుల్లో ఉన్నాయి. అవి చంద్రబాబు చేతుల్లోనే కదా? అంటే దొంగ చేతికి తాళం ఇచ్చినట్లు కాదా?. మరి అలాంటప్పుడు ఎవరు స్కాన్ చేసేది?.

చంద్రబాబు అనే వ్యక్తికి, సిగ్గు, ఎగ్గూ ఏదీ లేదు. ఎక్కడా నైతికత లేదు. మాటలు కోటలు దాటుతాయి. చేతలు గడప దాటవు. పర్ఫార్మెన్స్ వీక్. క్రెడిట్ చౌర్యంలో పీక్. ఇతరులు చేసిన పనిని నిస్సిగ్గుగా తన ఖాతాలో వేసుకుంటాడు. 2020 నవంబరులో విశాఖలో అదానీ డేటా సెంటర్‌కు బీజం పడగా, 2023, మే 3న దానికి శంకుస్థాపన చేశాం. అదొక్కటే కాదు. సబ్‌సీ కేబుల్. అంటే సముద్ర గర్భం నుంచి కేబుళ్ల ఏర్పటు. దాన్ని సింగపూర్ నుంచి తీసుకొచ్చే పనికి అంకురార్పణ కూడా అప్పుడే మొదలైంది.ఈ సబ్‌సీ కేబుల్ అనేది, డేటా తేకపోతే, ఏ డేటా సెంటర్ రదు. నాడు అదానీ డేటా సెంటర్‌కు మా హయాంలోనే ఫౌండేషన్ వేశాం. 2022లో. మా అందరి కృషి వల్ల, ఈరోజు విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటవుతోంది. నాటి ప్రాజెక్టు విస్తరణే ఇప్పటి గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు.మన రాష్ట్రంలో అంతపెద్ద పెట్టుబడి పెడుతున్న అదానీ గ్రూప్‌కు క్రెడిట్ ఇవ్వాలి కదా? చంద్రబాబు వారికి కనీసం థాంక్స్ చెప్పాడా? లేదు. %-% ఎందుకంటే, ఎప్పుడైతే ఆ పేర్లు చెప్పడం మొదలుపెడతారో.. వెంటనే ఆ క్రెడిట్ మొత్తం వైయస్సార్‌సీపీకి, ఆ ప్రభుత్వానికి పోతుంది. అందుకే ఎక్కడా అదానీ అన్న పేరు లేకుండా, కేవలం గూగుల్ డేటా సెంటర్ అని మాత్రమే చెబుతున్నారు. అసలు విశాఖ గురించి ఇంత ఆలోచన చేసింది నాడు మేమే. హైదరాబాద్, చెన్నై, బెంగళూరుతో పోటీ పడగలిగింది ఒక్క విశాఖ అని నమ్మిన మేము, ఆ దిశలో నగర అభివృద్ధి కోసం ఎంతో చేశాం.భోగాపురం ఎయిర్‌పోర్టు కోసం రూ.900 కోట్లు ఖర్చు చేసి భూసేకరణ చేసి, అన్ని అనుమతులు తెచ్చి, 30 శాతం పనులు చేశాం.టీడీపీ నాయకులు పచ్చ కండువా వేసుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి భయపెట్టి పని చేయించుకుంటున్నారని" వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు.

# పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధి

**-దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుంది**
**-సిఎస్ తో భేటీ అయిన నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం**





అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు. అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయా నంద్ కు ఆయన సూచించారు.అనంతరం విశాఖపట్నం, అమరావతి,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చా ర్జిగా నియమించ డం జరుగుతుం దని చెప్పారు. రాష్ట్రం లో వివిధ ప్రాజెక్టులను వేగవతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు. కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు, పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయా నంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్ర హ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు.

కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్,బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్కృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మౌలిక సదుపాయాలను సృష్టించడం,ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వా రా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది.దీని ద్వారా పెద్దఎత్తున రహదారులు వంతెనలు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.

ఈ ప్రాజె క్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి,పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహద చేస్తాయి.అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య-అభివృద్ధి సంస్థలను బలోపేతం చేయ డానికి ప్రాధాన్యత ఇస్తుంది. అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐఐటి ఇతర నైపుణ్య-శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహదపడుతుంది.పూర్వోదయ పథకం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు,ఉద్యోగ అవకా శాలు, నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తుంది. అంతేగాక పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం తోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ వ్యవసాయం, మత్స్య సంపద వంటి రంగాల్లో విలువ జోడింపును ప్రోత్స హిస్తుంది. సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశం అంతటా ఆర్థిక అసమానతలను తగ్గిస్తుంది.

మెరుగైన కనెక్టివిటీ మరియు పారిశ్రామిక సామర్థ్యం తూర్పు రాష్ట్రాలను ఎగుమతులు మరియు స్థిరమైన ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉంచుతాయి.అదే విధంగా తూర్పు భారతదేశంలో స్థిరమైన అభివృద్ధి వైపు పూర్వోదయ ఒక ముఖ్యమైన ముందడుగా చెప్పవచ్చును. సమానమైన వృద్ధిని సృష్టించడం మరియు తూర్పు భారత దేశాన్ని శక్తివంతమైన ఆర్థిక శక్తి కేంద్రంగా మార్చడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మౌలిక సదుపాయాలు,విద్య మరియు ఆర్థిక సాధికారతలో కొనసాగుతున్న పెట్టుబడులతో 2047 నాటికి వికసిత్ భారత్ అనగా అభివృద్ధి చెందిన భారతదేశంగా మారే ప్రయాణంలో పూర్వోదయ పథకం తూర్పు తీర ప్రాంతంలో ఒక కీలక పాత్ర పోషించనుంది.
ఈసమావేశంలో నీతి ఆయోగ్ అదనపు సిఇఓ పార్ధసారధి రెడ్డి,రాష్ట్ర ఆర్థిక,ప్రణాళికల శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్,ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,ప్రణాళికాశాక జెఎస్ అనంత శంకర్,నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి జి.గణేశ్ కుమార్ పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రకృతి సాగు...
# పోషకాలతో ఆరోగ్యం బాగు



**-ప్రయోగాత్మకంగా వెజిటబుల్ ఏటీఎం, కిచెన్ గార్డెన్ల ఏర్పాటు**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ వినూత్న ఆలోచన**
**-ఏ.కొండూరు మండలంలో పర్యటన**
**-కృష్ణారావు పాలెం గురుకులం, ఏ.కొండూరు ధాన్యం సేకరణ కేంద్రం పరిశీలన**
**-ధాన్యం సేకరణ షెడ్యూల్ కు 7337559375 వాట్సాప్ నెంబర్**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
గురుకుల విద్యార్థుల కు పోషకాలతో కూడిన ఆహారం అందించడానికి, పంట ద్వారా ఆదాయం ఆర్జించడానికి కిచెన్ గార్డెన్, వెజిటబుల్ ఎటిఎం దోహదం చేస్తాయని ఎన్టీఆ ర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గురువారం ఏ. కొండూరు మండలంలో కలెక్టర్ పర్యటించారు. కృష్ణారావు పాలెం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, రామన్నపాలెంలో ప్రకృతి వ్యవసాయ పొలాలు, ఏ.కొండూరులో రైస్ మిల్లు, ధాన్యం సేకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లా డుతూ.... జిల్లాలోని 12 గురుకులాలలో ఏడు గురుకులాలను ప్రకృతి సాగుకు అనుకూలమని గుర్తించామని, వీటిలో నాలుగు గురుకు లాల్లో ప్రకృతి సాగు ప్రారంభించామని చెప్పా రు. దుంప జాతులు, తీగ జాతులు, ఆకుకూ రలు సహా 22 రకాల కూరగాయలను సహజ సిద్ధంగా పెంచుతున్నామన్నారు. తెగుళ్ల నివార ణకు ద్రవ జీవామృతం, ఘనజీవామృతం వాడుతున్నామని, రసాయన మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు. గురుకుల విద్యార్థులకు అవసరమైన, పోషక విలువలతో కూడిన కూరగాయలు లభించడమే కాక వీటి ద్వారా ఆదాయాన్ని కూడా ఆర్జించవచ్చని తెలిపారు. మొదటి నెలలో పాలకూర, రెండవ నెలలో తోటకూర, మూడవ నెలలో మిరప వంగ, బెండ, నాలుగవ నెలలో క్యారెట్.. ఇలా ఒక్కో నెలలో ఒక్కో పంటతో ఆదాయం పొందే వెజిటబుల్ ఎటిఎం విధానం అమలు చేస్తున్నామన్నారు. ఈ ప్రకృతి సాగులో విద్యార్థులను కూడా భాగస్వాముల్ని చేస్తున్నామని తద్వారా వారికి సాగు పద్ధతులు, పోషకాలపై అవగాహన వస్తుందన్నారు. విద్యార్థిను ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఐరన్ అధికంగా ఉండే మునగ, బొప్పాయి కూడా సాగు చేస్తున్నామన్నారు.ఏ. కొండూరులో రైస్ మిల్లును పరిశీలించి రైతు సేవ కేంద్రాలకు సకాలంలో గోనె సంచులు పంపాలని ఆదేశించారు.రామన్నపాలెంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో దాదాపు 30 రకాల పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, దుంప, తీగ జాతులను పండిస్తున్న కే. ప్రశాంత్ అనే రైతు పొలాన్ని పరిశీలించారు. ప్రధాన పంట ఖర్చును అంతర పంటల ద్వారా పొందే విధానాన్ని, ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏ. కొండూరులో వరి ధాన్య సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం సేకరణ షెడ్యూల్ ను వాట్సాప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. 7337559375 నెంబర్ కు ఈ క్రాప్ లో నమోదైన రైతు ఆధార్ నెంబర్ పంపితే, శాంపిల్ టెస్టింగ్, సేకరణ తేదీ సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలియజేస్తామన్నారు. వాట్సప్ లేని రైతులు వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ సమాచారం పొందవచ్చని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమాచారం కోసం 1967 టోల్ ఫ్రీ నెంబర్ ను లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 7702003571ను సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డిఓ కే. మాధురి, ఏపీ సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై.శంకర్ నాయక్, తహసిల్దార్ కె. లక్ష్మి, డిఎంఎం నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై
# ప్రభుత్వ మెడలు వంచుతాం

**-కోటి సంతకాల సేకరణలో దీపికా వేణురెడ్డి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషితో సాకారమైన నూతన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా పోరాడుతామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రడ్డి, వై.ఎస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాలగంటి చైతన్య, జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి లు పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా గురువారం పట్టణంలో వైకాపా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సద్భావన సర్కిల్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రం లో 2019 వరకు 11 ప్రభుత్వ మెడికల్ కళాశా లలో 2550 మెడికల్ సీట్లు మాత్రమే ఉండేవ న్నారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 4500 మెడికల్ సీట్లు పెంచేలా చర్యలు తీసుకు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యా ప్తంగా రూ.8 వేల కోట్లతో 17 మెడికల్ కళాశాల ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. 2023 - 24 లోనే 5 మెడికల్ కళాశాలలో ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. పులివెందుల, పాడేరు మెడికల్ కళా శాలల నిర్మాణాలు సైతం వైసీపీ హయాంలోని పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన కళాశాలలకు సంబంధించి స్థలాల కేటాయింపు తో పాటు నిర్మాణాలకు కూడా 30% నుంచి 70% పూర్తి అయ్యాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలో సైతం ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనం తరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక తన వాళ్లకు కళాశాలలు కట్టపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వస్తే వాటికి అనుబంధంగా బోధనా ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయని ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం పిపిపిని తెరపైకి తెచ్చిందన్నారు. ఇది అమలు జరిగితే ఎంతోమంది పేదలు వైద్యులు కావాలన్న కల కలగానే మిగిలిపోవడంతో పాటు వైద్యాన్ని కూడా కొనాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు నష్టం కలిగిన ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని, కలిసికట్టుగా ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు. కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఇప్పటికే కూట మి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందని, ప్రభుత్వ ఆసుపత్రులను కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ఆధీనంలోనే నడపాలన్నారు. మెడికల్ కళాశాలల కోసం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మున్సిపల్ వైస్ చైర్మన్ లు జబీవుల్లా, బలరామిరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు చౌళూరు మధుమతి రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి, నాయకులు మనోజ్, కదిరేష్ తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కౌన్సిలర్ షాజియా..పరామర్శించిన పార్టీ నేతలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని 15 వ వార్డు కౌన్సిలర్ షాజియా ప్రమాదంలో గాయపడి పట్టణంలోని తేజ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందు తున్నారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి గురువారం ఆసుపత్రికి వెళ్లి షాజి యాను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకొని పార్టీ కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొనాలని షాజియాకు సూచించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర బూత్ కమిటీల సహాయ కార్యదర్శి వరుణ్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నవీన్, నాయకులు శబరీష్ రెడ్డి, సలాం, అయూబ్, రంగారెడ్డి, బాబాజాన్, సూరి, వేణు గోపాల్ రెడ్డి, హరి తదిత రు లు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి తనయుడు మణిహాస్



**ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న యూనివర్సిటీని సందర్శించిన మంత్రి**

ప్రజాభూమి, అనంతపురము
ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న ఏపీ ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను గురువారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనయుడు దగ్గుపాటి మణిహాస్ కలిశారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ లోని యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ లో మణిహాస్ కెమికల్ ఇంజనీర్ గా మొదటి సంవత్సరం చదువుతున్నారు. మంత్రి లోకేష్ తన పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్ యూనివర్సిటీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయనకు దగ్గుపాటి మణిహాస్ ఘన స్వాగతం పలికారు. ఎలా చదువుతున్నావ్...ఎలా ఉన్నావ్ అంటూ మణిహాస్ ను నారా లోకేష్ ఆప్యాయంగా పలుకరించారు. ఇక్కడ వాతావరణానికి అలవాటు పడ్డావా? చదువు ఎలా సాగుతోందంటూ ఆరా తీశారు. బాగా చదివి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా నారా లోకేష్ మణిహాస్ కు సూచించారు. ఆ తర్వాత మెల్‌బోర్న్ యూనివర్సిటీ వీసీ మైఖేల్ వెస్లీ, సీనియర్ అధ్యాపకులతో నారా లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య అభివృద్ధి, ఆవిష్కరణలకు కొత్త మార్గాలను సృష్టించడానికి ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఎల్ఓటి, క్వాంటం రీసెర్చ్‌ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మణిహాస్ మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ ను ఆస్ట్రేలియాలో కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం పడుతున్న తపన గురించి ఇక్కడ తెలుగు వారే కాకుండా, ఆస్ట్రేలియాలో ప్రముఖులు కూడా చర్చించుకుంటున్నారని మణిహాస్ పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థులు

ప్రజాభూమి, ధర్మవరం



అనంతపురం లోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 7వ తేదీన నిర్వహించిన ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీల్లో ధర్మవరంలోని జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులలో అండర్ 17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎస్. ఐశ్వర్య ఎస్. అతికా అలాగే అండర్ 19 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎస్ అక్షిత ఎస్. జుహా తబుసుమ్ ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు ఎంపికైన విద్యార్థులు ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సిస్టర్ సుజాత, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తోటి విద్యార్థులు హృదయపూర్వక అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



శ్రీ సూర్య వంశ ఒడియ రాజుల వడ్డెర్ల సంఘం, ఓసిసిఐల ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం, గుత్తిలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో జరి గింది. ఈ సందర్భంగా ఓసిసిఐ రాష్ట్ర అధ్యక్షురాలు, దేరంగుల లక్ష్మీదేవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బత్తుల మారుతి ప్రసాద్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వడ్డెర్లకు, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులలో 15 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీ ఓ జారీ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఆచరణలో అమలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. వడ్డెర్లకు మైనింగ్ లీజు ఇవ్వడంతో వడ్డెర్లందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఈ సంబరాలు చేసుకోవడం ఈ కారణంగా తమకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ఐటీ మంత్రి లోకేష్ కు, స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వడ్డెర్లకు, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజ్ లలో 15% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడంతో ఈ సంబరాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యవంశ వడి య రాజుల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు పీట్ల చిరంజీవి,తిరుపతయ్య,అధ్యక్షులు హను మంతు, సెక్రటరీ చంద్ర, ఓసిసిఐ జీవితకాలపు సభ్యులు వరదరాజులు, వడ్డే వీరాంజి, మునేష్, రంగస్వామి,పోతులూరు,నాగరాజు,మల్లికార్జున,సాయి,అంకన్న,వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# దోస లేడు గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి, పుట్లూరు.




పుట్లూరు మండలంలోని దోసలేడు గ్రామంలో గురువారం మెడికల్ కాలేజీల ప్రైవే టీకరణ వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డిఆదేశాల మేరకు సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సాకే శైలజనాథ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మెడికల్ విద్యార్థుల కోసం మెడికల్ కాలేజీలను నిర్మిస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని దీనికి వ్యతిరేకంగా సింగనమల నియోజకవర్గం లో కోటి సంతకాల సేకరణకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 28వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు చేపడతామన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో రాజకీయ పార్టీలు ,మేధావులు, పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

ప్రజాభూమి, పుట్లూరు
పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు ఈనెల24, 25 తేదీలలో స్కూల్ గేమ్స్ ఎంపీగా జరుగునని పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఎంఈఓ లు శ్రీదేవి, ప్రేమ్ కుమారులు తెలిపారు. మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన అండర్ 14, 17 బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్, సెటిల్ ,బ్యాడ్మింటన్ ,యోగా, చెస్, అథ్లెటిక్ ఆటలను ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారని, 25వ తేదీన అండర్ 14 బాలుర కబడి, కోకో, వాలీబాల్, సెటిల్, బ్యాడ్మింటన్ ,యోగా, చెస్సు, అథ్లెటిక్స్ గేమ్స్ అండర్ 17 బాలుర కబడ్డీ, కోకో, సెటిల్, బ్యాడ్మింటన్, అట్లాంటిక్స్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన దీపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్
వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు పొనగంటి చైతన్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి గురువారం హాజరైనారు. కార్యక్రమం అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ దీపికా వేణురెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు ఫయాజ్ భాష, నాయకులు వేణురెడ్డి, మధుమతి రెడ్డి, రామకృష్ణారెడ్డి, కదిరిష్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యను సన్మానిస్తున్న దృశ్యం

## రచ్చబండ కోటి సంతకాల సేకరణా కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఆడ లేక మద్దిలోడు అన్నట్లు కూటమి ప్రభుత్వ సాగుతుందని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కేటాయించిన మెడికల్ సీట్లు వద్దని చంద్రబాబు లేఖ రాయడం దుర్మార్గమని తెల్లం బాలరాజు మండిపడ్డారు.మెడికల్ సీట్ల కోసం పక్క రాష్ట్రాలు కేంద్రం వద్ద ప్రదక్షిణలు చేస్తుంటే రాష్ట్రానికి కేటాయించిన సీట్లను వద్దని లేఖ రాయడం ఏమిటని ప్రశ్నించారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఏమైనా ఉంటుందా అని ప్రశ్నించారు.మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో మంజూరైన 17 వైద్య కళాశాలలో దశలవారీగా పూర్తి చేసి పేదలకు వైద్యం, వైద్య విద్య అందుబాటులో ఉంచాల్సింది పోయి ప్రైవేటు పరం చేసి పేదలకు విద్యా వైద్యం దూరం చేస్తారా అని మండిపడ్డారు.ఆ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం గ్రామస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛందంగా సంతకాలు సేకరిస్తాం అని అన్నారు.కూటమి ప్రభుత్వ అక్రమాలు అన్యాయాలను ఎప్పటికప్పుడు అడ్డుకునేందుకు ప్రజల పక్షాన పోరాటాలకు వైఎస్ఆర్సిపి సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. సంతకాల సేకరణలో మహిళలు, యువత, వృద్ధులు సైతం పాల్గొని విశేషం. సంతకాల సేకరణ ఒక మహా ఉద్యమంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, వివిధ సంఘాల నాయకులు, అనుబంధాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా పోలవరం మాజీ ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి




పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం పోలవరం నిర్వాసితులకు సమస్యలు సృష్టిస్తున్న కొంతమంది దళారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో గతంలో ప్రభుత్వం వారికి కల్పించిన ఏవైతే భూములు ఉన్నాయో అవి పోలవరం ప్రాజెక్టు కోసం సమస్తం త్యాగం చేసిన నిర్వాసిత గిరిజనులు భూములను సుమారు 250 ఎకరాలు వారికి అప్పగించి ఎటువంటి అక్రమార్కుల చేతిలో బానిసత్వం కాకుండా నిర్వాసితులకు న్యాయం జరిగేలా చేశాను అని తెలియజేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కి అక్రమాలకు ఒడిగడుతున్నారు అని ఎవరైతే అక్రమార్కులు ఉన్నారు వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్వాసిత గిరిజనులకు న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. అధికారులను హెచ్చరిస్తూ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు.

అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్సై కి ఫోన్లో సంభాషించి వారి సమస్యను తెలియపరిచారు.

## ఆర్థిక ఇబ్బందులు తాగలేక ఆత్మహత్యానికి పాల్పడ్డ మహిళ

ప్రజా భూమి, కామవరపుకోట

తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన గంగిరెడ్డి రాజేశ్వరి 28 అనే వివాహిత ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది గమనించిన బంధువులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. చీటీల వ్యాపారం చేస్తున్న ఈమె సరైన సమయానికి చీటీలు వసూలు కాకపోవడం తో ఆర్థికపరమైన ఇబ్బందులు రావడం, అంశాలతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తడికలపూడి పోలీసులు ప్రాథమిక విచారణలో వివరాలు తెలిసినట్లు వెల్లడించారు. దీనిపై కేసు కట్టి విచారిస్తున్నట్లు తడికలపూడి ఎస్సై చెన్నారావు చెప్పారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు చెప్పారు.

## పొగాకు పంటకు ప్రతికూలంగా మారిన వర్షాలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు పొగాకు పంటకు ప్రతికూలంగా మారాయని రైతులు వాపోతున్నారు. సుమారు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు వలన పొగాకు పంట వేసే భూములలో వర్షం నీరు ఇవక వేయడంతో పంట వేయడానికి భూములు అనుకూలంగా లేవని తెలుపుతున్నారు. మండలంలో సుమారు 3000 నుండి 3,500 ఎకరాల వరకు రైతులు వర్జీనియా పొగాకు పంటను పండిస్తుంటారు. వర్జీనియా సాగుతో ఈ ప్రాంత వ్యవసాయ కూలీలకు సుమారు ఎనిమిది నెలలపాటు ఉపాధి ఉంటుంది. ఇప్పటికే గత రెండు నెలలుగా పొగాకు నారుమళ్ల పెంపకంలో అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి లభిస్తుంది. పొగాకు నారు చేతికి వచ్చి, పొగాకుతోటలు వేయడానికి రైతులు సిద్ధమవుతున్న తరుణంలో భారీ వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయి. దీనిపై మండల వ్యవసాయ అధికారిణి ముప్పిడి ప్రియాంక మాట్లాడుతూ పొగాకు పంట వేయడానికి కురుస్తున్న వర్షాలు పెద్ద ఆటంకం కాబోవని తెలిపారు. వాతావరణ సూచనల ప్రకారం మరో రెండు రోజులు అధిక వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. మండలంలోని భూముల తీరును బట్టి వర్షాలు తగ్గిన రెండు రోజులకే పొగాకు పంట వేయడానికి ఎక్కువ శాతం భూములు అనుకూలంగా ఉంటాయని ఏవో ప్రియాంక చెప్పారు. మరీ లోతట్టు భూములలో మాత్రమే నీరు నిల్వ ఉండి మరికొంత ఎక్కువ సమయం తీసుకుంటుందని అన్నారు. గత ఏడాది వర్జీనియా పొగాకు దిగుబడులు, ధర రైతులకు అనుకూలంగా ఉండడంతో ఈ ఏడాది వర్జీనియా సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని అన్నారు.

## విజయవాడ రీజియన్ స్థాయిలో సత్తా చాటిన డాక్ సేవక్ సురేష్

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



ప్రణాళిక మరియు కృషితో ఎంతటి విజయన్నైనా సాధించవచ్చు అని విజయవాడ పోస్ట్ మాస్టర్ జనరల్ డి ఎస్ వి ఆర్ మూర్తి అన్నారు. దెందు లూరు పోస్ట్ ఆఫీస్ డాక్ సేవక్ సురేష్ పోస్టల్ ఇన్సూరెన్స్ విభాగంలో విజయవాడ రీజియన్ లో మూడవ స్థానం సాధించి పోస్ట్ మాస్టర్ జనరల్ నుంచి అవార్డును పొందారు. ఈ సందర్భంగా సురేష్ ను పలువురు పోస్టల్ అధికారులు అభినందించారు.

## ఎస్ జి ఎల్ " డాక్టర్ సందీప్ హాస్పిటల్" జనరల్ & లాప్రోస్కోపిక్( లేజర్ సెంటర్) ప్రారంభం

### - ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు.

ప్రజాభూమి ఏలూరు





ఏలూరు నగరంలోని ఆర్.ఆర్.పేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం రోడ్డులో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.సందీప్ హాస్పిటల్ జనరల్ & లాప్రోస్కోపిక్ (లేజర్ సెంటర్) గురువారం ఘనంగా ప్రారంభమైంది.హాస్పిటల్ ప్రారంభోత్సవాన్ని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య , నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత డాక్టర్ బి.సందీప్, ఆయన సతీమణి డాక్టర్ సుష్మ దంపతులు అతిథులను ఆహ్వానించి సాదరంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరులో వైద్య సేవ రంగం అభివృద్ధి దిశగా సాగుతుండటం అభినందనీయం అని అన్నారు.కొత్తగా ప్రారంభమైన ఈ హాస్పిటల్ లాప్రోస్కోపిక్, లేజర్ శస్త్రచికిత్సలతో సహా ఆధునిక వైద్య పరికరాల సదుపాయాలను కలిగి ఉండటం విశేషం అని అన్నారు.సాధారణ ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని నమ్ముతున్నాం అన్నారు.డాక్టర్ సందీప్ మాట్లాడుతూ హాస్పిటల్లో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, లేజర్ యూనిట్, 24 గంటల ఎమర్జెన్సీ, ల్యాబ్, ఫార్మసీ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగుల సౌకర్యం కోసం నిపుణుల వైద్య బృందం అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇడా చైర్మన్ శివప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోనే సీతారామారావు, 37వ డివిజన్ కార్పొరేటర్ పృధ్వి శారద సోము, మన్న చర్చ పాస్టర్ ఎం ఏలీషా రాజు, జ్యోతి రాజు, ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారిచే శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:




పాఠశాలలో విద్యార్థులకు దేశభక్తి, సేవాగుణం, క్రమశిక్షణ పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర సమగ్ర శిక్ష పీఎం శ్రీపాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించడానికి కృషి చేస్తున్నది. దానిలో భాగంగా ఏలూరు జిల్లాలోని 25 పాఠశాలలకు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించడం జరిగింది. దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం 23వ తేదీ నుండి ఐదు రోజులపాటు అనగా 27వ తేదీ వరకు నలుగురు స్కౌట్స్ నలుగురు గైడ్స్ విద్యార్థులకు పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహించబడుచున్నది. ఈరోజు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి ఎం. వెంకటలక్ష్మమ్మ ఆదేశాలు అనుసరించి జిల్లా సెక్రటరీ భాస్కర్ కుమార్ సారధ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ అధ్యక్షతన విద్యార్థులకు పెట్రోల్ లీడర్స్ శిక్షణ ప్రారంభించబడినది.



ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఏవీఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, సేవాగుణంతో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు శర్మ మాట్లాడుతూ శిక్షణ పొందటానికి పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కలగజేయడం జరిగిందని, శిక్షణ సద్వినియోగం చేసుకుని విద్యార్థులు వారి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. సెక్రటరీ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా పిఎం శ్రీ పాఠశాలకు కలగజేసిన ఈ క్యాంపు ఉపయోగించుకుని విద్యార్థుల్లో దేశభక్తిని, మంచి అలవాట్లను పెంపొందించాలని విచ్చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిక్షణ అధికారులు డి.ప్రసాదు మరియు శ్రీమతి జె.ధనలక్ష్మి, ఏలూరు జిల్లా 25 పీఎంశ్రీ మొదటి విడత పాఠశాలల నుండి 31 మంది స్కౌట్ అండ్ గైడ్ ఉపాధ్యాయులు, 200 విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గవ్వ శ్రీనివాసరావు, ఎస్ వెంకటేశ్వరరావు, గణపతి నాగేశ్వరరావు , దుర్గారాణి, సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ నిట్ లో నూతన ల్యాబ్ ను ప్రారంభించిన ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ౹౹ ఎన్.వి.రమణారావు

తాడేపల్లిగూడెం ప్రజా భూమి ప్రతినిధి





నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని బృందావనం భవనంలో రూ 1.65 కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రల్ రీసెర్చ్ ఫెసిలిటీస్ –ఎక్స్ ఆర్ డి ల్యాబ్ ను నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణా రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ స్ఫటికాకార పదార్థాల పరమాణు మరియు పరమాణు నిర్మాణాన్ని విశ్లేషించడానికి ఎక్స్ రే డీఫ్రాక్షన్ (ఎక్స్ ఆర్ డి) పరికరాలను ఉపయోగిస్తారని చెప్పారు. మెటీరియల్ క్యారెక్టరైజేషన్, నాణ్యత నియంత్రణ కోసం మెటీరియల్ సైన్స్, ఫార్మాసిటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో ఉపయోగిస్తారని తెలిపారు. విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలు చేసేందుకు ఆధునిక సాంకేతిక పరికరాలతోకూడిన ఈ ల్యాబ్ ఎంతగానో దోహదపడుతుందని, ల్యాబ్ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని వివరించారు. సెంట్రల్ రీసెర్చ్ ఫెసిలిటీస్ చైర్మన్, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆచార్యులు డాక్టర్ జే.కృష్ణమూర్తి, డాక్టర్ పి.తపస్ కో ఆర్డినేటర్ లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కే.హిమబిందు, డాక్టర్ వీరేశ్ కుమార్, పలువురు అసోసియేట్ డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## నూతనంగా లారీ ఆఫీస్ ఓపెనింగ్ చేసిన ఎడిఏ

ప్రజా భూమి కుకునూరు



మండల కేంద్రమైన కుక్కునూరులో గురువారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన మినీ లారీ హెల్పర్ అసోసియేషన్ ఆఫీస్ ను అగ్రికల్చరల్ ఏ డి ఏ బుచ్చిబాబు రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పంట చేతికొచ్చే సమయం దగ్గర పడిందని కాబట్టి ప్రతి ఒక్క రైతుకు వాహనాలతో అవసరం ఉంటుందని రైతులకు ఇబ్బంది లేకుండా న్యాయమైన కిరాయిలతో రైతులకు సర్వీస్ అందించాలని ఈ సందర్భంగా మినీ లారీ అసోసియేషన్ అధ్యక్షులు అంగరేకుల వెంకటేశ్వరరావుకి సూచించారు రైతులకు పండించిన పత్తి అమ్ముకునేందుకు జంగారెడ్డిగూడెంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రభుత్వం పత్తి కొనుగోలు చేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో బాలాజీ నూతన లారీ యూనియన్ ఉపాధ్యక్షులు వెంకన్న బాబు కార్యదర్శి కట్టబోయిన మహేష్ రవీంద్ర మరియు రైతులు పాల్గొన్నారు

## నవంబర్ 2 నుంచి ఎంపీ పుట్ట మహేష్ కుమార్ నార్వే పర్యటన..

### లింగ సమానత్వంపై నాలెడ్జ్ ఎక్ఛేంజ్" ప్రోగ్రాంఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఆహ్వానం

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



లింగ సమానత్వం, మహిళా సాధికారతపై ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆదేశ రాజధాని ఓస్లో లో నవంబర్ 2నుంచి 8వరకూ జరగబోయే సదస్సు, నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరవుతున్నారు. ఈ సదస్సుకు ఆహ్వానిస్తూ గతనెల 24న ఎంపీకి ఆహ్వానం అందగా, భారతదేశం తరపున ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు ఎంపీల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. తాజాగా నార్వే పర్యటనకు అధికారికంగా అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఏలూరు ఎంపీకి బుధవారం లేఖ అందింది. "నాలెడ్జ్ ఎక్ఛేంజ్" ప్రోగ్రాంలో భాగంగా జరిగే ఈ పర్యటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ప్రతినిధి బృందం వారం రోజులపాటు నార్వే లోని ఓస్లో, ట్రోంసో నగరాల్లో పర్యటించనుంది.

## నేడు జాబ్ మేళా నిరుద్యోగ యువత తప్పక సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



కొయ్యలగూడెం ప్రకాశం డిగ్రీ కళాశాలలో శుక్రవారంజరగబోయే మెగా జాబ్ మేళాను తప్పక సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిరుద్యోగ యువతను కోరారు.ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ మేళాలో నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని శాసనసభ్యులు బాలరాజు పిలుపునిచ్చారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్హతలతో అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని ఉద్యోగ మేళాకు తప్పక హాజరై తమ భవిష్యత్తును మలుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## అల్పపీడనం ఎఫెక్ట్: ఎడతెరపి లేని వర్షాలు

### పొగాకు నాట్లు పై తీవ్ర ప్రభావం



ప్రజాభూమి, జీలుగుమిల్లి

అల్పపీడనం ఎఫెక్ట్. గిరిజన గ్రామాలలో వర్షాలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలలో వర్షాలతో నాట్లకు తీవ్ర ప్రభావం ఏర్పడుతుంది. అక్కడక్కడా భారీ వర్షాలు పడుతున్నాయి. మరికొన్ని ప్రాంతాలలో తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. గిరిజన ప్రాంతాలను రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పలు ప్రాంతాలలో దుక్కులు తయారయ్యాయి. తీవ్ర వర్ష ప్రభావంతో దుక్కిన పొలాలని మల్ల దున్న వలసిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఆలస్యం అయిన నేపథ్యంలో పంటలు ఎట్లా చేదుకొస్తాయని రైతాంగం ఆలోచనలో పడింది. ఏది ఏమైనా ఇంతటిత ఈ వర్షాలు తగ్గి పొగాకు నాట్లు వేసుకుంటే చాలు అనే పరిస్థితి రైతాంగంలో ఉంది. పలువురు రైతులు దేవుళ్ళకు మొక్కుతున్నారు.

## రైతులపై ఎరువుల భారం వేయొద్దు



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ కొనసాగించేందుకు నిరాకరించడంతో ఎరువుల కంపెనీలు ధరలు పెంచి రైతుల మీద భారం వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాయని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు గురువారం జంగారెడ్డి గూడెంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎరువుల ధరలు రైతులపై భారం మోపటంతో రైతులు ఎరువులు అధిక ధరలకు కొనాల్సి వస్తుందని తక్షణం ఎరువులు పై కేంద్రం భారం మోపకుండా చూడాలని ఈ అంశంపై సమావేశం నిర్వహించి అయన మాట్లాడారు రైతాంగంపై ఎరువుల రూపంలో మరొక భారాన్ని వేయడం తగదన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం.. ఆరోగ్యం-స్వామియే శరణమయ్యప్ప

### పోతునూరులో ఘనంగా అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం



ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

శీతల స్నానం తొలి నియమం. భూతల శయనం మలి నియమం"అంటూ స్వాములు అత్యంత కఠినమైన నియమ నిష్ఠలతో దైవంపై సంపూర్ణ విశ్వాసంతో స్వామివారిని కొలుస్తూ పోతునూరు గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో అయ్యప్ప మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమంలో భాగంగా దాత శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ పోతునూరు వారు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుటుంబ సమేతంగా విచ్చేసి స్వాములకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగరాజు, కొండా గురుస్వామి, ప్రసాద్ గురుస్వామి, బిల్లా వీర్రాజు, బుద్ధ సాంబశివ రావు, నున్న రాంబాబు, నున్న వెంకటేశ్వరరావు స్వాములు ఉన్నారు.

## షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ దక్కిన గౌరవం

### కొండ్రెడ్డి కిషోర్

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా సొంగా రోషన్ కుమార్ శాసనసభ్యులు దక్కిన గౌరవం అని కొండ్రెడ్డి కిషోర్ అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా ఎన్నికైన దళిత ముద్దుబిడ్డ నియోజకవర్గ ఆప్తులు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అభివృద్ధి ప్రదాత మన ప్రియతమ చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అని కొండ్రెడ్డి కిషోర్ అన్నారు షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా సొంగా రోషన్ కుమార్ దక్కిన గౌరవం అని పట్టణ టిడిపి నాయకులు కూటమి నేతలు వర్షం వ్యక్తం చేశారు

### తుని కోమటి చెరువులో దూకిన అత్యాచారం కేసు నిందితుడు!

**అత్యాచారం కేసు నిందితుడి కోసం కోమటి చెరువులో గాలింపు**
**తునిలో పోలీసుల కస్టడీ నుండి తప్పించుకున్న నారాయణరావు**
**గజ ఈత గాళ్లతో గాలింపు చేయగా మృతదేహం లభ్యం**

తుని ప్రజా భూమి



మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడైన నారాయణరావు ను బుధవారం సాయంత్రం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి తీసుకువెళ్తున్న సమయంలో పోలీసుల కస్టడీ నుండి తప్పించుకునే ప్రయత్నంలో సమీపంలోని కోమటి చెరువులో దూకాడు. దీంతో నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం అయ్యాయి.తునిలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నారాయణరావును పోలీసులు అరెస్టు చేశారు.?నిందితుడిని వాహనంలో కోర్టుకు తరలిస్తున్న సమయంలో, నారాయణరావు వాష్ రూమ్ కోసం వాహనాన్ని ఆపాల్సిందిగా పోలీసులను కోరాడు.?వాహనం ఆగిన వెంటనే నిందితుడు తప్పించుకుని పారిపోయి, సమీపంలో ఉన్న కోమటి చెరువులో దూకాడు.పోలీసులు వెంటనే స్పందించి గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి ఆచూకీ గజ ఈతగాళ్లు చెరువులో వెతుకుతున్నారు.ఈ ఘటనతో నిందితుడు చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడా లేక తప్పించుకోవడానికి ప్రయత్నించాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పోలీసుల కస్టడీ నుండి తప్పించుకున్న తీరుపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. గురువారం ఉదయం కోమటి చెరువులో నారాయణరావు మృతదేహాన్ని గజ ఈతగాళ్ళ సాయంతో బయటకు తీశారు. గురువారం ఉదయం నిందితుడు నారాయణరావు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

### రెడ్డి సుబ్రహ్మణ్యంకు 1+1 గన్‌మెన్ల భద్రత కేటాయింపు

రావులపాలెం ప్రజా భూమి



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం కి రాష్ట్ర ప్రభుత్వం 1+1 గన్‌మెన్ల భద్రతను కేటాయిం చింది. భద్రతా అవసరాలను పరిగణలోకి తీసుకుని, రాష్ట్ర హోం శాఖ తక్షణమే ఈ నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇంటిలిజెన్స్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఇద్దరు పిఎస్ఓ లను కేటాయిస్తూ ఈ నెల 18 న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇద్దరు పిఎస్ఓ లు జి.బాలకృష్ణ, జె.వెంకట రమణలను సుబ్రహ్మణ్యం కి నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని టిడిపి పార్టీకి సుబ్రహ్మణ్యం సేవల పట్ల ప్రభుత్వ గుర్తింపుగా అభివర్ణిస్తున్నారు.త్వరలోనే చంద్రబాబు నాయుడు,లోకేష్ ఆశీస్సులతో అత్యున్నత పదవి పొందాలని టీడీపీ కార్యకర్తలు, నాయకులు కోరుకుంటున్నారు..

### దేశభక్తి, క్రమశిక్షణ 'స్కాట్ అండ్ గైడ్ ద్వారా సాధ్యం

**సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి, భారత్ స్కాట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు.**



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.
రావులపాలెం – స్కాట్ అండ్ గైడ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి,




భారత్ స్కాట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు పిలుపునిచ్చారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం స్కాట్ మాస్టర్స్ ట్రైనింగ్‌నుద్దేశించి వారు మాట్లాడారు. విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించబడిన బాలభట ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులపై ఉందన్నారు. స్కాట్ అండ్ గైడ్స్ ఉద్యమంలో చేరిన విద్యార్థులకు సేవా పద్ధతులను అనుసరించేలా శిక్షణ ఇవ్వాలని, సదా సమాజ సేవలో ఉంటాం అనే నినాదాన్ని ఇవ్వాలన్నారు. ఈ నెల 29వ తేది వరకు ఇచ్చే శిక్షణను స్కాట్ మాస్టర్స్ సద్వినియోగం చేసుకుని, పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థులతో స్కాట్ అండ్ గైడ్ యూనిట్లను బలోపేతం చేయాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన 83 మంది స్కాట్ టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంఈవోలు ఆర్.ఎ (ఈ.వి.కుమార్, పి.శ్రీనివాసరాజు, పాఠశాల హెచ్‌ఎం జానకీదేవిలు మాట్లాడుతూ విద్యార్థుల్లో సహనం, స్నేహశీలత, ఉత్సాహం, పట్టుదల వంటి లక్షణాలు స్కాట్ అండ్ గైడ్స్ ద్వారా అలవడతాయన్నారు. సమావేశంలో లీడర్ ఆఫ్ ట్రైనీస్ శివనాగిరెడ్డి, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల భారత్ స్కాట్ మాస్టర్స్ అండ్ గైడ్ కెప్టెన్స్ జిల్లా సెక్రటరీలు రాజశేఖర్, సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. అనంతరం బేసిక్, అడ్వాన్స్డ్ట్రైనింగ్ క్యాంప్‌లో ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు.


### శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో అదనపు కౌంటర్లు ఏర్పాటు.

**కరూర్, చైతన్య గోదావరి బ్యాంకులు మూడు కంప్యూటర్ సిస్టమ్ విరాళం.**

రామచంద్రపురం,ప్రజాభూమిప్రతినిధి.

ద్రాక్షారామంలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీభీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రెండు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారిణి అల్లు దుర్గాభవాని పేర్కొన్నారు . ఈమేరకు గురువారం విషయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ అధనపు కౌంటర్లకు ద్రాక్షారామంలో గల కరూర్ వైశ్యా బ్యాంక్ రెండు కంప్యూటర్ సిస్టమ్స్, కె.గంగవరం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు తరపున మరో ఒక కంప్యూటర్ సిస్టం విరాళంగా అందజేసినట్లు అమే పేర్కొన్నారు..





## చిరస్మరణీయుడు స్వర్గీయ పూనెం సత్యనారాయణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల అభ్యున్నతి కోసం, సి పి ఎం పార్టీ బలోపేతం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు చిరస్మరణీయుడు స్వర్గీయ కామ్రేడ్ పూనెం సత్యనారాయణ అని, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాదం అన్నారు. గురువారం మండలంలోని రేఖపల్లి జంక్షన్ వద్ద అమరజీవి కామేడ్ పూనెం సత్యనారాయణ స్మారక స్తూపాన్ని కేంద్ర కమిటీ సభ్యులు లోకనాదం ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు సున్నం. రాజులు జండా ఆవిష్కరణ చేశారు. రేఖపల్లి జంక్షన్ నుండి సిపిఎం కార్యాలయం వరకు ర్యాలీగా పార్టీ కార్యాలయం వరకు వెళ్లి, పార్టీ కార్యాలయం ఆవరణంలో ప్రధమ వర్ధంతి సభను నిర్వహించారు. స్మారక స్తూప ఆవిష్కరణ సభకు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి. సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాదం ముఖ్య అతిధిగా పాల్గొని స్తూపావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ లేని లోటు పార్టీ కి తీరని లోటని అన్నారు. ఈసభలో రంపచోడవరం జిల్లాకార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాతం కొరకు ఎర్రజెండా చేతపట్టి తన చిన్ననాటి నుంచి ప్రజాక్షేత్రంలో ముందుండి ప్రజాసమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు నిర్వహించిన పూనెం సత్యనారాయణ మనకు దూరం అవడం చాలా బాధాకరం, స్వర్గస్తులైన కుంజా బొజ్జి, సున్నం రాజయ్య, కారంశిరమయ్య, సత్యనారాయణ వారసత్వం తీసుకొని మనం కూడా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చెయ్యాలని అన్నారు. ఈ సభలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ మరణం పార్టీకి తీవ్రమైన లోటని అందరితో స్నేహభావంతో ఉండేవారని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, పల్లపు వెంకట్, సీసం సురేష్, కాక అర్జున్, మడకం నాగమణి, బాబు బొర్రయ్య, సోయం చినబాబు, పూనెం సరోజిని, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, కిరణ్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ లు సవలం మారయ్య, వెట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ, సున్నం రాజయ్య కుటుంబ సభ్యులు చుక్కమ్మ, చందరావు, లక్ష్మి, శిరమయ్య కుటుంబ సభ్యులు, తెలంగాణ సిపిఐ నాయకురాలు సీతామహాలక్ష్మి, మహిళా సంగం జిల్లా నాయకురాలు పద్మ, రంగమ్మ, రాజేశ్వరి, పి.ఎన్.యం నాయకులు ఐ వి, ఆసు లక్ష్మయ్య, అచ్యుత రావు, సుబ్బారావు, వైస్సార్సీపీ నాయకులు పొడియం గోపాల్, పిట్టరామారావు, తెలుగుదేశం నాయకులు ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాస్, బొర్రా నరసింహారావు, బీరక. సూర్యప్రకాష్, కాంగ్రెస్ నాయకులు లీలాకృష్ణ, సర్పరాజ్, సిపిఎం మండల నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి లేదంటే ఆత్మహత్యలే శరణ్యం

**కొత్త మూలపేట( ఎస్సీ జడ్ ) వారు ఆందోళన**

యు కొత్తపల్లి ప్రజా భూమి



నాటి నుంచి నష్టం... పూట గడవడమే కష్టం! దిక్కుతోచని స్థితిలో పునరావాస ప్రజలు. .మూలిగే నక్కపై తాటికాయ పడనట్లుగా ది జాంపేట కో – అర్బన్ బ్యాంక్ ఇళ్లపై నోటీసులు అంటించారని మేము ఎలా తీర్చాలి ఈ బాకీఅభివృద్ధికి పరిశ్రమలు అవసరం అన్నారు. పరిశ్రమలు ఉంటేనే అభివృద్ధి అన్నారు పొలాలు ఇస్తే చదువుకున్న పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు.. హామీలిచ్చారు భూములు, ఇల్లులు తీసుకున్నారు కానీ అమలు మరిచారు. అంత చేస్తాం, ఇంత చేస్తాం అన్నారు ఇంకేముంది పిల్లల భవిష్యత్తు బంగారం మయంగా ఉంటుందని కొత్త మూలపేటలో గృహాలునిర్మించి పునరావస కేంద్రానికి బాధితులను తరలించారు.

కొత్తపల్లి, తొండంగి మండలాలలో అప్పటి ప్రభుత్వం సుమారుగా 10వేల ఎకరాలు సేకరించారు. పరిశ్రమలు లేవు. అభివృద్ధి అంతకంటే లేదు. నాటి నుంచి నేటి వరకూ ఏ ఒక్కటీ జరగలేదు. ఇదీ యు.కొత్తపల్లి మండలంలోని కాకినాడ స్పెషల్ జోన్ ఎకనామిక్ జోన్ (కె ఎస్ ఈ జెడ్) నిర్వాసితుల గోడు. 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సెజ్ కోసం మండలంలో శ్రీరాంపురం, పొన్నాడ గ్రామ పంచాయితీల పరిధిలోని 12 గ్రామాల నుంచి భూములు సేకరించారు. ఒకవైపు భూములు సేకరిస్తూనే మరోవైపు వీరి కోసం ప్రత్యేకంగా కొత్తమూలపేట (ఆర్ అండ్ ఆర్) గ్రామంలో 967 గృహాలు బాధితులకు ఇచ్చి గ్రామంలో ప్రజలు ఏమైపోయారు ఎలా ఉన్నారు అని పట్టించుకున్న దాఖలాలు లేవు అప్పటి నుంచి తమ కష్టాలు ప్రారంభమయ్యాయని అనేకమార్లు కాకినాడ జిల్లా కలెక్టర్ కు మాకు జరుగుతున్న అన్యాయంపై వినతి పత్రం సమర్పించడం జరిగిందని. చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం ఇళ్ళు, భూములు కోల్పోయిన వారికి జాబ్కర్డు, జీవన భృతి కోసం రూ.66.250 ఇవ్వడం కూడా జరిగింది. అతరువాత కేఎస్ ఈ జెడ్ నుంచి జియంఆర్కు భూములు బదలాయించి నప్పుడు కూడాఉపాధిలేకఅన్యాయమైపోతున్నామని నిర్వాసితులు మొర"పెట్టుకోగా 2012.13.17. న చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం జాబ్కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.52,000, జాబ్ కార్డు ఇచ్చిన ప్రతి కుటుంబానికి జాబులు ఇస్తామని చెప్పడం పరిపాటిగా జరుగుతుందే తప్ప తమకు న్యాయం జరగడంలేదని వాపోతున్నారు. భూములు ఉన్నప్పుడు కూలీనాలీ చేసుకొని జీవించే తాము కే ఎస్ ఈ జెడ్ కోలనీలో అడుగు పెట్టినప్పటి నుంచి పొలాలు. లేకపోవడంతో కూలిపనులు కూడా లేకుండా పోయాయని, రెవన్యూ, గ్రామాలు లేకపోవడంతో ఉపాధి పనులు ఉండడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఇచ్చిన భూముల్లో అభివృద్ధి జరగకపోవడంతో పాటు ఉపాధి లేక నానా పాట్లు పడుతున్నట్లు చెబుతున్నారు. తమకున్న భూములను కె ఎస్ ఈ జెడ్ అభివృద్ధికి ఇవ్వడంతో స్థానికంగా పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని అందుకే బ్యాంకులో ఇల్లు తాకట్టు పెట్టుకోవాల్సి వచ్చిందని కన్నీటితో చెబుతున్నారు. పనులు కల్పించి తమను ఆదుకోవాలంటూ ఇటీవల ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు నిరసనలు వ్యక్తంచేస్తున్నారు. జియంఆర్ సంస్థ ఆధీనంలో ఉన్న భూములను ఇటీవలే అరవిందోసంస్థకొనుగోలు చేయడం గమనార్హం..ఎస్ ఈ జెడ్, జిఎంఆర్, అరబిందో సంస్థపునరావాస కాలనీ ప్రజలను పూర్తిగా పట్టించుకోవడం మానేసిన విషయం అందరికీ తెలిసినదే..బ్యాంకుల్లో ఇంటి పత్రాలు తాకట్టులు పెట్టి ఉపాధి లేకపోవడంతోపిల్లల పెళ్లిళు కోసం, ఉన్నత చదువులు ఇంటిలో వృద్ధులువైద్యం కోసం పునరావస కాలనీలో ఇచ్చిన ఇల్లులు బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకున్నాం ఇప్పటివరకు సుమారు 150 మంది పైనే ఇంటి పత్రాలు పెట్టి బ్యాంకు రుణాలు తీసుకున్నాం ఉపాధి లేక జీవించడం కష్టతరంగా ఉంది సరిగా తినడానికి తిండి లేక అలమటిస్తున్నాం ఈరోజు దిజాంపేటకో– ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ వారు సుమారు 42మా ఇళ్లపై నోటీసులు అంటించిమమ్మలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనిపై పిఠాపురం శాసనసభ్యులు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దీనిపై కమిటీ ఏర్పాటు చేసి మాకు జాంపేట బ్యాంకు నుండి రుణ విముక్తి కల్పిస్తారని బాధిత మాత సత్తిబాబు మాత అబ్బులు దడాల విద్యాసాగర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి కోటి సంతకాల ప్రజా సేకరణ రచ్చబండ

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**
**- నవంబర్ 28వ తేదీన జరగబోవు నియోజకవర్గ ర్యాలీ కార్యక్రమానికి పోస్టర్ లాంచ్ చేసిన జగ్గిరెడ్డి , జక్కంపూడి విజయలక్ష్మి , పాటి శివకుమార్.**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.




ఆత్రేయపురం – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో గురువారం ఉదయం జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా సేకరణ రచ్చబండ కార్యక్రమం వాడపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు. ముందుగా కోనసీమ తిరుమల గా పేరుపొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయమర్యదలతో స్వామివారి ఆశీర్వాదం అందించారు. అనంతరం ఆలయం వెనుక ఉన్న కళ్యాణ మండపంలో కోటి సంతకాల సేకరణ



కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 28న జరగబోవు నియోజకవర్గ ర్యాలీ కార్యక్రమం యొక్క పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం జక్కంపూడి విజయలక్ష్మి కోటి సంతకాల సేకరణలో భాగంగా మొదటి సంతకం చేశారు. జగ్గిరెడ్డి కూడా సంతకం చేసి అనంతరం అందరి చేత సంతకాలు చేయించారు. అదేవిధంగా మండల కన్వీనర్లకు, మండల పరిశీలకులకు, గ్రామ పరిశీలకులకు గ్రామ కమిటీలకు కోటి సంతకాల సేకరణ పాంప్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు, రేపు కె.గంగవరంలో మెగా ఉచిత వైద్య శిబిరం.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె గంగవరం మండలం గంగవరంలో ఈనెల 24,25 తేదీల్లో రెండు రోజులు పాటు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం తెలిపింది. కె. గంగవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరం పైప్ లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ ట్రి హాస్పిటల్స్, ఫౌండేషన్ బెంగళూరు ఆధ్వర్యంలో జరగనుంది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభిస్తారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారు. బి పి, షుగర్, ఇ ఎన్ టి, మెడ,తల వైద్య పరీక్షలు, స్త్రీ వ్యాధుల నిపుణులు, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము ఆరోగ్యం, బిఎసి శిక్షణ, పురుషులకు ప్రొస్టేట్ ఇతర ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, ఉచిత కళ్ళజోళ్ళు, దంత పరీక్షలు, గమ్ వ్యాధుల అవగాహన, ఫిజియోథెరపీ నొప్పులు తదితర సేవలు అందిస్తారు. అలాగే ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు సి బి సి, ఆర్ బి సి, బ్లడ్ గ్రూప్, ఈసీజీ, డిజిటల్ ఎక్సరే, కళ్ళజోడులు పంపిణీ, మందులు ఉచితంగా అందిస్తారు. అదేవిధంగా బీపీ, షుగర్, ఊబకాయం, క్యాన్సర్, మహిళ,బాలల ఆరోగ్యం తదితర వ్యాధులుపై అవగాహన కల్పిస్తారు. పూర్తిస్థాయి వైద్య పరికరాలు, మొబైల్ హాస్పిటల్ వాహనంతో సేవలు అందిస్తారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కె గంగవరం, సత్యవాడ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సుభాష్ కార్యాలయం ఈసందర్భంగా పేర్కొంది.

## బహుజన సమాజ్ పార్టీ వైద్య పోరాట ధర్నా




అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి

బహుజన సమాజ్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు బుషి జాన్ మోషే అధ్యక్షతన అమలాపురం కలెక్టర్ ఆఫీస్ వద్ద వైద్య పోరాట ధర్నా నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం అందించారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గెడ్డం సంపద రావు కొల్లాబత్తుల సత్యం మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్ 50% వైద్య సీట్లను ప్రైవేటు సంస్థలకు అమ్ముకుంటే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం 100% ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవడం ఎస్ సి ఎస్ టి బి సి మైనారిటీలను డాక్టర్లు కానివ్వకుండా చేయడమేనని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న నిరుద్యోగులను విద్యార్థులను ప్రజలను అందరినీ మోసం చేస్తూనే ఉన్నాయని బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే అన్ని సామాజిక వర్గాలకు అన్ని విషయాలలో మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయ్ కుమార్, కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం, అంబేద్కర్ జిల్లా ఇంచార్జ్ కుసుమ వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు జిత్తుక సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి అయినపర్తి ప్రియదర్శిని ఊడిమూడి ఎంపీటీసీ కోనాల ప్రకాష్ అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన అన్ని నియోజకవర్గాల బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జిలు మరియు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాభూమి, వి.ఆర్.పురం

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విత్తన గిడ్డంగి కార్యాలయం వారి ద్వారా విత్తనాలను రైతులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలనీ, ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఏవో కార్యాలయం నందు మినుములు పెసర విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ కారం. లక్ష్మి , ఏవో, సర్పంచులు వెట్టి.లక్ష్మి కారం. బుచ్చమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మి మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులు సద్వినియోగం పర్చుకావాలని కోరారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన ఎంపీ

**దేవాలయాల అభివృద్ధి సనాతన సాంప్రదాయాల పరిరక్షణ భక్తుల సౌకర్యాలు పెంపు వంటి అంశాలపై చర్చించిన ఎంపీ సానా సతీష్ బాబు.**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి, సనాతన సంప్రదాయాల పరిరక్షణ, భక్తుల సౌకర్యాల పెంపు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ప్రాంతీయ దేవాలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపు, యాత్రికులకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి ఆనం సానా ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రం సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే దిశగా ప్రభుత్వము కృషి కొనసాగిస్తుందని తెలిపారు.

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన కసాపురం దేవస్థానం ఈఓ మేడిరాజు విజయరాజు



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:
మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈనెల 31వ తేదీన జరగనున్న రాజగోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈఓ మేడిరాజు విజయరాజు మంగళవారం రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయన దేవస్థాన అధికారులు, సిబ్బంది,వేద పండితులు, అర్చకులను వెంటబెట్టుకొని విజయవాడలో మంత్రి ఆనంను కలసి రాజగోపుర కలశ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

## పుట్టపర్తి నియోజకవర్గానికి రూ.6.84 కోట్లు సీసీ రోడ్లకు మంజూరు

### పుట్టపర్తి నియోజకవర్గంలో పల్లె సింధూర రెడ్డి మార్క్



ప్రజాభూమి, పుట్టపర్తి
గ్రామాల అభివృద్ధి అంటే మొదట రోడ్లే గుర్తొస్తాయి. పుట్టపర్తి నియోజకవర్గంలోని 6 మండలాల్లో 119 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.6.84 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది.100 శాతం ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధులతో పనులు నిర్వహణ.ఈ రోడ్లు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ పథకం ద్వారా నిర్మించనున్నట్లు అధికార వర్గాలు తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు అయ్యాయి."గ్రామాల్లో రహదారులే నాగరికతకు చిహ్నం. ప్రతి కాలనీ, ప్రతి చెరువు దారి సక్రమంగా ఉండాలి."మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కృషితో ఈ నిధులు సాధ్యమయ్యాయని టిడిపి నాయకులు తెలిపారు.గత సంవత్సరం రూ.8.20 కోట్ల సీసీ రోడ్ల పనులు. 2024 అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ.6.20 కోట్లు మంజూరు చేసింది.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అదనంగా రూ.2 కోట్లు కేటాయించడంతో వెరసి రూ.8.20 కోట్లు గ్రామీణ రోడ్ల, డ్రైనేజీ బలోపేతానికి వినియోగమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో గ్రామాల అభివృద్ధి దిశలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లతో పాటు డ్రైనేజీ, భూగర్భజలాల పెంపు, కూలీలకు ఉపాధి అవకాశాలు పెరిగాయి.గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడడమేగాక ప్రజలకు అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పించడం జరిగింది.

## నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు త్వరిత గతిన అందించాలి - తహసిల్దార్ సౌజన్య లక్ష్మి



ప్రజా భూమి, లేపాక్షి
మండల పరిధిలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్లు తమ పరిధిలో పెండింగులో ఉన్న రేషన్ కార్డులను త్వరిత గతిన పంపిణీ చేయాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆదేశించారు. మండలానికి 14176 రేషన్ కార్డులు రావడం జరిగిందన్నారు. అందులో 12635 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించడం జరిగింది అన్నారు. మిగిలిన రేషన్ కార్డులను కూడా వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సౌజన్యలకు మాట్లాడుతూ, డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన తేదీలలో తప్పక రేషన్ పంపిణీ చేయాలన్నారు. నియమిత సమయంలో రేషన్ షాపును తీయాలన్నారు. లబ్ధిదారులకు ఖచ్చితమైన తూకాలను ఇవ్వాలన్నారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. లబ్ధిదారుల నుండి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు ఉంటాయని డీలర్లకు తెలిపారు. సమావేశంలో మండల పరిధిలోని డీలర్లు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి ( గుత్తి):



విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, ప్రజా వైద్యశాల నిర్వాహకులు బి. ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఈ మేరకు గుత్తి శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ సీఈఓ శ్రీరాములు అధ్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ రంగస్వామి రెడ్డి అధ్యక్షతన సీనియర్ విద్యార్థులు నూతనంగా కళాశాలలో చేరిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వాగత సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి. ఇస్మాయిల్, పి ఆర్ ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసన్నకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించుకోవాలని ఎటువంటి సమస్య ఎదురైనా ధైర్యంగా నిలబడి ఎదుర్కోవాలని సూచించారు. చదువును కష్టపడకుండా ఇష్టపడి చదవాలని మంచి నడవడికతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కళాశాల సీఈ ఓ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలనీ ఆశయంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గుత్తి పట్టణంలో కళాశాలను స్థాపించారన్నారు. అనేకమంది విద్యార్థులను ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన ఈ కళాశాలలో బాగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కలిసిమెలసి చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని క్రీడలతో కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీపై కక్ష సాధింపే తప్ప.. ప్రజా సంక్షేమం పట్టని కూటమి ప్రభుత్వం..!

### - రచ్చబండ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతిరెడ్డి



ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి : అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం కావస్తున్నప్పటికీ.. వైసిపి పార్టీ పట్ల కక్ష సాధింపు పై ఉన్న శ్రద్ధ కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమంపై లేదని గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మెడికల్ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై కోటి సంతకాల సేకరణలో భాగంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గుంతకల్లు మండలం, అయ్యవారిపల్లి గ్రామంలో సర్పంచు వెంకటలక్ష్మి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఉన్న మహిళల చేత మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. అనంతరం ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వం లోని గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అవసరమైన ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అత్యంత ప్రజాదరణ పొందారన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో ఆచరణలో అమలు చేసి చూపించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పూనుకునేందుకే దృష్టి సారిస్తోందే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ఆమె దుయ్యబట్టారు. అనతి కాలంలోనే కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో లేకపోయినప్పటికీ అయ్యవారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మహిళల నుంచి, గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. దీన్ని బట్టి చూస్తే ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి పై, వైసీపీ ప్రభుత్వం పట్ల ఇంకా ఆదరణ ఉందనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి గుంతకల్లు మండల, పట్టణ అధ్యక్షులు రాము, ఎన్టీఆర్ ఖలీల్, అయ్యవారిపల్లి గ్రామ వైసిపి నాయకులు శివరామిరెడ్డి, వజ్ర నాథ్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు నారోత్తమ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు బి.తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతా, శిశువులకు ఆరోగ్య రక్ష



ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇంటింటా సర్వే నిర్వహించి, వైద్య పరీక్షలు చేసి వారికి ఉన్న వ్యాధులను ఇంటర్నెట్లో నమోదు చేస్తున్నారు. దీంతోపాటు మహిళల ఆరోగ్యం పై దృష్టి పెట్టింది. వారి ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. మహిళలతో పాటు పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో పౌష్టికాహారం, సకాలంలో వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే వారికి ఆర్థిక ప్రోత్సాహం వంటి సౌకర్యాలు కల్పిస్తోంది. అయినా పలుచోట్ల మాతా, శిశు మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. వారి మరణాలను పూర్తిస్థాయిలో అరికట్టాలనే లక్ష్యంగా మాతా, శిశు సంరక్షణ కార్డులను అందజేస్తోంది.

**చికిత్స అందక అవస్థలు:** చిప్పగిరి మండల కేంద్రంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. మారుమూల గ్రామాల్లోని మహిళలకు సరైన పౌష్టికాహారం, సకాలంలో వైద్య సేవలు, సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోకపోవడంతో గర్భిణులు ప్రసవ సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. కొందరు మహిళలు ఒకచోట చికిత్స చేయించుకుని మరోచోట ప్రసవం చేయించుకుంటున్నారు. అలాంటి వారికి చికిత్స చేయడం కష్టంగా మారుతోందని వైద్యులు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్నప్పుడు ఆరోగ్యానికి సంబంధించిన నమోదు వివరాలు అందుబాటులో ఉంటే, చికిత్స అందించడానికి సులభంగా ఉంటుంది. ఈ సమస్యను అధిగమించడానికి బిడ్డ పుట్టినప్పటినుంచే 16 ఏళ్ల వరకు వారి వివరాలు పొందుపరిచేలా మాతా శిశు సంరక్షణ కార్డులు రూపొందించారు.

**లాభాలు ఇవి:** గర్భిణిగా నమోదైన వెంటనే స్థానికంగా ఉన్న పి హెచ్ సిలో మాతా శిశు సంరక్షణ కార్డును అందజేస్తారు. వారికి సంబంధించిన పలు వివరాలు ఈ కార్డులో నమోదు చేస్తారు. ఆసుపత్రికి ఎప్పుడు రావాలి. ఎప్పుడెప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన తేదీలను అందులో నమోదు చేస్తారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన పౌష్టికాహారం, తొలి కాన్పులో తలెత్తే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అందులో ఉంటాయి. మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన వంటి ప్రభుత్వ పథకాల సాయం వివరాలు ఈ కార్డులో నమోదు చేస్తారు.

# అనంతలో 'వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం' పోస్టర్లు విడుదల

- ఈ నెల 28వ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు
- అందరూ భాగస్వాములు కావాలని అనంత వెంకట్రామిరెడ్డి పిలుపు



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం"పై రూపొందించిన పోస్టర్‌ను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. గురువారం అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఈనెల 28వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పాల్గొనాలని కోరుతున్నామని పిలుపునిచ్చారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చాయని, ఈ నేపథ్యంలో 16 నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. ఎక్కడ చూసినా అక్రమాలు, దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టి ఐదింటిని అందుబాటులోకి తెచ్చారు. మరో రెండు కళాశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉంచాం. చంద్రబాబు సీఎం అయ్యాక రాష్ట్రంలో 10 కళాశాలలను తన అనుయాయులకు కట్టబెట్టేందుకు జీవో కూడా ఇచ్చారు. ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడీ చేయడం కోసమే పీపీపీ పేరుతో చంద్రబాబు భారీ స్కాంకు తెరతీస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలు ఉంచాలన్న డిమాండ్‌తో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమం చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ఓ యజ్ఞంలా కొనసాగుతోంది. ఇంకా ఉధృతం చేయడంలో భాగంగా అక్టోబర్ 28వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఆర్డీఓలు, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తాం" అని తెలిపారు. అనంతపురంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగుతుందని, మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయ పార్టీలు అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నామని ఆయన విజ్ఞప్తి చేశారు. "సుదీర్ఘకాలం సీఎంగా ఉన్న చంద్రబాబు ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకురాలేదు. రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉంటే 12 కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతి వచ్చాయి. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌కు అప్పగిస్తున్నారు" అని అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోకి గ్రామాల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలి

- గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో విలీనం జరిగిన గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు
- వ్యవసాయం,దిన కూలీతో జీవితం గడుపుతున్న మాకు అధిక పన్నుల భారం మోపవద్దు
- ఒకరాజకీయ పార్టీ లబ్ధి కోసం గ్రామాల ప్రజలను ఆర్థికంగా బలి చేయవద్దు





ప్రజాభూమి, ధర్మవరం
ఒక రాజకీయ పార్టీ లబ్ధికోసం గ్రామాల ప్రజలను ఆర్థికంగా బలి చేయవద్దని ధర్మవరం రూరల్ మండలంలో గల పలు గ్రామాలు ప్రజలు మున్సిపల్ కమిషనర్ వద్ద మొరపెట్టుకున్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోగల పోతులనాగేపల్లి గ్రామపంచాయతీ, తుంపర్తి కాలనీ, రేగాటిపల్లి గ్రామ పంచాయతీ,రేగాటిపల్లి కాలనీ,కునుతూరు కాలనీ, పోతుకుంట గ్రామ పంచాయతీ, పోతుకుంట బీసీ కాలనీ ఆయా గ్రామ పంచాయతీలను కాలనీలను ధర్మవరం పట్టణ మున్సిపల్ పరిధిలోకి విలీనం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోమని ఆయా గ్రామ పంచాయతీ, కాలనీల ప్రజలు ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణ మున్సిపల్ పరిధిలోకి రూరల్ మండల గ్రామాలను విలీనం చేయడాన్ని ఆయా గ్రామా ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారని తక్షణమే మున్సిపాలిటీ లోకి గ్రామాల విలీన ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాలలో వ్యవసాయం పైన దిన కూలీలపై ఆధారపడి జీవిస్తున్న ఆయా గ్రామ ప్రజలు మున్సిపల్ పరిధిలోకి విలీనం అయిన తర్వాత ఇంటిపన్ను,నీటి పన్ను, తదితర ఇతరత్రా అధిక పన్నులను చెల్లించలేరని అదేవిధంగా విలీన ప్రక్రియకు సంబంధించిన గ్రామాల విలీన ప్రక్రియకు హేతుబద్ధత కూడా లేదని తక్షణమే విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలని ఇంచార్జ్ కమిషనర్ సాయి కోరారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సహకారంతో, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ముందుచూపుతో రాష్ట్రంలో వెనుకబడిన గ్రామాలు ఇప్పుడిప్పుడే మౌలిక సదుపాయాల రూపకల్పన,అభివృద్ధి జరుగుతోందని ఈ సమయంలో గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టడం గ్రామాల అభివృద్ధికి తీవ్రవిఘాతం కలుగుతుందని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కమిషనర్ కు విన్నవించారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఆపాలి

## -బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి

ప్రజాభూమి,పులివెందుల
పబ్లిక్, ప్రైవేటు, పార్ట్నర్షిప్ %ళి%పిపిపి%రి% పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్య కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప, రాష్ట్ర కార్యదర్శ ఓబయ్య, సత్యసాయి జిల్లా కార్యదర్శి రాంప్రసాద్, కడప జిల్లా ఇన్చార్జి బాలచంద్ర లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పులివెందుల, మార్కాపురం ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటి కరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా




వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చి బడుగు,బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థు లకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి పద్దు కింద, కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు సాధించకుండా, రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని నెపంతో పిపిపి విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాయ మాటలు చెబు తూ, వైద్య విద్యను కార్పొరేట్ కబంద హస్తాలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నా రు.దీని ద్వారా ప్రజా ఆరోగ్యం కూడా అస్తవ్యస్తంగా మారుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు. పిపిపి విధానంతో 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేస్తే వైద్య విద్య బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు అందని ద్రాక్షల మారుతుంద ని, అంగట్లో సరుకు లాగా వైద్య విద్య మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీక రణ ఆలోచనను ఉపసంహరించుకోని, పూర్తి స్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన లను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, జిల్లా కార్యదర్శి రవి,ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్,బద్వేల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్,కడప అసెంబ్లీ అధ్యక్షుడు ఓబులేష్ ,కదిరి అసెంబ్లీ అధ్యక్షులు ఆదినారాయ ణ, సాంబశివ, గంగాధర్,ముత్తన్న, కడప జిల్లా నాయకులు గంగన్న, సుబ్బరాయుడు, పుష్పరాజ్, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యపూజేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

## నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు హామీ

ప్రజాభూమి ఒంటిమిట్ట:
సిద్ధవటం మండలం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు వంతటిపల్లి గ్రామంలోని లంకమల అభయారణ్యంలో నూతనంగా ఏర్పడిన శ్రీ నిత్యపూజేశ్వర ఆలయ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం సిద్ధవటం రంగనాథ స్వామి ఆలయంలో ఎండోమెంట్స్ ఈవో శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చమర్తి జగన్మోహన్ రాజుకు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఆలయ చైర్మన్‌గా జంగిటి రాజేంద్రప్రసాద్, సభ్యులుగా మల్లేశ్వరి, వసంత, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, పార్వతమ్మ, రాజేశ్వరి, శివారెడ్డి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడిన చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, "నూతన పాలక మండలి సభ్యులు ఆలయ అభివృద్ధిని తమ బాధ్యతగా తీసుకొని భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి. మహిళలకు టాయిలెట్లు, రెండవ ముఖద్వారం నుండి పంచలింగాల వరకు తారు రహదారి నిర్మాణం వంటి పనులు త్వరలో చేపడతాం. నిత్యపూజేశ్వర ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు అలాగే ప్రతి సోమవారం శివ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపు అయ్యేలా సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. సిద్ధవటం మండలం శ్రీశైల దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచిందని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్



మాట్లాడుతూ, "నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగన్మోహన్ రాజు గారి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం. కార్తీక మాసంలో వచ్చే శివభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ బుడ్డా శనగ విత్తనాలను పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలి

## - వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి

ప్రజాభూమి ,వేముల
మండలంలోని , స్థానిక వేముల గ్రామంలో రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేసి ప్రభుత్వం ఆదుకోవాలని వైసీపీ మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రమైన , వ్యవసాయ శాఖ కా



ర్యాలయంలో ఉన్న ఏవో ఓబులేసుకు వైసీపీ మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు అవుతున్న ప్రభుత్వం రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేయలేదన్నారు. ఈ సీజన్ లో రైతులు బుడ్డ శనగ పంటను విస్తారంగా సాగు చేస్తారని,అదును దాటుతున్నా ప్రభుత్వం సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేయలేదన్నారు. సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అదును దాటిన తర్వాత విత్తనాలు పంపిణీ చేస్తే ఉపయోగం ఉండదన్నారు. ఇప్పటికే రైతులు బయట మార్కెట్లో శనగ విత్తనాలను కొనుగోలు చేసి తెచ్చుకున్నారన్నారు. రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేయాలని వైసీపీ తరఫున కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చల్ల వెంకట నారాయణ సర్పంచ్ నాగప్ప మండల వైసీపీ నాయకులు మైనారిటీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగింది

# ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ప్రారంభమైన ఆకు పూజలు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో (బసవన్న కట్ట) కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ ఉమామహేశ్వర స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు ఆలయ అర్చకులు మఠం బీమా లింగమూర్తి చే నిర్వహిస్తు న్నట్లు గురు జంగమ వీరశైవ లింగాయతి సంఘం సభ్యులు తెలిపారు. ప్రతి యేటా కార్తీకమాసంలో గురు జంగమ వీరశైవ లింగాయతి కుటుంబ సభ్యులు స్వామివారికి ఆకు పూజలు నిర్వహించే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఆకు పూజ కార్యక్రమంలో స్వామివారి ముందు ఖడ్గాలు చెప్పే కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంటుంది. అలాగే రేపు నెల 5వ తేదీన శిరిగిరి పెద్ద మల్లప్ప కుటుంబ సభ్యుల ఆధర్వంలో స్వామివారికి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు



వారు తెలిపారు. అదే రోజు పౌర్ణమి కావడంతో విరూపాక్షి బసవరాజు విరుపాక్షి శాంతి ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వీర శైవ లింగాయత్ కమిటీ సభ్యులు తెలిపారు. 5వ తేదీ ముందుగా బత్తల గంగాధర్, మమత ల ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమం, రేపు నెల 10వ తేదీ మూడో సోమవారం ఉమామహేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీసభ్యులు తెలియజేశారు. మహిళలు కలశాలను చేతపట్టి గ్రామోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటారని అలాగే మహోత్సవంలో యర్రబల్లె కొత్తపల్లెకు చెందిన మణికంఠ కోలాట బృందం కోలాటం కార్యక్రమం,ఆకుల సోమశేఖర్,చంద్రావతి ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు, గ్రామోత్సవంలో కలశాలు పట్టిన మహిళలకు ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, విజయలక్ష్మిల కుమార్తె అంగడి తరుణిల చేతులమీదుగాబహుమ తులు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఈ ఆకు పూజల కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆలయ కమిటీ గురు జంగమ లింగాయత్ సంఘం కమిటీ సభ్యులు కోరారు.

# గార్మి పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేసిన బద్వేల్ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో గార్మి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పటంలోని ముస్లిం సోదరులకు విందు భోజనం ఏర్పాటు చేసిన బద్వేల్ నియోజకవర్గం వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి. ముందుగా ముస్లిం



సోదరులతో సాంప్రదాయ బద్ధంగా మేళ తాళాలతో జెండాలతో దర్గా వరకు చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పండుగ సందర్భంగా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులు విశ్వనాథ్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాళ్లపల్లి రవి, అల్లా, అభిబ్, వెంకట రెడ్డి, చరణ్ రెడ్డి, ముస్లిం సోదరులు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్య శరణం అంటున్నా రైతులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల, కాశి నాయన, కలసపాడు మండలాలలో వర్షాలతో దెబ్బతి న్న వరిపంటలు పోరుమామిళ్ల మండలంలోని దమ్మనపల్లె గ్రామ పంచాయతీలో వందల ఎకరాలలో వరి సాగుచేసిన రైతనలు శ్రమించి వరి పంట సాగు చేస్తే పంట చేతికి వచ్చే సమయానికి



వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న వరి పంటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణమంటున్నా రైతులు గత 20 రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి పంట పూర్తిగా నెలమట్టమై మొలకలు వచ్చిన దుస్థితి. చేతికొచ్చిన పంట వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో విలవిలలాడుతున్న రైతులు. సంబంధిత అధికారులు, ప్రభుత్వము తమరిని ఆదుకోవాలంటూ వేడుకుంటున్నారు అధికారులు తమ గ్రామానికి వచ్చి తమ పంటలను పరిశీలించి తమకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమంటున్నా రైతులు. వర్షాలతో దెబ్బతిన్న వరి, పసుపు పంటలను చూసి ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఆవేదన చెందుతున్న రైతులు.

# రైతులు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

## - మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రా రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన ఈ క్రాప్ చేయించుకున్న రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వాటి ద్వారా రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు.. అదేవిధంగా గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో కూడా పలు ధాన్యాలను కొనుగోలు చేస్తుందన్నారు



. ఈ క్రాప్ చేసుకున్న ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. మద్దతు ధరలకు పంటలు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా "ఈ-పంట చేసుకొని ఉండాలని ఆయన సూచించారు.. ధాన్యం నిల్వ ఉంచేందుకు నియోజవర్గంలో గోడౌన్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు.. ప్రతి రైతులు దాన్యం అమ్ముకోవాలంటే వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రానికి వెళ్లి సంప్రదించాలన్నారు. రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇకపై రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించదన్న బెంగ లేదన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటన చేసిందన్నారు.. కావున రైతులు ఎటువంటి అధైర్య పడవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

# ఘనంగా రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు

## -పలు సేవా కార్యక్రమాలు

ప్రజాభూమి,పులివెందుల
రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకల ను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని పూల అంగళ్ళ సర్కిల్ వద్ద బాణాసంచా పేలుస్తూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనం



తరం శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అంధు లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పార్నపల్లె రోడ్డు లో ఉన్న దీనబంధు ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన నటుడు రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి నట్లు వారు తెలిపారు. కరోనా సమయంలో ఆపద లో ఉన్న వ్యక్తులకు తమ హీరో ప్రభాస్ సహాయం చేశాడని, ఆయన స్ఫూర్తితో తాము అన్నదాన కార్యక్రమాలను చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబల్ స్టార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వర్షం వచ్చినప్పుడు కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్యం కొనితెచ్చుకోవద్దు మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. కడప జిల్లాలో రెడ్ అలర్ట్ వాతావరణ శాఖ తెలియజేసిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు వాగులు వంకలు దాటేటప్పుడు జాగ్రత్తగా చూసుకొని వెళ్లాలన్నారు. అనవసరంగా ప్రయాణాలు చేయకూడదని



తెలియజేశారు. వర్షంలో అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉందని ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకూడదని సూచించారు. తాగునీటిని కాల్చి చల్లార్చి తాగడం మంచిది అన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలి చల్లారిన భోజనం కాకుండా వేడిగా భోజనం భుజించాలన్నారు. చెరువుల దగ్గర ఎవరైనా గల్లంతయితే పోలీస్ కంట్రోల్ రూమ్ కి కాల్ చేసి సహాయం అడగాలన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన పులివెందుల హాకీ క్రీడాకారులు

ప్రజాభూమి,పులివెందుల
ఈనెల 21న కడపలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 14,బాల,బాలికల విభాగంలో పులివెందుల హాకీ క్రీడాకారులు ఎంపికైనట్లు పులివెందుల ఖేల్ ఇండియా హాకీ కోచ్



రవికుమార్ తెలియజేశారు.బాలుర విభాగంలో జగన్మోహన్, ప్రణయ్ కుమార్ రెడ్డి, హేమంత్ లు అలాగే బాలికల విభాగంలో చరిత, జెసిక,కుంధన శ్రీ లు ఎంపికయ్యారని ఆయన అన్నారు. ఎంపికైన క్రీడాకారులు తిరుపతి జిల్లా చంద్రగిరి లో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని రవి కుమార్ తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం మరియు ట్రస్ట్ కి కార్తీక మాసం సందర్భంగా కనమర్లపూటి నాగేశ్వరరావు శ్రేష్టి, కనమర్లపూటి సత్యనారాయణ శ్రేష్టి



దేవస్థానానికి వెండి శ్రీ చక్ర మెరువు వితరణ చేయడం జరిగింది వారికి ఆలయ అర్చకులు ప్రధాన కార్యదర్శి కె. మధు శర్మ ఆలయ గౌరవ మర్యాదలతో ఆహ్వానాన్ని అందించి స్వామివారికి అభిషేకం జరిపించి తీర్థప్రసాదాలు అందజేసి శాలువతో సత్కరించి వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త కె. సత్యనారాయణరెడ్డి, ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి, గౌంగల్ రెడ్డి రామిరెడ్డి, చిల్లేకాంపల్లి నాగేశ్వర్ రెడ్డి, ఆలమూరి మురళి, చిన్ని సునీల్ శ్రేష్టి, కె. శ్రీను కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రితీష్ రెడ్డి చొరవతో అక్కివారిపల్లి చెరువుకు మరమ్మతులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
రైతులు అడిగిన వెంటనే అక్కివారిపల్లి చెరువుకు సగిలేరు ద్వారా నీటిని నింపేందుకు అధికారులను ఆదేశించిన రితీష్ రెడ్డికి కలసపాడు ఎగువసాగిలేరు నీటిసంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నారంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు అక్కివారిపల్లి చెరువుతూములకు మరమ్మతులు చేయడం , సగిలేరు కెనాల్ నీటిని విడుదలచేయడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 5 సంవత్సరాలనుండి చెరువు నీరు లేకపోయినా గతంలో అధికారులు



స్పందించక పోవడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చెరువు నిండటంతో ఆయకట్టు రైతులు వ్యవసానికి సన్నద్ధమవుతున్నారని కలసపాడు ఆయకట్టు టీ.సి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుగంగ ఇఇ మల్లికార్జున , ఎఇ సృజన, లష్కర్ నాగన్న, గుడిమె వెంగయ్య పర్యవేక్షించారు.



# కల్తీ లేని పాలను విక్రయించాలి

ప్రజాభూమి, పులివెందుల
ప్రజలకు కల్తీ లేని పాలను విక్రయించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు సూచించారు. పట్టణంలో కల్తీ పాలు విక్రయిస్తున్నారని ఫిర్యాదు అందడంతో గురువారం మున్సిపల్ కమిషనర్ రాముడు మారుతి హాల్ రోడ్డు లోని పలు పాల విక్రయ కేంద్రాలను తనిఖీ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా పాలను తనిఖీ చేశారు. పట్టణంలో కల్తీ పాలు విక్రయిస్తున్నారని తమకు ఫిర్యాదు అందిందని ప్రజలకు కల్తీ లేని పాలను విక్రయించాలని, కల్తీ పాలను తాగడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతారని, కావున స్వచ్ఛమైన పాలనే విక్రయించాలన్నారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లలో పాలను ప్యాక్ చేసి వినియోగ దారులకు ఇవ్వకుండా వారిని క్యారియర్ లను తెచ్చుకొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# అయ్యా ఎమ్మెల్యే అభిషేక టికెట్లపైన ఆంక్షలా?: అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజాభూమి|ప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్
దక్షిణ కైలాస క్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అభిషేక టికెట్ల పై ఆన్లైన్ పేరట ఆంక్షలు పెట్టడం బాధాకరమని, పవిత్ర కార్తీక మాసంలో ప్రతి భక్తుడు అభిషేక సేవలో పాల్గొనే విధంగా ఆన్లైన్, ఆఫ్ లైన్ లోనూ అభిషేక టికెట్లు జారీ చేసేలా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శివుడు అభిషేక ప్రియుడిగా పురాణాలు పేర్కొంటున్నాయని, పవిత్ర కార్తీక మాసంలో పరమేశ్వరునికి అభిషేకం చేస్తే ఎంతో పుణ్యఫలంగా భక్తులు భావిస్తారని అలాంటి పవిత్ర కార్తీక మాసంలో అభిషేక టికెట్లు భక్తులకు అందరికీ లభించక పోవడం తగదన్నారు. ఆలయంలో అన్ని సేవలు, పూజలు ఆన్లైన్ లో పెట్టేటప్పుడు కోటి 40 లక్షలు వెచ్చించి ఎందుకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆన్లైన్లోనే సేవలు బుక్ చేసుకున్నప్పుడు ప్రత్యేకంగా కౌంటర్లు అవసరం లేదు కదా! ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులు ఇస్తున్న ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిలను పరిగణలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకొని ప్రతి భక్తుడు సంతృప్తి చెందే విధంగా కార్యాచరణ ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. స్వామి అమ్మవార్ల అభిషేక టికెట్లు ఒక్కో కాలానికి కేవలం ఇరవై మాత్రమే పెట్టడం, ఆఫ్ లైన్ లో టికెట్లు లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న సామాన్య భక్తులకు ఆన్లైన్ విధానం తెలియకపోవడం, ఆన్లైన్ చేసినట్లు విస్తృత ప్రచారం లేకపోవడం, సామాన్య భక్తులకు ఆన్లైన్ విధానంలో బుక్ చేసుకునే విధానం తెలిసి ఉండాలని, నేటికీ అనేకమంది ఆన్లైన్ విధానంలో బుక్ చేసుకునే అవకాశం లేదని గుర్తు చేశారు. అభిషేక సేవలో సంస్కరణలు తీసుకువచ్చి అధికమంది అభిషేక సేవను తిలకించే విధంగా ఆఫ్ లైన్, ఆన్లైన్లో టికెట్లు జారీ చేస్తూ మూడో కాల అభిషేకాన్ని కూడా పునర్ధరణ చేసి పవిత్ర కార్తీక మాసంలో అధిక మంది భక్తులు వాయు లింగేశ్వరుని అభిషేకాన్ని మనసా వాంఛా తిలకించి దర్శన భాగ్యం పొందే విధంగా చేయాలన్నారు. ప్రధానంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది కాలం నుంచి వాయు లింగేశ్వరునికి నాలుగు కాలాల్లో అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు అభిషేక ప్రియుడైన పరమేశ్వరునికి రుద్రాభిషేకం చేయించడమే ప్రధానంగా ఉండేదని గుర్తు చేశారు. క్షేత్రం మహత్యం ఆచార వ్యవహారాలు పరిగణలోకి తీసుకొని స్థానిక భక్తులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఆన్లైన్ విధానం తెలియకుండా అభిషేకం చేసుకునే అవకాశం లేకుండా అసంతృప్తితో వెనక తిరిగిపోయే పరిస్థితి నెలకొంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు కౌంటర్ వద్ద అనేక మంది భక్తులు ఆఫ్ లైన్ లో టికెట్లు లభించక తీవ్ర అసంతృప్తి గురవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పందించి రానున్న కార్తీక సోమవారం లోపల నిర్ణయాలు తీసుకొని అభిషేక సేవలు అధిక మంది భక్తులు ఉపయోగించుకునే విధంగా ఆన్లైన్లోనూ, ఆఫ్ లైన్ లోనూ జారీ చేసి నాలుగు కాలాలు లోనూ అభిషేక సేవలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు నోచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే స్పందించాలి

## - టీడీపీ మహిళా అధ్యక్షురాలు సముద్రాల ఉషారాణి



ప్రజాభూమి|ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఈబీసీ కాలనీలో అనుమానితుల సంచారం కలకలం రేపింది. స్థానికులు అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నారని తెలుపగా ఆందోళన వ్యక్తమైంది. ఈ విషయం తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సముద్రాల ఉషారాణి దృష్టికి వచ్చింది. ఉషారాణి వెంటనే స్పందించి స్టేషన్ ఎస్సై హరి ప్రసాద్‌కు సమాచారం అందించారు. ఎస్సై హరిప్రసాద్ తక్షణమే స్పందించి ఇద్దరు పోలిసు సిబ్బందిను కాలనీకి పంపారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో మాట్లాడి దొంగల దాడులపై అవగాహన కలిపించారు. అనుమానితులను గమనించిన వెంటనే 100 లేదా 112కి కాల్ చేయాలన్నారు. ఇళ్లకు తాళాలు వేసేముందు రెండు సార్లు తనిఖీ చేసుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో ఇళ్ల చుట్టూ వెలుతురు ఉండేలా చూడాలన్నారు. చిన్న జాగ్రత్తలతో పెద్ద ప్రమాదాలను నివారించవచ్చున్నారు. పోలీసుల వేగవంతమైన చర్య పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉషా రాణి స్పందనను స్థానికులు అభినందించారు ప్రజల భద్రతకు పోలీసుల కృషిని వారు ప్రశంసించారు. ఈ సంఘటనలో మహిళా నాయకురాలి చొరవ ప్రత్యేకంగా నిలిచింది. అందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సమావేశంలో పాల్గొన్న ఏఎంసి చైర్మన్



ప్రజాభూమి|ప్రతినిధి - నాయుడుపేటరూరల్
నాయుడుపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో అధికారికంగా నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ సూళ్లూరుపేట జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు ఎంపీపీ ధనలక్ష్మి, ఎంపీడీవో సురేష్ బాబు సాధరణంగా స్వాగతం పలికారు.అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ మొదటిసారి ఏఎంసీ చైర్మన్ గా ఈ సమావేశంలో పాల్గొన్న ఉయ్యాల ప్రవీణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో నాయుడుపేట మండల పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రజాప్రతినిధులు చర్చించారు.

# సంతకాల సేకరణ పత్రాలను షర్మిలమ్మకు అందజేత

## - తిరుపతిజిల్లా కాంగ్రెస్ నేతలు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం



ప్రజాభూమి|ప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్
ఓట్ చోర్ గద్దీ చోడ్ కార్యక్రమం పై ప్రజా అభిప్రాయ సంతకాల సేకరణ పత్రాలను పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కి తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓట్ల అవకతవకలపై జరిగినటువంటి తప్పిదాలను ప్రజలకు తెలిసే విధంగా ఎలక్షన్ కమిషన్ నడుచుకుంటున్న తీరు ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువై ఓట్ల అవకతవకలపై వివరిస్తూ సుమారుగా 81881 సంతకాల సేకరణ జరిగినట్టు ఇది ఆరంభం మాత్రమేనని రాబోవు రోజుల్లో మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఈదా సుధాకర్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, సీనియర్ నాయకులు శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి,గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త ఇంగిలాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్ బస్సులో చెలరేగిన మంటలు



ప్రజాభూమి|ప్రతినిధి - పెళ్లకూరు
నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి స్వర్ణముఖి అపార్ట్మెంట్ దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ అయిన ఏసీ ఫైవ్ స్టార్ బస్సులో ఆకస్మికంగా బస్సులో మంటలు చెలరేగాయి. ఈ బస్సు నెల్లూరు నుండి బెంగుళూరు వెళ్తున్న పెళ్లి బస్సుగా సమాచారం. విషయం తెలుసుకున్న నాయుడుపేట డి.ఎస్పీ చెంచు బాబు సంఘటన స్థలంలో బస్సును పరిశీలించారు. ఈ బస్సులో మొత్తం 27 మంది ప్రయాణికులకు ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. డిఎస్పి వెంట పెళ్లకూరు ఎస్సై నాగరాజు ఉన్నారు.

# వైద్యం కోసం ఆర్ధిక సహాయం

## -గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కొత్తపట్నం పంచాయతీ పెద్ద గోవిందపల్లి గ్రామంకి చెందిన కాల్తిరెడ్డి సుభాషిణి భర్త చంద్రయ్య,తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి లోని స్విమ్స్ హాస్పిటల్ లో వైద్యం చేయించు కొనుటకు ఆర్థిక సహాయం కోసం టీడీపి సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డితో కలసి ఎమ్మెల్యే పాశం కుమార్ ని కలిశారు. ఆయన తక్షణమే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 3 లక్షల రూపాయలు మంజూరు చేసి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. సహాయం లబ్ది పొందిన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి వాటంబేటీ చెంగల్ రావు, కొత్తపట్నం నీటి సంఘం అధ్యక్షులు, కోమారి శివకృష్ణ, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలి


## - స్విమ్స్ డైరెక్టర్‌కు కార్మికులు సామూహిక వినతి



ప్రజాభూమి|ప్రత్యేకప్రతినిధి(అమరనాథ్) - తిరుపతి
స్విమ్స్ కార్మికుల సమస్యలు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నది. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని పలుదపాలు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదు. అందుకు గురువారం స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి, స్విమ్స్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె వేణుగోపాల్, నగర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి. బుజ్జి, ఎన్ మాధవ్, ఆనంద్ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రిలో 800 మంది కార్మికుల సమస్యలు మూడు సంవత్సరాలుగా కొనసాగుతుంటే యాజమాన్యం పరిష్కరించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. గత జూన్ నెలలో కార్మికులు అధికారులకు సమస్యలు చెప్పి చెప్పి విసిగిపోయి సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేయడం జరిగింది అని తెలిపారు. సమస్యల పరిష్కరించాల్సిన స్విమ్స్ యాజమాన్యం టీటీడీ యాజమాన్యం సమస్యను పరిష్కరించకుండా మరింత జఠిలం చేశారన్నారు అని అన్నారు. ఎస్మా ప్రయోగిస్తాం సమ్మెలో ఉన్న కార్మికులు విధుల్లోకి చేరకుంటే విధుల నుంచి బహిష్కరిస్తామని బెదిరింపులకు పూనుకున్నారు అయితే సదరు బెదిరింపులు లెక్కచేయని కార్మికులు ఎమర్జెన్సీ మినహా మిగిలిన వార్డులన్నీ విధులు బహిష్కరించి బైఠాయించడం జరిగిందని అన్నారు. ఈ పోరాటం నగరం అంతా చర్చినియంసమైంది, ఏమైపోతుందో అన్న ఆందోళనలో అప్పుడు ప్రభుత్వ అధికారులు ఆర్డీవో, ఏఎస్పి జోక్యం చేసుకొని టీటీడీ స్విమ్స్ యాజమాన్యాలతో చర్చలు జరిపి మూడు మాసాల గడువు కావాలని ఈ మూడు మాసాలలో శానిటేషన్ పేరు తొలగించి కార్మికులకు జీతాలు పెంచుతామని సమ్మె కాలంలో కార్మికులు పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ సమయంలో అధికారులు ఇచ్చిన గడువు మూడు మాసాలు దాటిపోయి మూడు వారాలు పూర్తయింది అని అయినా అధికారులు ఎంతవరకు సమస్యను ముందుకు తీసుకుపోయి పరిష్కరించకుండా ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికైనా సమస్య పరిష్కారం కావాలని కార్మికులందరూ పెద్ద ఎత్తున మరల సామూహిక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు ఇచ్చిన హామీలు నిద్రమత్తులో మరిచిపోయారేమో లేక పరిష్కారం చేయకూడదని ఉద్దేశంతో ఉన్నారో ఏమో తెలియడం లేదు కానీ మీరు ఇచ్చిన గడువు పూర్తయింది మా సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు గుర్తు చేయడం జరిగిందని అన్నారు. ధర్నా అనంతరం స్విమ్స్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్, టీటీడీ అకౌంటెంట్, కార్మికులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి ఈ సమస్యపై యస్కీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వాళ్లు రిపోర్టు టిటిడి కి ఇచ్చారని ఈ సమస్య చివరి దశలో ఉంది అతి తొందరలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని శానిటేషన్ పదాన్ని తొలగించి కార్మికులకు న్యాయం చేస్తామని సమ్మె కాలం డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారిచ్చిన హామీతో ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే మరల మరో పోరాటానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందని సిఐటియు నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షులు వి సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, రత్న వేలు, జనార్ధన్, కోటయ్య, జయమ్మ, కుమారి, ఎం సుబ్బు యాదవ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంపు

## -హర్షం వ్యక్తం చేసిన డివిఎంసి మెంబర్ కె.వి.రమణ



ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట
తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలోని గుత్తి వారి పల్లి సచివాలయంలో గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని గిరిజనులు ఆధార్ కార్డు పొందడం కోసం తిరుపతి జిల్లాలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ ను కలెక్టర్ ఆదేశాల మేరకు ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లాలోని రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాలలో ఆధార్ కార్డు లేని యానాది ప్రజలను, ముఖ్యంగా పిల్లలను గుర్తించి డివిఎంసి ద్వారా అనేక సార్లు కె.వి.రమణ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి జిల్లా వ్యాప్తంగా ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపుకు ఏర్పాటుకు కృషి చేశారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రత్యేక ఆధార్ కార్డు క్యాంపు ఏర్పాటు చేసినందుకు యానాదులు అందరి తరపున ఆయనకు కె.వి.రమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా జరగడానికి కారుకులైన ఐటీడీఏ బషీర్, చరణ్, రేణిగుంట తాసిల్దార్, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది వీఆర్వో, ఎమ్మెస్ కే, డిజిటల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు గుత్తివారిపల్లి సర్పంచ్, ప్రగతి సంస్థ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటూ రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, కృతజ్ఞతలు తెలిపారు. సురేష్, టీచర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజాభూమి|ప్రతినిధి - రేణిగుంట
మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మల్లెమడుగు రిజర్వాయర్ నిండడంతో పది గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి రిజర్వాయర్ ను పరిశీలించి నీటి విడుదల వల్ల ప్రాజెక్టు దిగువన గ్రామాలకు ఏమైనా ముప్పు ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వరదలను అంచనా వేస్తూ నీటిని దిగువకు విడుదల చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు మల్లెమడుగు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేయాలని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విన్నవించడం జరిగిందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలు భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని ముంపు ప్రాంతాలలో ప్రజలు ముఖ్యంగా ఎల్లప్పుడూ అధికారులు సూచనలు తెలుసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని ఆయన ప్రజలకు తెలిపారు.

# జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా



ప్రజాభూమి ప్రతినిధి - కోట
కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించే జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు కార్మిక శాఖ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ పూర్తి చేయాలని పని ప్రాంతాలలో కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని కోరారు. కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించే జీవో నెంబర్ 17ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె.నారాయణ, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మీరా సాహెబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, కార్మికులు మస్తాన్ వలి, దస్తగిరి, ఫారుక్, జీలానీ, మస్తాన్, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు...

# శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్ కుమార్

## - బిజెపి నాయకుడుపై దాడి ఘటనపై విఆర్ కు బదిలీ అయిన గత సీఐ గోపి



ప్రజాభూమి|ప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్
శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐ గా ప్రకాష్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తిరుపతి సిసిఎస్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐగా విధులు నిర్వహిస్తున్న డి.గోపిని భారతీయ జనతా పార్టీ నాయకుడును హింసించారు అని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఉన్నత అధికారులు ఆయనను విఆర్ కు బదిలీ చేశారు.నూతనంగా సిఐగా బాధ్యతలు తీసుకున్న ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ వన్ టౌన్ పరిధిలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. స్టేషన్ సిబ్బంది నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ 46వ జన్మదిన వేడుకలను శ్రీకాళహస్తిలో తన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మొదటగా సూపర్ బజారు సర్కిల్ నందు బాణా సంచా కాల్చి కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్డు పాకెట్స్, బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య చౌదరి, రాము, కిషోర్, గంగాధరం దిలీప్, ప్రభాస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...



# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం





ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతిలోని డిఆర్డిఏ మీటింగ్ హాల్లో ప్రకృతి వ్యవసాయం పైన రైతు మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయాన్ని మరియు మోడల్స్ ను ఎక్కువ మంది రైతులతో ఎక్కువ గ్రామాలలో విస్తరింప చేయడం కోసం రైతు మాస్టర్ ట్రైనర్స్ ఎంపిక చేసిన వారికి ఆరు నుంచి పదిమంది ఐ సి ఆర్ పిలును మ్యాప్ చేసి క్యాడర్ యొక్క సొంత పొలాల్లో మోడల్స్ వేస్తూ మ్యాప్ చేసినటువంటి ఐ సి ఆర్ పి లు కు ట్రైనింగ్ ఇస్తూ వారి పొలాల్లో కూడా మోడల్స్ వేయించి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ట్రైనింగ్ ఐన అందరూ కూడా లీడ్ ఫార్మర్స్ ను ఎంపిక చేసుకొని వారితో కూడా మోడల్స్ వేయించడం వల్ల ఎక్కువ మోడల్స్ రైతులు వెయ్యడం జరుగుతుంది. ఈ మోడల్స్ వల్ల తక్కువ పెట్టుబడితో రైతుకు నిరంతరా ఆదాయం రావడం ప్రకృతి వ్యవసాయ మోడల్ యొక్క ముఖ్య ఉద్దేశం అని డిపిఎం ఏ. షణ్ముగం వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి శోభన్ బాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి కావలసినటువంటి ఆర్థిక సహాయాన్ని సెర్ప్ ద్వారా లోన్ రూపంలో అందిస్తున్నామని తెలియజేశారు. మహిళలు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మునగా సాగు చేసినట్లయితే హార్టికల్చర్ తరఫున సబ్సిడీ అమౌంట్ ఇస్తూ మార్కెటింగ్ కు మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతుకు ఎక్కువ ఆదాయం వస్తుందని వివరించారు. ప్రతి మహిళా కూడా వారి ఇంటి దగ్గర కిచెన్ గార్డెన్స్ వేసుకోవడం వల్ల ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండినటువంటి ఆహార ఉత్పత్తులు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. చిరుధాన్యాలు మరియు చిరుధాన్య ఉత్పత్తులను ప్రాసెస్ చేసి స్నాక్స్ ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకునేటువంటి అగ్రికేటర్స్ కాల్స్ పెట్టుకునే అవకాశం కల్పించడం, ప్రాసెసింగ్ యూనిట్స్ తీసుకునే వారికి కూడా 30% సబ్సిడీ అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఎ.షణ్ముగం, డ్రామా పిడి శోభన్ బాబు , ఆడిషన్ డిపిఎం పట్టాభి రెడ్డి , డీ ఏ రవి చంద్ర ప్రసాద్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

# ఎమ్మెల్యే అభిషేక టికెట్ల పై ఆంక్షలు ఎందుకు అయ్యా

## -అంజూరు తారక శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కైలాస క్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అభిషేక టికెట్ల పై ఆన్లైన్ పేరట ఆంక్షలు పెట్టడం బాధాకరమని పవిత్ర కార్తీక మాసంలో ప్రతి భక్తుడు అభిషేక సేవలో పాల్గొనే విధంగా ఆన్లైన్, ఆఫ్ లైన్ లోనూ అభిషేక టికెట్లు జారీ చేసేలా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శివుడు అభిషేక ప్రియుడిగా పురాణాలు పేర్కొంటున్నాయని పవిత్ర కార్తీక మాసంలో పరమేశ్వరునికి అభిషేకం చేస్తే ఎంతో పుణ్యఫలంగా భక్తులు భావిస్తారని అలాంటి పవిత్ర కార్తీక మాసంలో అభిషేక టికెట్లు భక్తులకు అందరికీ లభించకపోవడం తగదన్నారు. ఆలయంలో అన్ని సేవలు, పూజలు ఆన్లైన్లో పెట్టేటప్పుడు కోటి 40 లక్షలు వెచ్చించి ఎందుకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆన్లైన్లోనే సేవలు బుక్ చేసుకున్నప్పుడు ప్రత్యేకంగా కౌంటర్లు అవసరం లేదు కదా! ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులు ఇస్తున్న ప్రతిపాదనలను క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిలను పరిగణలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకొని ప్రతి భక్తుడు సంతృప్తి చెందే విధంగా కార్యాచరణ ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. స్వామి అమ్మవార్ల అభిషేక టికెట్లు ఒక్కో కాలానికి కేవలం ఇరవై మాత్రమే పెట్టడం. ఆఫ్ లైన్ లో టికెట్లు లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న సామాన్య భక్తులకు ఆన్లైన్ విధానం తెలియకపోవడం. ఆన్లైన్ చేసినట్లు విస్తృత ప్రచారం లేకపోవడం. సామాన్య భక్తులకు ఆన్లైన్ విధానం లో బుక్ చేసుకునే విధానం తెలిసి ఉండాలని నేటికీ అనేకమంది ఆన్లైన్ విధానంలో బుక్ చేసుకునే అవకాశం లేదని గుర్తు చేశారు. అభిషేక సేవలో సంస్కరణలు తీసుకువచ్చి అధికమంది అభిషేక సేవను తిలకించే విధంగా ఆఫ్ లైన్, ఆన్లైన్లో టికెట్లు జారీ చేస్తూ మూడో కాల అభిషేకాన్ని కూడా



పునర్ధరణ చేసి పవిత్ర కార్తీక మాసంలో అధిక మంది భక్తులు వాయు లింగేశ్వరుని అభిషేకాన్ని మనసా వాంఛా తిలకించి దర్శన భాగ్యం పొందే విధంగా చేయాలన్నారు. ప్రధానంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది కాలం నుంచి వాయు లింగేశ్వరునికి నాలుగు కాలాల్లో అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు అభిషేక ప్రియుడైన పరమేశ్వరునికి రుద్రాభిషేకం చేయించడమే ప్రధానంగా ఉండేదని గుర్తు చేశారు. క్షేత్రం మహత్యం ఆచార వ్యవహారాలు పరిగణలోకి తీసుకొని స్థానిక భక్తులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఆన్లైన్ విధానం తెలియకుండా అభిషేకం చేసుకునే అవకాశం లేకుండా అసంతృప్తితో వెనక తిరిగిపోయే పరిస్థితి నెలకొంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రతి రోజు కౌంటర్ వద్ద అనేక మంది భక్తులు ఆఫ్ లైన్ లో టికెట్లు లభించక తీవ్ర అసంతృప్తి గురవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పందించి రానున్న కార్తీక సోమవారం లోపల నిర్ణయాలు తీసుకొని అభిషేక సేవలు అధిక మంది భక్తులు ఉపయోగించుకునే విధంగా ఆన్లైన్లోనూ, ఆఫ్ లైన్ లోనూ జారీ చేసి నాలుగు కాలాలు లోనూ అభిషేక సేవలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు నోచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు...

# పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో స్వచ్ఛోత్సవ్ నిర్వహణ

- మహిళలు స్వచ్ఛత హీ సేవాలో నాయకత్వ పాత్ర పోషించాలి
- సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేశ్ చంద్ర





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: మహిళలు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో నాయకత్వ పాత్ర పోషించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేశ్ చంద్ర పిలుపునిచ్చారు. గురువారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సీబీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛోత్సవ్-2025" కార్యక్రమంలో ఆయన విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వచ్ఛత హీ సేవా అంశంపై నిర్వహించిన ఎలోక్యూషన్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ చంద్ర మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా 2.0 కార్యక్రమంలో మహిళలకు నాయకత్వ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఇందువల్ల శానిటేషన్ కార్యక్రమాలు మరింత ఫలప్రదంగా సాగడమే కాకుండా, సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో, ఘన వ్యర్థాల ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలు లభించడంలో దోహదపడుతుందన్నారు. స్వచ్ఛత హీ సేవా 2025 దేశంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, మహిళల భద్రత, పరిశుభ్రత, శానిటరీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించామన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ శక్తి, స్వస్థ నారీ శశక్త పరివార్ వంటి పలు కేంద్ర ప్రభుత్వ పథకాలు స్వచ్ఛ భారత్ అభియాన్ తో అనుసంధానమై, దేశంలోని మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని ఆయన వివరించారు. దేశంలో పారిశుధ్య మౌలిక సదుపాయాలు, మహిళల భద్రత, పరిశుభ్రత గణనీయంగా మెరుగుపడ్డాయన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యా లయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీమతి ఐ.వి. లలిత మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం క్యాంప స్లో స్వచ్ఛత ప్రమాణాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచడంలో ముందుండి పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి. మాధవి, యువశ్రీ, వి. ఉమా , సీబీసీ అధికారి పి.హరి కృష్ణ పాల్గొన్నారు.

# పేదలకి ఆశీర్వాదంగా నిలుస్తున్న శ్రీశ్రీ సర్వసిద్ధ వినాయక స్వామి దేవస్థానం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుచానూరు పొన్నకల్వ మండపంలో ఉన్న శ్రీశ్రీ సర్వసిద్ధ వినాయక స్వామి దేవస్థానం పేద ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ ఆలయానికి అధ్యక్షుడిగా ఉన్న చింతగుంటల కృష్ణ, సామాజిక సేవలో ముందుంటూ పేద ప్రజలకు పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు నిర్వహించుకునేందుకు అండగా నిలుస్తున్నారు. ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలు పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేక ఇబ్బందులు పడుతుంటే ఇతను వారి కోసం ఆలయ ప్రాంగణాన్ని ఉచితంగా అందజేస్తూ.. కుటుంబాలకు ఆనందాన్ని పంచుతున్నారు. పెళ్లి మండపాలకు డబ్బు కట్టలేని పేదల కోసం ఈ దేవాలయం ఒక మానవతా మూర్తిగా నిలుస్తోంది. ఈ సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల నుండి మంచి మన్ననలు మరియు ప్రశంసలు అందుకుంటున్నాయి. పేదలకు, అవసరమైన వారికి తోడ్పడడం ద్వారా తిరుచానూరులోని ఈ వినాయక స్వామి దేవాలయం నిజంగా దైవ సేవతో పాటు మానవ సేవ చేయగల గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది...

# నాగయ్య గారిపల్లి మార్గంలో స్వర్ణముఖి నదిపై ఉన్న కల్వర్టు పరిశీలించిన అధికారులు..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి మండలం పరిధిలోని చంద్రగిరి నుండి నాగయ్య గారి పల్లికి వెళ్లే మార్గంలో ఉన్న స్వర్ణముఖి నది పై ఉన్న కల్వర్టు స్వల్పంగా దెబ్బతినింది. ఈ విషయాన్ని తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెంటనే స్పందించి అధికారులకు తెలియజేశారు. వెంటనే పరిస్థితిని పరిశీలించేందుకు తిరుపతి ఆర్డిఓ, ఎమ్మార్వో, ఆర్ అండ్ బి డిఈ, మరియు ఇరిగేషన్ ఏఈ ఘటనాస్థలికి వచ్చి పరిస్థితిని పరిశీలించారు. వర్షం ప్రభావంతో కల్వర్టు మరింత దెబ్బతింటే రాకపోకలకు అంతరాయం కలగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పరిశీలన సమయంలో స్థానిక టిడిపి నాయకుడు సునీల్ కూడా అధికారులతో కలిసి ఉన్నారు. అధికారులు కల్వర్టు పరిస్థితిని సమీక్షించి, వివరాలను నమోదు చేసుకున్నారు.

# ప్రధాన రహదారి పై వర్షపు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు రూరల్



భారీ వర్షాలు నేపథ్యంలో నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం నెల్లూరు నుండి పొట్టేపాళెంకు వెళ్లే ప్రధాన రహదారి పై వర్షపు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకునేందుకు నెల్లూరు రూరల్ మండల ఎం.పీ.డీ.ఓ. మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఆర్ అండ్ బి అధికారులతో కలసి పనులను పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మ దేవస్థానం నుండి పొట్టేపాలెం మీదుగా వెళ్లే ప్రధాన రహదారి పై ఇటీవల కురిసిన వర్షానికి నిలిచి ఉన్న వర్షపు నీరును త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపట్టవలసిందిగా అధికారులకు సూచించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేయవలసిందిగా అధికారులను సూచించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, నగర మాజీ మేయర్ నందిమండలం.భానుశ్రీ, టిడిపి నాయకులు ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల.చక్రవర్ధన్ రెడ్డి, ఆర్ అండ్ బి డి.ఇ.మునిసిపల్ కార్పొరేషన్ ఇ.ఇ, డి.ఇ, ఏ.ఇ, పొట్టేపాళెం పంచాయత్ సెక్రటరీ, వి.ఆర్.ఓ. కో – క్లస్టర్ విష్ణు ప్రియ, 41వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు ఉచ్చురు సురేష్, టిడిపి నాయకులు పూల సుబ్రమణ్యం, సుతారం సురేష్, శివశేషాద్రి, కమలాకర్, గఫోర్, ఫిరోజ్, అద్దంకి కృష్ణ, కే.పి.ఎన్.ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ కపిలేశ్వరాలయంలో ముగిసిన గణపతి హోమం

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి(తిరుమల)



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో హోమ మహోత్సవాల్లో భాగంగా రెండు రోజుల పాటు జరిగిన శ్రీగణపతి హోమం గురువారం ఘనంగా ముగిసింది. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు పూజ, నిత్యహోమం, మహాపూర్ణాహుతి, గణపతి కలశ ఉద్వాసన, మూలవర్లకు మహాభిషేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి కలశస్థాపన, లఘు పూర్ణాహుతి, విశేష దీపారాధన నిర్వహిస్తారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. పెద్ద సంఖ్యలో భక్తులు హోమంలో పాల్గొన్నారు.

**శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హోమం :**శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రహ్మణ్య స్వామివారి హోమం మూడు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ మాతమ్మ తల్లి ఆలయ కుంభాబిషేకం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రపురం మండలం కమ్మ కండ్రిగ పంచాయతీలో ఆది ఆంధ్ర వాడలో గురువారం శ్రీ మాతమ్మ తల్లి ఆలయ కుంభాభిషేకం వైభవోపేతంగా జరిగింది మంగళవారం శ్రీ గణపతి హోమం, వాస్తు హోమంతో ప్రారంభమైంది బుధవారం వివిధ రకాల పూజలు, హోమాలు నిర్వహించారు గురువారం వేకువజామున 3 గంటలకు శ్రీ మాతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేదపండితులు వేదమంత్రోచ్చారణలు నడుమ వేడుకగా జరిగింది అనంతరం వివిధ పూజలు నిర్వహించి 10-30 గంటలకు పూర్ణాహుతి తో ముగించారు సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తులను మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కాకర్ల లంబోధర నాయుడు, కమ్మ కండ్రిగ సర్పంచ్ కాకార్ల కావ్య, ఉపసర్పంచ్ కాకర్ల వేణుగోపాల్ నాయుడు దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 25న పెద్ద శేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



తిరుమలలో అక్టోబర్ 25వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్ప స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. శ్రీవారి బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునిదే.

# జ్ఞానమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ అవిలాలకు చెందిన టీడీపీ నాయకుడు ఉపసర్పంచ్ గోపాల్ తల్లి జ్ఞానమ్మ మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలసి జ్ఞానమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నాగలాపురం సింగిల్ విండో అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం రాజు బాధ్యతలు స్వీకరణ

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం



నాగలాపురం సింగిల్ విండో అధ్యక్షుడిగా బీర కుప్పం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత ఎస్. సుబ్రహ్మణ్యం రాజు, సభ్యులుగా ఏ. సుగ్రీవ, రాజశేఖర్ యాదవులను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ద్వారా అధిష్టానం పార్టీకి అంకితభావంతో పనిచేసిన వారిని గుర్తించి త్రిసభ్య కమిటీని నియమించారు. సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు నాగలాపురం సింగిల్ విండో త్రిసభ్య కమిటీ గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం దృష్టికి తమ సేవలను నివేదించి తమకు ఈ పదవులు రావడానికి కృషిచేసిన శంకర్ రెడ్డికి సింగిల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం రాజు, సభ్యులు సుగ్రీవ, రాజశేఖర్ యాదవ్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ అధిష్టానం నాపై నమ్మకంతో ఈ పదవిని ఇవ్వడం నాపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. సింగిల్ విండో పరిధిలోని రైతులందరికీ సభ్యుల సహకారంతో సహాయ సహకారాలు అందించి న్యాయం చేస్తానని ఆయన అన్నారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సింగిల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం రాజు, సభ్యులు సుగ్రీవ, రాజశేఖర్ యాదవ్ లను మండల టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శి పార్తిబన్, ఆర్.భాస్కర్ శెట్టి, నమశ్శివాయం, పల్లి కొండేశ్వరాలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు నెల్సన్ మండేలా, కుమార్, షణ్ముగం, ఏడి శేషాద్రి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# ఆధార్ ప్రత్యేక శిబిరాల కొనసాగింపు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

సెప్టెంబర్ నెలలో నిర్వహించిన ఆధార్ ప్రత్యేక శిబిరాల కొనసాగింపుగా, జిఎస్ డబ్ల్యూఎస్ విభాగం, పాఠశాలల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించిందని, గ్రామ వార్డు సచివాలయాల అధికారి జి.వి.నారాయణ రెడ్డి జిల్లాలోని అందరూ మండల పరిషద్ అభివృద్ధి అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో తెలియజేస్తూ, ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న తప్పనిసరి బయోమెట్రిక్ నవీకరణల(ఎంబియు) పై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించిందని దీంతో తిరుపతి జిల్లా నందు 136 పాఠశాలలో 48743 మంది పిల్లలు ఆధార్‌లో తమ బయోమెట్రిక్‌లను నవీకరించాల్సిన అవసరం ఉందని, ఇంకా ప్రభుత్వ పథకాలను యాక్సెస్ చేయడానికి, జేఈఈ, నీట్, ఇతర ప్రవేశ పరీక్షలు, పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్‌లోని పిల్లల బయోమెట్రిక్‌లను నవీకరించడం చాలా అవసరం. అక్టోబర్ 23 నుండి 30 వ తేదీ వరకు పాఠశాలల వద్ద పాఠశాల పిల్లల ఎంబియులను నవీకరించడానికి ప్రత్యేక శిబిరాలు, అవసరమైన పాఠశాలల జాబితా మరియు పిల్లల లైన్-జాబితాలను సంబంధిత మండలాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంపించడం జరిగింది అని, ఈ ఎనిమిది రోజులు పాఠశాలలలో ఆధార్ ప్రత్యేక శిబిరాలకు హాజరు కావడానికి మరియు నిర్వహించడానికి హార్డ్‌వేర్ పరికరాల రవాణాకు ఏదైనా ఖర్చు జరిగితే ఆధార్ ఆపరేటర్లకు రూ.1000/- రవాణా ఛార్జీలు మరియు ఆధార్ ఆపరేటర్లకు సహాయం చేసిన మహిళా పోలీసులకు రూ.500/- విడుదల చేయబడతాయని. పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి, సమీకరించి, పాఠశాలల్లో శిబిరాల ఏర్పాటుకు స్థలం, ఇంటర్నెట్ కనెక్టివిటీ, విద్యుత్ సౌకర్యం, ప్రింటర్ సౌకర్యం మరియు ఇతర



లాజిస్టిక్‌లను ఏర్పాటు చేయాలని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారికి అవసరమైన సూచనలు ప్రభుత్వం జారీచేయడం జరిగింది అని ఈ ఆధార్ ప్రత్యేక శిబిరాల రోజులలో ఆధార్ ప్రత్యేక శిబిరాల కోసం కేటాయించిన డిజిటల్ సహాయకులు, మహిళా పోలీసులను ఇతర విధులకు నియమించవద్దని జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# కళాంగి నదిలో ఒక వ్యక్తి గల్లంతు

- నదిను జల్లెడ పడుతున్న ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- పర్యవేక్షిస్తున్నా తహసీల్దారు శైలాకుమారి, ఎస్సై అజయ్ కుమార్



ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం

దొరవారిసత్రం మండలం కమ్మకండ్రిగ గ్రామ సమీపంలో కళాంగ నదిలో గురువారం చేపలు పడుతూ ఒక వ్యక్తి గల్లంతు అయ్యాడు. స్థానికులు తెలిపిన సమాచారం నిమిత్తం పోలిరెడ్డిపాలెం గ్రామంలోని ఎస్టి కాలనీకి చెందిన ఎనిమిది మంది వ్యక్తులు కమ్మకండ్రిగ గ్రామం సమీపంలోని కాళంగి నదికి అడ్డంగా నిర్మించిన చెక్ డ్యామ్ వద్ద గురువారం సుమారు మధ్యాహ్నం 12 గంటలకు చేపలు పట్టడానికి వెళ్లారు. వారిలో ఒకరు మేకల పోలయ్య (వయస్సు: 31 సంవత్సరాలు) అనే వ్యక్తి చేపల వేట వల వేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి నది ప్రవాహానికి కొట్టుకుపోయాడు. విషయం తెలుసుకున్న దొరవారిసత్రం మండల తహసీల్దారు శైలాకుమారి, ఎస్సై అజయ్ కుమార్ తమ ఉన్నత అధికారులకు సమాచారం అందజేశారు. ఉన్నత అధికారులు ద్వారా ఎస్డిఆర్ఎఫ్ బృందానికి తెలియజేయడంతో సదరు ఎస్డిఆర్ఎఫ్ బృందం రెండు పడవల సహాయంతో మండల అధికారులు పర్యవేక్షణలో నదిలో గురువారం చీకటి పడే వరకు జల్లెడ పట్టారు. రెండు బృందాలు రెండు పడవలలో వెతికినా గల్లంతు అయిన వ్యక్తి దొరకలేదు. ఇకా వెలుతురు లేకపోవడంతో ఉన్నత అధికారులకు సమాచారం అందించి అయితే, తప్పిపోయిన వ్యక్తిని ఇంకా గుర్తించలేదు అని సఅందించి శోధన కార్యక్రమం ఆపడం జరిగింది అని అధికారులు తెలియజేశారు. ఈ శోధనలో ఎస్డిఆర్ఎఫ్ లతో పాటు మండల తహసీల్దారు శైలాకుమారి, దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, విఆర్వో నాగలాపురం భార్గవ్(అయ్యప్ప), తదితర రెవిన్యూ సిబ్బంది, పొలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి భారీ వర్షాలపై జిల్లా పరిస్థితులను వివరించిన కలెక్టర్

## దుబాయ్ నుంచి వర్షం ప్రభావిత జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి

## భారీ వర్షాలను నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్ష%శీ% ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు టెలి కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ వర్ష%శీ% ప్రభావిత ప్రాంతాలైనా గుంటూరు, బాపట్ల, నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, అనంతపురం, కర్నూలు జిల్లాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలని వర్షం ప్రభావిత జిల్లాల కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాలలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను పంపాలని సూచించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చూడాలని అన్నారు. కాలువ,



చెరువుగట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్నచోట్ల పటిష్ట పరచాలని సూచించారు. జిల్లాలో వర్ష%శీ% వలన చెరువులు నిండిన తర్వాత ఆ నీటిని వృధా కాకుండా నిల్వ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరిస్తూ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో భారీ వర్షం నేపథ్యంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీరు కలుషితం లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ టెస్టింగ్ కూడా జరుపుతున్నామని తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో వర్షం వలన దెబ్బతిన్న రోడ్ల పరిస్థితి పై రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు.

# వైద్యవిద్య ప్రైవేటీకరణపై కోటి సంతకాల సేకరణ పోస్టర్లు ఆవిష్కరణ

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం

నాగలాపురం మండలం టి.పి.కోటలో సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ అధ్యక్షతన మండల వైకాపా అధ్యక్షులు ఆరంజిరాజు ఆధ్వర్యంలో గురువారం కోటి సంతకాల పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులు వైద్యవిద్యకు దూరమవుతున్నారని సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ అన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 17 వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మానుకోవాలన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్మించిన 6 కళాశాలలు గురించి, వివిద దశల్లో నిర్మాణంలో ఉన్న వాటి పరిస్థితిపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి, సంతకాలు సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద విధ్యార్థుల జీవితాల్లో సీఎం చంద్రబాబు ఆటలాడుకోవడం తగదన్నారు. మండి పడ్డారు. దుర్మార్గపు ఆలోచనలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్యదర్శి బీరేంద్ర వర్మ, సీనియర్ నేతలు చిన్నదొరై, మహేష్ రెడ్డి, శ్యామ్, షాబుద్దీన్, కులశేఖర్ రెడ్డి, ఏలుమలై, దేశప్పన్, ఈశ్వర్, సుకుమార్ తదితరలు పాల్గొన్నారు.

-పేద విద్యార్థులకు అండగా ఉంటాం: నూక తోటి రాజేష్



# అవినీతి అధికారుల పై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సీరియస్

- విద్యుత్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం
- పేద మధ్య తరగతి ప్రజలను వేధిస్తే ఊరుకునేది లేదు
- తీవ్ర స్థాయిలో హెచ్చరించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి
- ఆధారాలతో సహా బయటపెట్టిన కోటంరెడ్డి
- మొదటి హెచ్చరికగా పలువురు అధికారులు సిబ్బందికి క్లాస్



ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు రూరల్

పేద మధ్యతరగతి ప్రజలను లంచాల కోసం వేధిస్తున్న అవినీతి అధికారులు సిబ్బంది పట్ల నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు రావడంతో ఆయన విద్యుత్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన దృష్టికి వచ్చిన అనేక అంశాల గురించి సంబంధిత శాఖల అధికారుల సిబ్బందిని ప్రశ్నించారు. మధ్య తరగతి ప్రజలను లంచాల కోసం ఎందుకు వేధిస్తున్నారని నిలదీశారు. మీ వైఖరి మారకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో ఆధారాలతో సహా అయిన బయట పెట్టడంతో కొంత మంది అధికారులు, సిబ్బంది గుటకలు మింగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరికొందరు ఈ తప్పు మరోసారి చేయమని దీనిని సరిదిద్దుకుంటామని ఎమ్మెల్యే ముందు చెప్పారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదని రోజు వారి కష్టం చేసే వారిని కూడా లంచాల కోసం వేధించడం సరికాదన్నారు. తనకు వచ్చిన ఫిర్యాదులు ఆధారాలను లెటర్ రూపంలో పెడితే మీ ఉద్యోగాలు కూడా ఉండమని హెచ్చరించారు. అలాగే మీడియా కూడా ఇస్తే మీ భవిష్యత్తు ఏమవుతుందని నిలదీశారు. తొలి హెచ్చరికగా జాగ్రత్తగా పని చేసుకోవాలని ఇవి పునరావృత్తమైతే అంతే కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. మొత్తానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివిధ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం వాడి వేడిగా సాగింది..

# ఏర్పేడు మండలంలో తెగిన జంగాలపల్లి చెరువు



ప్రజా భూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని జంగాలపల్లి చెరువు కట్ట తెగిందని పరిశీలించిన శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. చెరువు పటిష్టత సాగు భూములు ఇతర వివరాలు ఇరిగేషన్ జేఈ జయకుమార్ వివరించారు. మండలంలోని అన్ని చెరువులుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన ఇరిగేషన్ అధికారులు ఈ ఈ కేవీ శివరెడ్డి, డిఈ ఆది నారాయణ నాయుడుతో చర్చించారు. మండలంలో ప్రస్తుత పరిస్థితి గురించి తహసిల్దార్ భార్గవి ఎంపీడీవో సౌభాగ్యంలు ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డికి వివరించారు. పర్యటనలో ఎమ్మెల్యే వెంట.రంగినేని చెంచయ్య నాయుడు, నాగరాజ నాయుడు, నైనారు.పున్నారావు, బాలాజీ రావు, నీటి సంఘం అధ్యక్షులు గురువులు, వీఆర్వో పాముల సుబ్రహ్మణ్యం, పఆర్ అధికారులు పాల్గొన్నారు...



# రూరల్ నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు రూరల్

భారీ వర్షాల కారణంగా 27వ డివిజన్ ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వద్ద ఉన్న అపార్ట్మెంట్ వాసులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఫోన్ కాల్ చేయగా వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కోసం స్థానిక కార్పొరేటర్, స్థానిక నాయకులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలసి పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. భారీ వర్షాల కారణంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉండవలసిందిగా కూటమి నాయకులకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలకు ఏ అవసరం వచ్చినా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుంది. అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. సమస్య పరిష్కరించినందుకు స్థానిక అపార్ట్మెంట్ వాసులు, ప్రజలు రూరల్ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ భీమినేని మురహరి, టిడిపి నాయకులు ఉప్పు భాస్కర్, రమణ, సాజిత్, మోహన్, కుమార్, ఆది, కుమార్, తరుణ్, ప్రణీత్, జనసేన నాయకులు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు...



# వాగు పోరంబోకు భూమి ఆక్రమణ

## - గ్రామస్తులు అర్జీ రూపంలో తహసిల్దార్ నరేష్‌కు వినతి



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలానికి కూతవేటు దూరంలో కోగిలి పంచాయతీ సోమ సముద్రం గ్రామం ఉంది. ఇక్కడ అత్యధికంగా చెరువు కాలువ పోరంబోకు స్థలాలు ఉన్నాయి. ఖాళీ భూములపై కబ్జా రాయుళ్లు చిట్టమూరు గ్రామానికి చెందిన అక్కిం మునయ్య అక్రమంగా ఆక్రమించుకున్నాడని ప్రజాభూమి రిపోర్టర్ కి గ్రామస్తులు తెలిపారు. చిట్టమూరు గ్రామంలో మునయ్యకు నాలుగు ఎకరాల భూమి తో పాటు, చిట్టమూరు రొయ్యలు వాగులో ఒకటిన్నర ఎకరా భూమి అక్రమంగా ఆక్రమించుకున్నాడు అని గ్రామస్తులు తెలిపారు. చిట్టమూరు తహసిల్దార్ కు గురువారం సోమసముద్రం గ్రామం ప్రజలు వినతి రూపంలో తమ గ్రామంలోని కనీసం సెంటు భూములేని నిరుపేదలు, బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఉన్నారని,నిరుపేదలకు చెరువు పోరంబోకు భూములను వరి సాగు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వమని తహసిల్దార్ కు అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. ఆక్రమించుకున్న అక్రమార్కులపై ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తహసిల్దార్ తెలిపారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరణ

## -మాజి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కార్యాలయం



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్

నేడు నాయుడుపేటలోని మాజి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయం నందు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఈ నెల 28 న జరగబోయే నియోజకవర్గ కేంద్రాలలో మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ కు వ్యతిరేకంగా వై.యస్.ఆర్.సి.పి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ జరగనుంది. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులు,పట్టణ నాయకులు, కార్యకర్తలు , పార్టీ శ్రేణులు,అనుబంధ సంస్థల నాయకులు పాల్గొనాలని కిలివేటి క్యాంపు కార్యాలయం సిబ్బంది ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నాయుడుపేట పిఎసిఎస్ లో సబ్సిడీపై యూరియా బస్తాల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం నాయుడుపేట సహకార సంఘం అధ్యక్షులు గుడ్లూరు ప్రభాకర్ నాయుడు రైతులకు సబ్సిడీతో యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, పలువురు రైతులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శుక్రవారం 24, అక్టోబర్ 2025

# విచ్చలవిడిగా మద్యం 24×7 అమ్మకాలు

- రాత్రి 10నుండి ఉదయం10వరకు ఏ బ్రాండ్ కావాలన్నా రెడీ
- సీఎం బెల్టుషాపులు నిర్వహించే వారిపై కఠినచర్యలకి అదేశాలిస్తే యథేచ్ఛగా అమ్మకాలు
- అధికారులకు తెలిసిన పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్న వైనం








ప్రజాభూమిప్రతినిధి – పొదలకూరు

పొదలకూరు పట్టణంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు మద్యం ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకుతుంది అని స్థానికులు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ బ్రాండ్ కావాలన్నా 24×7 అందు బాటులో ఉన్నాయి అని స్థానికులు ఆరోపణలు. పొదలకూరు మండలంలో ప్రతి గ్రామంలో బెల్టు షాప్లు నిర్వహిస్తు న్నా అటు వైపు కన్నెతి చూసే పరిస్థితి అధికారులల్లో లేదు. కూటమి ప్రభుత్వం బెల్టు షాప్లు నిర్వహిస్తే బ్రాందీ షాపు లైసెన్సు రద్దు చేసి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాల ఇచ్చినా ఎక్సైజ్ అధికారులు మాత్రం అంటిముట్టనట్లు వ్యవహారిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రం అభివృద్ధి చెందాలని పెట్టుబడులు తీసుకొచ్చి ఆకర్షిస్తుంటే బెల్టు షాప్ అమ్మకాలు వల్ల కొంతమంది నాయకులు పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పొదలకూరు మండలంలో బెల్టు షాప్లు, నైట్ సేల్స్, అమ్మేవారి పై కనీసం జిల్లా అధికారులైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతిపై ఎమ్మెల్యే కోటంరెడ్డి గరం గరం

- కోటి 50 లక్షలు ఇరిగేషన్ స్థలాన్ని గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేసిన రిజిస్ట్రార్
- ఎమ్మెల్యే కోటంరెడ్డికి పలువురు ఫిర్యాదులు
- రిజిస్ట్రేషన్ కోసం వెళితే లంచాల కోసం జలగల్లా పీడిస్తున్నారని ఆవేదన
- ముఖ్యంగా మద్రాసు బస్టాండ్, స్టోన్ హౌస్ పేట కార్యాలయాలకు సంబంధించి పలు ఫిర్యాదులు
- కొన్ని అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఎమ్మెల్యేకు వరుస ఫిర్యాదులు

ప్రజాభూమిప్రతినిధి – నెల్లూరు రూరల్

కోటి యాభై లక్షల ఇరిగేషన్ స్థలం. ప్రభుత్వ స్థలాలను కూడా అప్పనంగా రికార్డులను మార్చి అక్రమాలు చేసి తమ కాసుల కక్కుర్తి కోసం రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారుల మాయాజాలం. రిజిస్ట్రేషన్ కోసం జిల్లా కేంద్రంలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళితే జలగ పీడిచ్చినట్టు పీడి స్తున్న వైనం. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి పేద, మధ్య తరగతి ప్రజలు అనేక మంది ఫిర్యాదులు. అయ్యా రిజిస్ట్రేషన్ కార్యాల యాల వద్ద ఇది పరిస్థితి. మీరు స్పందించండి. ఒక్క డాక్యుమెంట్ కోసం వేలాది రూపాయలు లంచాలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి. లేకపోతే అనేక కొర్రీలు వేస్తున్నారు. పేదల ఎమ్మెల్యేగా మీరే న్యాయం చేయాలి అంటూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని అనేక మంది వేడుకున్నారు.




కొన్ని డాక్యుమెంట్ల కోసం లక్షల రూపాయలు కూడా ఇవ్వాల్సిన పరిస్థితి. నెల్లూరు మద్రాస్ బస్టాండ్, స్టోన్ హౌస్ పేట రిజిస్ట్రేషన్ కార్యాల యాలకు సంబంధించి వరుసగా అనేక మంది ఫిర్యాదులు రావడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. పేద మధ్య తరగతి ప్రజలను లంచాల కోసం జలగల్లా పీల్చి చేస్తున్న కొంత మంది అధికారులు సిబ్బంది, వ్యవహారం పై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధారాలతో సహా అనేక సమాచారాన్ని సేకరిం చారు. ప్రభుత్వ స్థలాలను అప్పనంగా రికార్డులను తారుమారు చేసి రిజిస్ట్రేషన్ చేస్తున్న ఘటనలకు సంబంధించి ఫిర్యాదులు కూడా ఆయనకు ఉన్నాయి. దీంతో జిల్లా రిజిస్ట్రార్‌ను మొత్తానికి నెల్లూరు మద్రాస్ బస్టాండ్, స్టోన్ హౌస్ పేట రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను సమీక్షసమావేశంలోకోటంరెడ్డి ఆధా రాలతోసహా నిలదీసి హెచ్చరిక జారీ చేయనున్నారు.

# కోట స్వర్గధామం..ఓ సుందరవణం..

- నవంబర్ 3వ తేది ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం
- స్వర్గధామం అభివృద్ధి పనులను పరిశీలించిన వినోద్ కుమార్ రెడ్డి, జలీల్ అహ్మద్ : నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం శ్యామసుందరపురం కాలనీ చివర చల్ల కాలువ నది ఒడ్డున కోట పంచాయతీకి సంబంధించి నూతన హంగులతో అన్ని వసతులతో నిర్మించిన స్వర్గధామం. హిందూ స్మశాన వాటిక ఓ సుందరవణంలా ఉందని టిడిపి నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్వర్గధామం ఆవరణంలో స్వర్గధామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను కోట మండల టిడిపి నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత కొంత కాలంగా ప్రారంభానికి సిద్ధమై ఉన్న కోట స్వర్గధామం నవంబర్ మూడవ తేదీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం కాబోతుందని ఈ నేపథ్యంలో స్వర్గధామంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందన్నారు. స్వర్గధామ అభివృద్ధికి అడిగిన వెంటనే స్థలం దానం చేసిన స్థల దాత కీ.శే.అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి కుమారుడు, కీ.శే అల్లారెడ్డి రవికుమార్ రెడ్డికి విరాళాలు అందించిన దాతలకు దగ్గరుండి స్వర్గధామంను సుందరవణం వలె తీర్చిదిద్దిన కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. నవంబర్ మూడవ తేదీ స్వర్గధామం ప్రారంభం సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ కార్యక్రమానికి విచ్చేయాలని ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాది భాస్కర్, జమ్మి ప్రసాద్, ఎ.వి.సుబ్రహ్మణ్యం, అద్దాల.శివకుమార్, దేవారెడ్డి, శ్రీతేజ రెడ్డి, పాల్గొన్నారు...


# రాయల చెరువు ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటా.... ఆదుకుంటా

### పాడి రైతులకు పశుగ్రాసం అందించి ఆదుకుంటాం : ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం

భారీ వర్షాల కారణంగా చంద్రగిరి నియోజకవర్గంలో ముంపుకు గురైన ప్రజలు, పాడు రైతులకు అండగా ఉంటూ.... ఆదుకుంటానని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. గురువారం మండలంలోని శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన రాయలచెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం కారణంగా నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా చిన్న సమస్య ఉన్న వెంటనే తనకు తెలియజేయాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు వర్షం కారణంగా గ్రామాలలో పర్యటించి సహాయక చర్యలు సూచించారు. రాయలచెరువుకు వరద నీరు రావడంతో ముంపుకు గురైన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తానని, పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ ద్వారా పశు గ్రాసాన్ని అందజేసి ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుపులేటి విజయ్ కుమార్, రావిళ్ళ గిరి నాయుడు, రాయలచెరువు సాగునీటి సంఘాల ఉపాధ్యక్షుడు కుప్పా త్యాగరాజులు, నరసింహారెడ్డి,, సురేంద్ర నాయుడు, మహేష్ నాయుడు, ప్రభాకర్ రాయల్, నేటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎత్తి రాజులు, తహశీల్దార్ యు మధుసూదన్ రావు, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్సై భక్తవత్సలం, వ్యవసాయ శాఖ అధికారిణి బి మమత, కూటమి పార్టీల నాయకులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 17 బ్యాడ్మింటన్ బాలబాలికల జిల్లా జట్టు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి ఈ సెలక్షన్సు మారు 150 మంది క్రీడాకారులు ఈ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొన్నారు. బాలుర విభాగంలో ఐదు మందిని బాలికలు విభాగంలో ఐదు మందిని ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపిక పోటీలు తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ కుమార్. భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం. పీడీలు హేమ కుమార్, భక్తగోపాల్, వినోద్, బాబు, జేమ్స్, రమణ, సురేంద్ర, నిరంజన్, లోకనాథం, కిరణ్, చంగల్ రాయులు, గోపి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు...

# పగలడం ఖాయం..హెల్మెట్ ధరించి మాత్రమే బస్టాండ్ కు రండి..

**అనుక్షణం భయం..భయం.. బస్టాండ్‌లో స్లాబ్ పెచ్చులు ఊడి ప్రయాణికుల మీద పడుతుందని భయాందోళన**

**బస్టాండ్ అద్వాన స్థితి అధికారులకు ఎందుకు కనబడడం లేదు**

**ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు బస్సు ప్రయాణం చేయరు గనుక బస్టాండ్ శిథిలావస్థ స్థితిలోవున్న పట్టించుకోరా**

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్








తిరుపతి జిల్లా గూడూరు బస్టాండ్ పటిత్వం కోల్పోయి స్లాబ్ పెచ్చులు ఊడిపడి నెత్తి ఎక్కడ పగులుతుందో అని భయం భయంగా బస్టాండ్ బయటే బస్సు కోసం ఉంటున్నారు. బతుకు జీవన పోరాటంలో అనేక మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ నుండి ప్రయాణిస్తూ ఉంటారు..కానీ బస్టాండ్ లో స్లాబ్ పెచ్చులు ఊడిపడి అసలు బ్రతికే లేకుండా పోతుందేమో అని భయపడుతున్నారు. అనునిత్యం గూడూరు బస్టాండ్ కి వందల సంఖ్యలో బస్సులు, వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తూ ఉంటారు. బస్టాండ్లో పెచ్చులూడి ఎక్కడ నెత్తిన పడుతుందో ఏ క్షణం ఏం జరుగుతుందో అర్థం కాని అయోమయ స్థితిలో గూడూరు పరిసర ప్రాంత ప్రజలు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గూడూరు బస్టాండ్ బాగు చేస్తారో..లేదా గాలికి వదిలేస్తారో వేచి చూద్దాం...

# కోటకాడపల్లి పంచాయతీలో ఫీవర్ సర్వే

### -ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఏ.ఎన్.ఎమ్ లావణ్య

ప్రజాభూమి ప్రతినిధి – యర్రావారిపాలెం





యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాలతో ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు ఏ.ఎన్.ఎమ్ లావణ్య తెలిపారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చూచించారు. కాచిన నీటినే తాగాలని తెలిపారు. పంచాయతీలో అన్ని గ్రామాలు తిరుగి ప్రజలకు జాగ్రత్తలు తెలియజేసారు. అనారోగ్యంతో ఉన్న వారికి మందులు పంపిణి చేసారు. తమ పరిధిలో వైద్యం చేయగలిగే వరకు సచివాలయం దగ్గర వైద్యం అందిస్తామని పంచాయతీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమం సచివాలయ పరిధిలో ఉన్న ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### -స్విమ్స్ డైరెక్టర్ కు కార్మికులు సామూహిక వినతి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి హెల్త్



స్విమ్స్ కార్మికుల సమస్యలు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నది. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని పలుదపాలు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదు. నేడు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి స్విమ్స్ డైరెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వేణుగోపాల్, నగర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి.బుజ్జి, ఎన్.మాధవ్, ఆనంద్, ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్విమ్స్ ఆస్పత్రిలో 800 మంది కార్మికుల సమస్యలు మూడు సంవత్సరాలుగా కొనసాగుతుంటే యాజమాన్యం పరిష్కరించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. ఎస్మా ప్రయోగిస్తాం సమ్మెలో ఉన్న కార్మికులు విధుల్లోకి చేరకుంటే విధుల నుంచి బహిష్కరిస్తామని బెదిరింపులకు పూనుకున్నారు. బెదిరింపులు లెక్కచేయని కార్మికులు ఎమర్జెన్సీ మినహా మిగిలిన వార్డులన్నీ విధులు బహిష్కరించి బైఠాయించడం జరిగిందని అన్నారు. ఈ పోరాటం నగరం అంతా చర్చినియంసమైంది. ఏమైపోతుందో అన్న ఆందోళనలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో, ఏ.ఎస్పి జోక్యం చేసుకొని టీటీడీ స్విమ్స్ యాజమాన్యాలతో చర్చలు జరిపి మూడు మాసాల గడువు కావాలని ఈ మూడు మాసాలలో శానిటేషన్ పేరు తొలగించి కార్మికులకు జీతాలు పెంచుతామని సమ్మె కాలంలో కార్మికులు పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన గడువు మూడు మాసాలు దాటిపోయి మూడు వారాలు పూర్తయింది. అయినా అధికారులు ఎంత వరకు సమస్యను ముందుకు తీసుకుపోయి పరిష్కరించకుండా ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికైనా సమస్య పరిష్కారం కావాలని కార్మికులందరూ పెద్ద ఎత్తున సామూహిక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ధర్నా అనంతరం స్విమ్స్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్, టీటీడీ అకౌంటెంట్, కార్మికులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి ఈ సమస్య పై యస్కీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వాళ్లు రిపోర్టు టిటిడికి ఇచ్చారని ఈ సమస్య చివరి దశలో ఉంది అతి తొందరలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని శానిటేషన్ పదాన్ని తొలగించి కార్మికులకు న్యాయం చేస్తామని సమ్మె కాలం డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి.రవి, అధ్యక్షులు వి.సూరి, కోశాధికారి మారి.ముత్తు, నాయకులు గోపి, రత్న వేలు, జనార్ధన్, కోటయ్య, జయమ్మ, కుమారి, ఎం.సుబ్బు యాదవ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 12

**శుక్రవారం , 24 అక్టోబర్, 2025**

## మహిళలకు రక్షణ కల్పించలేని టీడీపీ కూటమి ప్రభుత్వం గద్దె దిగాలి

**ఈవీఎం ఎమ్మెల్యే చేతకాని తనం వల్ల రాజమండ్రిలో మహిళలపై అత్యాచారాలు మాజీ ఎంపీ మార్గాని భరత్**

**జాంపేట బాలికల వసతి గృహం వద్ద జోరు వర్షంలో భరత్ ఆధ్వర్యంలో ధర్నా**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కూటమి ప్రభుత్వ అసమర్థ అరాచక పాలనలో రాష్ట్రంలో నిత్యం మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని మాజీ ఎంపీ,రాజమండ్రి సిటీ వైసీపీ అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ మండిపడ్డారు.మహిళలకు రక్షణ కల్పించలేని టీడీపీ కూటమి ప్రభుత్వం తక్షణం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాజమండ్రి గణేష్ చౌక్ బాలికల వసతి గృహంలోని విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి నిరసన వ్యక్తం చేస్తూ గురువారం వసతి గృహం వద్ద భరత్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.జోరున వర్షం కురుస్తున్నా వైసీపీ శ్రేణులు ధర్నా చేసి టీడీపీ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మార్గాని భరత్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం హయాంలో రోజూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని,తెలియకుండా ఇంకా ఎన్నో జరుగుతున్నాయని ఆరోపించారు.24 గంటలూ మద్యం విక్రయించి తాగించడం వల్ల మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆయన వ్యాఖ్యానించారు.రాజమండ్రి సిటీలో ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతకానితనం వల్ల నియోజకవర్గంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆయన ఆరోపించారు.ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడే ఒక మహిళను ప్రేమ పేరుతో నమ్మించి మోసగించి గర్భవతిని చేసి తర్వాత గర్భంలో పిండాన్ని చిదిమేశారని మార్గాని భరత్ మండిపడ్డారు.ఇప్పుడు బాలికల వసతి గృహంలోని విద్యార్థినిని దీపావళి రోజు బయటకు తీసుకువెళ్ళి అత్యాచారం చేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ వసతి గృహంలోని బాలికలకు రక్షణ లేదని ఇదంతా ఈవీఎం ఎమ్మెల్యే చేతకాని తనం వల్లనే జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ధర్నాకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా వైసీపీ శ్రేణులు తమ ఆందోళన కొనసాగించాయి

**ప్రభుత్వ ఉద్యోగులు సమాజ సేవలో ఎంతో కొంత కాలం గడిపి**

## వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయం ఎమ్మెల్సీ రాజశేఖర్



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రోటరీ చేయూత భవన్ లో దీపావళి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేశారు. తొలుత దీపావళి సామాన్లు మరియు కొత్త బట్టలను విద్యార్థులకు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహించుకుంటూ సమాజ సేవ చేస్తున్న అందరికీ అభినందనలు అని అన్నారు. విరామ సమయంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్య వైద్య క్రీడా వ్యవసాయ ఉపాధి వంటి అనేక రంగాలలో చేయూత సభ్యులు అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నిస్వార్థంగా చేయూత సభ్యులు తమ వంతు సహాయ సహకారాలను సమాజానికి అందిస్తున్నారని అన్నారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ దీపావళి సందర్భంగా ప్రత్యేక పిండి వంటలను రుచికరమైన భోజనాన్ని భార్గవి తయారు చేయించగా ఆ పదార్థాలను విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్సీ రాజశేఖర్ వడ్డించడం జరిగింది. వ్యవస్థాపకులు డాక్టర్ ఎం రవి కుమార్ అంకితభావాన్ని ప్రశంసిస్తూ ఉద్యోగులందరినీ సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడమే కాక కుటుంబంలో జరిగే వివిధ పండుగ కార్యక్రమాలను చేయూత భావనలో నిర్వహించుకుంటూ విద్యార్థులకు తామంతా అండగా ఉన్నామన్న భావన కల్పించడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డా. రవి కుమార్, కార్యదర్శి అలీమ్ ,కాకినాడ జిల్లా అధ్యక్షురాలు సురభి శారద, మహిళా విభాగ చైర్మన్ అంగడ లక్ష్మి, ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి ,సహాధ్యక్షులు భాష, సుబ్బారావు ,శాంతి, సత్య కీర్తి, వాణి ,అంబటి కిషోర్ ,మాధవ్, సత్య ,బాలు, జగదీష్ ,వెంకట్, వెంకన్న, సత్తిబాబు, గణేష్ ,భార్గవ్ జిలాని,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

**మహిళలపై జరుగుతున్న నేరాలు ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై అవగాహన.**

**గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై బాల బాలికలకి అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు.గురువారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై లక్ష్మీకాంతం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో పరిచయాలు,ఆన్లైన్ వేధింపులు,ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక,శారీరక,మానసికంగా ఇబ్బందులు,మహిళలపై జరుగుతున్న నేరాలు,ఈవ్ టీజింగ్ మరియు పలు చట్టాలపై కూడా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థినీ విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి తమ తల్లిదండ్రులు మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు.ఫోక్సో కేసు, ఈవ్ టీజింగ్,రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పిల్లల భద్రతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుమరింత శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ బాలికల వసతి గృహ బాలిక పై జరిగిన అత్యాచారం ఘటన పై ఏ ఎస్ డబ్ల్యూ ఓ ను సస్పెండ్ చేయాలి

**గురుకుల పాఠశాలల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.....**

**కలెక్టరేట్ ముందు సీపీఐ - మహిళ సమాఖ్య ధర్నా -సంక్షేమ హాస్టళ్ల బాలికలకు పటిష్ట భద్రత కల్పించాలి సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

సంక్షేమ హాస్టల్ లో విద్యనభ్యసిస్తున్న బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని, కిడ్నాప్ కేసు కూడా పెట్టాలని విద్యార్థినులకు భద్రత కల్పించాలని కోరుతూ సీపీఐ ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ నగరంలో సంక్షేమ హాస్టల్ బాలికపై అత్యాచారం చేసిన ఘటన చాలా సిగ్గు చేటు అని ఆయన అన్నారు సంక్షేమ హాస్టల్ లో బాలికలకు రక్షణ కొరవడిందని అన్నారు. బాలిక ఫిర్యాదు చేసేంతవరకు హాస్టల్ హెచ్ డబ్ల్యు ఓ, ఏ ఎస్ డబ్ల్యూ ఓ కనీస విచారణ చేపట్టకపోవడం దారుణం అన్నారు.ఘటన పరిశీలిస్తే అనేక అనుమానలు కలుగుతున్నాయని కాబట్టి ఘటన పై సమగ్ర విచారణ జరపాలని, డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంక్షేమ హాస్టల్ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్ పై అధికారాల నిఘా కొరవడిందని ఆవేదన వ్యక్తం రాజమండ్రి ఏ ఎస్ డబ్ల్యూ ఓ స్థానికంగా వుండరని సోమవారం ఏ ఎస్ డబ్ల్యూ ఓ ను సస్పెండ్ చేయాలని మరొక సారి ధర్నా పెడతామని మా పోరాటం ఆగదని అన్నారు.మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి లావణ్య మాట్లాడుతూ ప్రతి మహిళా సంక్షేమ హాస్టల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అయాన డిమాండ్ చేశారు ఈ ఘటనలో హెచ్ డబ్ల్యు ఓ , ఎస్ డబ్ల్యూ ఓ నిర్లక్ష్యం కనపడుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సీపీ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, ఏఐటీయూసీ నాయకులు రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, జట్ల లేబర్ యూనియన్ కార్యదర్శి సప్ప రమణ, ఎ ఎస్ డబ్ల్యు ఓ జిల్లా కార్యదర్శి పి త్రిమూర్తులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యురాలు సేపని రమణమ్మ, టీ నాగేశ్వరావు, ఎస్ నాగమణి జట్ల సంఘం అధికార బాడీ నల్ల రామారావు, పి దేముడు బాబు, రెడ్డి వెంకటరావు బాలకృష్ణ ప్రజానాట్యమండలి ఉమ, మున్సిపల్ నాయకులు డి దుర్గమ్మ, కాకి శారద, పోలమ్మ, గురి తదితరులు పాల్గొన్నారు

## ఏ మల్లాపురం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆటస్థలం అభివృద్ధికి లక్ష రూపాయల సొంత నిధులు ఇచ్చిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి రౌతులపూడి

రౌతులపూడి మండలం ఏ. మల్లవరం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఆట స్థలం లేకపోవడంతో క్రీడా కార్యక్రమాలకు దూరమవుతున్నారనే విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా వెంటనే స్పందించారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంత ముఖ్యమో గుర్తించి, తన సొంత నిధుల నుండి లక్ష రూపాయల విరాళాన్ని గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం అందజేశారు.ఈ నిధులతో ఆట స్థలాన్ని అభివృద్ధి చేసి, విద్యార్థులు ఆడుకునేందుకు మరియు శిక్షణ పొందేందుకు అనుకూలమైన వాతావరణం సృష్టించాలని ఎమ్మెల్యే పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. స్థలాన్ని అందంగా తీర్చిదిద్ది చిన్నారులు సంతోషంగా ఆడుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠ్య విద్యతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరం. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయి. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా మరియు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తాను” అని అన్నారు.ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు, క్రీడా పరికరాలు, సాంకేతిక సదుపాయాల పెంపు పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సత్య ప్రభ సహకారం మరువలేనిది అంటూ విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు విశ్వ విద్యాలయం ఉప కులపతిగా ఆచార్య ముని రత్నం నాయుడు బాధ్యతలు స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





తెలుగు భాషా పరిరక్షణకు అంకితభావంతో కృషి స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకితమవుతున్నానని ఉప కులపతి డి. మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా ఆచార్య డి. మునిరత్నం నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆచార్య డి. మునిరత్నం నాయుడు మాట్లాడుతూ,తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని, ఈ సందర్భంగా తనకు ఎంతో ప్రేరణనిచ్చిన స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు పునరంకితమవ్వడం తమ అదృష్టమని పేర్కొన్నారు.ఈ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ గారి మానస పుత్రిక అని, ఆయన కలలలోని తెలుగు తల్లి గౌరవం పెంచే ఆవిష్కరణలలో ఒకటని గుర్తుచేశారు. తమిళనాడులో తమిళ విశ్వవిద్యాలయం స్థాపనకు స్ఫూర్తిగా, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మొదట మహిళా విశ్వవిద్యాలయం, అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సమానాభివృద్ధి దృష్ట్యా రాజమహేంద్రవరం, శ్రీశైలం, వరంగల్, హైదరాబాద్లలో విభిన్న పీఠాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.

**మాతృభాషలో విద్యా బోధనే ఎన్టీఆర్ ఆశయం గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, మాతృభాషలో విద్యా బోధన చేయాలనే దృఢమైన సంకల్పమే మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమైనప్పటికీ, విద్యా బోధన మాత్రం మాతృభాషలో జరగాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు.రాష్ట్ర విభజన వలన కొంతకాలం ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నా, ప్రస్తుతం వాటిని అధిగమించి తెలుగు విశ్వవిద్యాలయం పునర్వైభవం దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఆక్రమణలో ఉన్న భూములకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రారంభానికి ముందే బీటీ రోడ్డు పనులు చేయాలని భావించామని చెప్పారు. త్వరలో లైబ్రరీ అభివృద్ధి, ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారి అనుసంధానం, భవన మరమ్మత్తులు, పెయింటింగ్ వంటి పనులకు చర్యలు చేపడతామని వివరించారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, అవసరమైన గ్రాంట్ విడుదల చేయనున్నారని తెలిపారు. ఆ సందర్శనకు ముందు చేపట్టవలసిన పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విశ్వవిద్యాలయాధికారులను కోరారు.యూనివర్శిటీ అభివృద్ధి కోసం తన పరిధిలో రూ.30 లక్షల నిధులు సమీకరించినట్లు తెలిపారు.భూములను సర్వే చేయించి, హద్దులు గుర్తించి కాంపౌండ్ వాల్ నిర్మాణం, విజ్ఞాన కేంద్రంగా ప్రాంగణాన్ని మలచడం, ఆక్రమణల తొలగింపు, సిబ్బంది విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.తన పరిధిలోనే అదనంగా రూ.50 లక్షల నిధులు సమీకరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర విభజనలో తెలుగు విశ్వవిద్యాలయం నష్టపోయిన సంస్థల్లో ఒకటని గుర్తు చేశారు. ఇంగ్లీష్ భాష అనుసంధాన భాషగా ఉపయోగపడవచ్చునిగాని, ప్రధాన బోధనా భాష మాత్రం తెలుగు కావాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలు మాతృభాషలోనే బోధన వ్యవస్థలు అమలు చేస్తున్నాయని ఉదాహరణగా పేర్కొన్నారు. తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని సంకల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.ఈ సందర్భంలో పీఠాధిపతి శ్రీశైలం ప్రాంగణం డాక్టర్ ముసుగు శ్రీనివాస్ రావు, పారిస్ తెలుగుపై పరిశోధన చేసిన డేనియల్ నెజర్స్, ఓ. ఎస్. డి. డాక్టర్ వి. నిరీక్షణ బాబు, తెలుగు విశ్వ విద్యాలయం ప్రముఖ కవి డాక్టర్. బిక్కి కృష్ణ, ప్రముఖ కూచిపూడి గురువులు దుర్గాప్రసాద్ రావు, ప్రిన్సిపాల్ కూచిపూడి,డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం మురళి రత్నాల, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లలో జి. రాంబాబుకి మాస్టర్ స్ట్రాంగ్ మ్యాన్ ఆఫ్ ఇండియా 2025 కిరీటం



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

విజయవాడ దక్షిణ మధ్య రైల్వే లో రాజమండ్రి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న జి. రాంబాబు కర్ణాటక రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వహించిన ప్రతిష్టాత్మక జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్స్ (ఆర్ ఎ డబ్ల్యు ) 2025 లో 1వ స్థానాన్ని సాధించారని దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ ప్రకటించింది.74 బాడీ వెయిట్ కేటగిరీ (68.5 కిలోలు)లో పోటీ పడిన రాంబాబు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి, మాస్టర్ స్ట్రాంగ్ మ్యాన్ ఆఫ్ ఇండియా 2025 అనే ప్రతిష్టాత్మక బిరుదును పొందారు. ఆయన గెలిచిన లిఫ్ట్‌లలో – స్క్వాట్ (165 కిలోలు), బెంచ్ ప్రెస్ (100 కిలోలు), డెడ్‌లిఫ్ట్ (202.5 కిలోలు) మొత్తం 467.5 కిలోలు ఉన్నాయి.డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు పి ఇ ఎడ్విన్, శ్రీనివాస్ రావు కొండా, విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (జి) మరియు స్పోర్ట్స్ ఆఫీసర్ దినేష్ సీనియర్ అధికారులు రాంబాబుకు అభినందనలు తెలిపారు.

## ప్రజల ఆరోగ్యాలను పాడు చేసింది వైసీపీ ప్రభుత్వం...

**వైసీపీ ప్రభుత్వంలో జే బ్రాండ్ మద్యం పాలసీ...**

**డిజిటల్ చెల్లింపులేని వ్యాపారం చేసింది వైసిపి ప్రభుత్వం....**

**కాకినాడ పార్లమెంటు టి డి పి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా**





ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తోందని, నకిలీ మద్యాన్ని విక్రయిస్తే వారిని ఏ మాత్రం ఉపేక్షించేది లేదని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా స్పష్టం చేశారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశములో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక మద్యం విధానాన్ని తీసుకువచ్చి, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టేందుకు, నాణ్యతను తెలుసుకునేందుకు ప్రభుత్వం ‘ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్’ను రూపొందించిందని తెలిపారు.మద్యాన్ని కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి, తాము కొనుగోలు చేసేది నకిలీ మ???మా లేక నాణ్యమైనదా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చని శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు. ఈ యాప్ వినియోగంపై ప్రతి గ్రామంలోనూ ప్రజలకు విధిగా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.గత వైసీపీ ప్రభుత్వం ‘జే బ్రాండ్స్’ మద్యం పాలసీతో ఇష్టానుసారంగా నాసిరకం మద్యం అమ్మకాలు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, ఎక్కడా డిజిటల్ చెల్లింపులు చేయకుండా, కేవలం నగదు (క్యాష్) రూపంలో మాత్రమే అమ్మకాలు చేసి, ఆ సొమ్మంతా తమ జేబుల్లోకి వేసుకున్నారని విమర్శించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యం వివరాలన్నీ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ లో ఉంటాయని, మద్యం ఎక్కడ తయారైంది, ఎప్పుడు తయారైంది, ఏ కంపెనీకి చెందినది, ఎంత ధర వంటి అన్ని వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.తమ ప్రభుత్వం నకిలీ మద్యం తయారీ ఎక్కడా జరగకుండా, అలాంటి మద్యం అమ్మకాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని శ్రీనివాస్ బాబా వివరించారు. ఇ ఏ నాయుడు, పెంకే సత్యనారాయణ పాల్గొన్నారు

## వికాస ఆధ్వర్యంలో అక్టోబర్ 25 తేది న జాబ్ మేళా

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

వికాస ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని వికాస కార్యాలయం (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఎంపికైన వారికి నెలకు రూ.10,000 రూపాయలు నుండి రూ.30,000 రూపాయలు వరకు వేతనం, అదనంగా ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల నియమావళి ప్రకారం అందజేయబడతాయని తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జెరాక్స్ కాపీలు తీసుకొని తప్పనిసరిగా హాజరుకావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావు సూచించారు.మరిన్ని వివరాల కోసం 7660823903 లేదా %షుషు.జుఅఝుయిఅశీఎం.ఎశీఎ% వెబ్‌సైట్‌లో సంప్రదించ వచ్చని తెలిపారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677

## హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణకు తొలి అడుగులు

**ప్రారంభించిన మోడరన్ అధినేత లయన్ జి. వి. రావు**



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా గురువారం తొలి అడుగు వేసారు. ఈ సందర్భంగా పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రత్యూష విద్యాసంస్థల అధినేత మురళీని హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆహ్వానిస్తూ ఆయన కుటుంబ సభ్యులను జి. వి. రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రతిపాదన పట్ల ప్రత్యూష మురళి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచి సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు. అలాగే ప్రత్యూష మురళి ద్వారా 30 మంది సభ్యత్వం తీసుకొనడానికి కార్యచరణ రూపొందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా విస్తృతం చేసేలా ప్రణాళిక

## ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచోటే ఎంఆర్సి భవనం నిర్మించాలి

**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు డిమాండ్**



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

ఆత్రేయపురం - గురువారం ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్ జ్యోతి బసు ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయక ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా మండల వనరుల కేంద్రం లేక ఇబ్బంది పడుతున్న ఆత్రేయపురం మండలంలో ఇటీవల 53 లక్షల రూపాయలు నిధులతో నూతన మండల వనరుల కేంద్రం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, సదరు మండల వనరుల భవనమును మండల కేంద్రంలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాల సమీపాన, మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిరసన వ్యక్తం చేశారు.

## అను కంటి ఆసుపత్రిలో వెయ్యి కంటి ఆపరేషన్లు పూర్తి

**పలువురు ప్రముఖులు అభినందనలు**



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణంలో సూర్య మాక్స్ థియేటర్ వెనుక బ్యాంకు ఆఫ్ బరోడా వద్ద అను కంటి ఆసుపత్రి నందు ఇప్పటివరకూ వెయి ఆపరేషన్లు విజయవంతగా పూర్తి చేసి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. గురువిరం 8 కాటరక్ట్ (కంటిలో శుక్లం )ఆపరేషన్ లు డాక్టర్ గిరి అనుపమ చేసారు. దీంతో అను కంటి ఆసుపత్రి నందు మొదలు పెట్టి ననాటి నుండి నేటికి 1000 ఆపరేషన్లు పూర్తి చేసి100 శాతం విజయవంతం గా ఆపరేషన్స్ పూర్తి చేసి నట్లు సందర్భంగా డాక్టర్ ఆదినారాయణ , సూర్య గ్లోబల్ కార్డియాలాజిస్ట్ మునిసిపల్ కౌన్సిలర్ కొండేపూడి సూర్యకుమారి సురేష్ ప్రముఖ వ్యాపారవేత్త గుణ్ణం రామకృష్ణ ,హాస్పిటల్ స్టాఫ్ డాక్టర్ అనుపమ కు అభినందనలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ హాస్పిటల్ నందు ఎంతో మందికి రాబోయే రోజుల్లో పలు నేత్ర సమస్యతో ఇబ్బంది పడే వారికీ సేవ దృక్పధంతో సేవే నా వృత్తి దర్మంగా చేస్తానని అని డాక్టర్ అనుపమ ఈసందర్భంగా పేర్కొన్నారు.

### రూ.258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులకు

# మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**ఇరిగేషన్, డ్వామా అధికారులతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



**ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి**

ఏలూరు జిల్లాలో రూ.258 కోట్ల రూపాయలతో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్దరణ , పునర్నిమాణం(ఆర్.ఆర్.ఆర్) పనులకు సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్దరణ , పునర్నిమాణం (ఆర్.ఆర్.ఆర్) పనులు, భూగర్భ జలాల పెంపు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 1513మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా, వాటిలో మొదటి దశలో 175 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాల పనులు చేపట్టేందుకు రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. రెండవ దశలో రూ.258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులకు మరమ్మత్తులు, పునరుద్దరణ , పునర్నిమాణం (ఆర్.ఆర్. ఆర్) పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, వాటిని నిబంధనల మేరకు పరిశీలించి తుది ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, పునరుద్దరణ, పునర్నిమాణం పనుల ప్రతిపాదనలపై రూపొందించాల్సిన ప్రతిపాదనలపై ప్రతీ వారం లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అదేవిధంగా 200 చిన్న తరహా సాగు, త్రాగునీటి చెరువుల ఫిల్లింగ్ నకు సంబంధించి ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవ ప్రకాష్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధరావు,డ్వామా పీడీ సుబ్బారావు, భూగర్భ జల శాఖ డిడి పి . కోదండరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తరగతి గది విజ్ఞాన నిధికి మూలంగా ఉండాలి

**జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా**



**ప్రజభూమి ప్రతినిధి - కొత్తపేట**

రావులపాలెం - తరగతి గది విజ్ఞానాభ్యసనానికి మూలంగా ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం టీచ్ టూల్స్ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో డీఈవో సలీం బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో బాషా మాట్లాడుతూ టీచ్ టూల్ ద్వారా బోధనా పద్దతులను అధ్యయనం చేయవచ్చునన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనా పద్దతులను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీచింగ్ సామర్థ్యాలు ఎలా ఉన్నాయి? టీచర్‌కు, విద్యార్థికి మధ్య సంబంధాన్ని తెలుసుకునేందుకు టీచ్ టూల్ అబ్జర్వేషన్స్ ఉపయోగపడతాయన్నారు. ఏఎంవో పి.రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 451 మంది టీచ్ టూల్ అబ్జర్వర్స్‌కు త్వరలో మండల స్థాయిలో శిక్షణ పొందిన 44 మంది మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో కోనసీమ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 445 మంది అబ్జర్వర్స్ 6,481 అబ్జర్వేషన్స్ పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ జిల్లా కోఆర్డినేటర్ వివేక్, ఎస్ఆర్‌పీలు బి.శివగణేష్, అప్పారి శశికుమార్, ఎన్.సుధాకర్ బాబులు టీచ్ టూల్ అబ్జర్వేషన్స్‌పై మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణనిచ్చారు.

'పది' పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి:

పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాస్థాయిని పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా సెల్ఫ్ అసెస్మెంట్%-%1, 2 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన వెంట రామచంద్రపురం డీవైఈవో పి.రామలక్ష్మణ మూర్తి, ఎంఈవోలు ఆర్ఎన్‌వీ కుమార్, పి.శ్రీనివాసరాజు ఉన్నారు.

## వరద బాధితులకు ఏ ఎస్ డి ఎస్ సంస్థ నిత్యావసరాలు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం**

మండల పరిధిలోని రామవరం గ్రామంలో ఇటీవల వరదలు సంభవించి పంటలు నష్టపోయిన రైతులకు ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ అధినేత గాంధీబాబు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల కిట్లను గురువారం పంపిణీ చేశారు. దాదాపు 200 మంది గిరిజన రైతులకు వెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మీ మాట్లాడుతూ అకాలవర్షాల వల్ల పంటలు నష్టపోయిన గిరిజన రైతులకు నిత్యావసర సరుకుల అందించిన సంస్థ అధినేత పౌండర్ & డైరెక్టర్ వి గాంధీబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ, వి హరిబాబు, ములకనపల్లి క్లస్టర్ కో ఆర్డినేటర్ నేరుపటి రవి, రామవరం క్లస్టర్ కోఆర్డినేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు కన్నీరు తుడిచే ప్రభుత్వం ఎక్కడ చంద్రబాబు?.. బెల్ట్ షాపులేని ఊరు ఎక్కడ పవన్..? : ఒమ్మి రఘురామ్

**ప్రజాభూమి ప్రతినిధి - జగ్గంపేట**



ఎన్నికల ముందు మహిళ కన్నీరు తుడిచే ప్రభుత్వం తెస్తామన్న చంద్రబాబు వారి అనునాయులు నకిలీ మద్యం ఏరులై పారిస్తూ పేదల జీవితాలతో ఆడుకుంటూ రాష్ట్రంలో ఇప్పటికి సుమారు 421 మంది మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయేలా చేసి మహిళ పసుపు కుంకాలు తుడిచేసే ప్రభుత్వంగా పాలన సాగిస్తోంది అని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ నియోజకవర్గాల పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మద్యం గురించి ఎన్నో హామీలు గుప్పించారని ఇప్పుడు రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. పవన్ కళ్యాణ్ మహిళలతో మద్యానికి వ్యతిరేకంగా బలమైన కమిటీలు నిర్మిస్తానన్నారని,కానీ ఈరోజు మద్యానికి వ్యతిరేకంగా వారి భర్తల ప్రాణాలు కాపాడాలని, ఆర్థికంగా చితికిపోయి నలిగిపోతున్నామని మహిళలు రోడెక్కే పరిస్థితి వచ్చిందని అన్నారు. బెల్ట్ షాపులు తెరవడం అంటే గ్రామాలను నాశనము చేయడమే అన్న పవన్ ఇప్పుడు రాష్ట్రంలో 15000 బెల్ట్ షాపులు తెరిస్తే వేడుక చూస్తున్నారని అన్నారు. మండలానికి ఒక రీ హాబిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని,యువత వ్యసనాలు బారిన పడకుండా ఉండేందుకు విద్యలో పాఠ్యంశాలు చేరుస్తామన్నది ఏమైంది అన్నారు. జగ్గంపేట మండలంలో ప్రభుత్వం అనుమతి ఇచ్చిన మద్యం దుకాణాలు నాలుగు అయితే బెల్ట్ షాపులు సుమారు 65 పైనేనని అన్నారు. మద్యం రేట్లు కూడా బాటిల్ కు 10/-రూ, అదనంగా అమ్ముతున్నారని అన్నారు. మద్యం అమ్మకాలలో సుమారు 40% బెల్ట్ షాప్ ల ద్వారా జరిగుతుంది అన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు వేడుక చూస్తున్నారని అన్నారు. మహిళలు అన్నీ గమనిస్తున్నారని తగిన బుద్ధి చెపుతారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మద్యం మీద ఇచ్చిన హామీలు నిలువుకోవాలని డిమాండ్ చేసారు. తమపార్టీకార్యకర్తలను ఉద్దేసించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలనిమాట్లాడారు. జగ్గంపేట నియోజకవర్గంలో సమన్వయకర్త మాజీమంత్రివర్యులు ఆశీస్సులతో పలువురు పార్టీ పదవులు పొందారని వారందరికీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్ శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట పట్టణం నుండి జిల్లా యస్ టి సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించబడిన చెరుకూరి జయరాజ్ ని, జిల్లా సాంస్కృతిక విభాగ సెక్రెటరీ గా నియమించబడిన నీలపల్లి అప్పారావు ని, జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శిగా నియమించబడిన రెడ్డి భాను ప్రతాప్ ని రఘురామ్ సన్మానించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మీ పై నమ్మకంతో పార్టీ ఈ పదవులు ఇచ్చిందని, దీనిని పదవి గా కాకుండా బాధ్యతగా తీసుకొని పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లోను, 2029 ఎన్నికల లోను పార్టీ గెలుపుకు కృషిచేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలపర్తి వీరబాబు, మల్లువలస శ్రీహరి, దత్తి శ్రీనివాసు, కొల్లు ఏసు, బత్తిన శ్రీను, మట్టాడి రవి కుమార్, కొత్తపల్లి మల్లన్న, కొల్లు రాంబాబు,గొంతి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరాజు సొసైటీకి సేవలు మరువలేం

- సొసైటీ చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు
- ఘనంగా పెనుమళ్ళ సొసైటీ సిఇఒ పదవి విరమణ



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

పెనుమళ్ళ సొసైటీ సీఈఓ గా అప్పలరాజు సొసైటీకి చేసిన ఎనలేని సేవలుకు రైతులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు మన్ననలు పొందారని పెనుమళ్ళ సొసైటీ చైర్పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం కాజులూరు మండలం పెనుమళ్ళలో పెనుమళ్ళ ప్రాథమిక సహకార సంఘం సీఈఓగా సుదీర్ఘ కాలం పనిచేసిన గుమ్మడి అప్పలరాజు పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమం వందలాది మంది నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్ పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పలరాజు తన వృత్తి పట్ల బాధ్యతగా గత 1993 నుండి 2024 వరకూ సొసైటీకి 31 సంవత్సరాల పాటు సూదీర్గ సేవలంచారని గుర్తుచేసారు. విదినిర్వాహణలో అప్పలరాజు రైతులకు సకాలంలో ఋణాలు మంజూరు చేయడంతోపాటు , ఇన్స్యూరెన్స్ వంటి కార్యక్రమాలు సకాలంలో నిబద్దతతో చేసి ఆయన రైతులకు సేవలు అందించాని , సొసైటీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి సేవలను ఈసందర్భంగా కొనియాడారు. అలాగే సేవా దృక్పథంతో తనవంతుగా పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం, బుక్స్,పెన్నులు,వంటి సేసిన సహాయాలు ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈసంర్భంగా అప్పలరాజుని శాలువాలతో కప్పి పూలమాలలు వేసి పుష్పగుచ్ఛం సీల్డ్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సొసైటీ పర్సన్స్ కోన సుబ్రహ్మణ్యం, భోక్కా అప్పన్న,సొసైటీ మాజీ అధ్యక్షులు బాలకృష్ణంరాజు , సలాది సత్యనారాయణ, సిరిపురం డిసి అధ్యక్షులు వేపకాయల నారాయణ రావు,వనుం వీరబ్రహ్మం , గొల్లపాలెం డిసిసిబి బ్యాంకు పరిధిలో గల సొసైటీ సిఇఒ లు , బ్యాంకు సిబ్బంది,అంద్రంగి,పెనుమళ్ళ,అయిత పూడి,తనుమళ్ళ గ్రామాల రైతులు, తదితర గ్రామాల్లో ప్రజలు భారీఎత్తున తరలివచ్చి పాల్గోన్నారు .





## గోదావరి నదికి నిత్య కార్తీక దీపం



**ప్రజా భూమి ప్రతినిధి - తాళ్లపూడి**

మండల కేంద్ర మైన తాళ్లపూడి పుష్కర ఘాట్ లో గోదావరి నది తీరంలో కార్తీకమాసం సందర్భన్గా నిత్యం వెలిగేలా కార్తిక నందాదీపం ఏర్పాటు చేశారు. గౌతమేశ్వర స్వామి, సత్యనారాయణ స్వామి ఆలయాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ గణపతి యువజన సంఘం సహకారంతో గోదారమ్మకు కార్తిక నందాదీపం ఏర్పాటు చేసారు. ఆధ్యాత్మిక పురాణ ఉపన్యాసకులు పరస రాధాకృష్ణ కార్తికదీపం ప్రాధాన్యతను విని గోదారమ్మకు కార్తిక దీపాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అప్పుడప్పుడు నూనెని పోస్తూ వత్తిని సరిచేస్తూ నెలరోజులూ దీపం వెలిగేలా భక్తులు సహకరించాలని కవల శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. గోదావరి గాలిని తట్టుకుని నిరంతరం వెలిగేలా అద్దాల పెట్టెలో దీపాన్ని ఏర్పాటు చేసారు.కార్తిక నందాదీపం ప్రారంభ కార్యక్రమంలో పరస రాధాకృష్ణ, వెలుగుల అన్నవరం, డి.వి.వి సత్యనారాయణ దంపతులు, కిల్లాని అప్పారావు, సింగం శివరామకృష్ణ నందమూరి రాజు తదితరులు పాల్గొన్నారు. కార్తిక దీపానికి పూజలు జరిపి ప్రదక్షిణలు చేసారు .

## తాడిపూడి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ప్రజా భూమి ప్రతినిధి - తాళ్లపూడి**

మండలంలోని తాడిపూడి గ్రామంలో విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు నామా కొండబాబు ఆధ్వర్యంలో సాయి స్ఫూర్తి హాస్పిటల్ (తాళ్లపూడి), అగర్వాల్ ఆసుపత్రి (రాజమండ్రి), రమా డెంటల్ హాస్పిటల్(రాజమండ్రి) సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యభద్రత కోసం ఆధునిక సౌకర్యాలతో మెగా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగం అన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబును ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం అదే గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ. 13.50 లక్షల వ్యాయంతో మంజూరైన సీసీ డ్రైన్స్ కి శంకుస్థాపన చేసిన చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య, సొసైటీ చైర్ పర్సన్ నామ వెంకట సుబ్బారావు (కొండబాబు), సెక్రెటరీ బొర్రా రామచంద్రం, ఏఎంసీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ తానేటి నవీన, టిడిపి నాయకులు సిద్ధన రాధాకృష్ణ, తిరుమలశెట్టి సత్యనారాయణ, నామ నరేంద్ర కుమార్, జనసేన నాయకులు చెవ్వూరు బంగారాజు, చెవ్వూరి రాము, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.గన్నవరం నియోజకవర్గం


# టిడిపిలో ముదురుతున్న ముసలం

- ఇన్చార్జి నియామకంలో కాలయాపన చేస్తున్న అధిష్టానం
- స్థానిక ఎస్సీలకే ఇన్చార్జి ఇవ్వాలంటున్న పార్టీ కేడర్
- పరిశీలనలో ఆ ముగ్గురు పేర్లు










ప్రజా భూమి ప్రతినిధి-అయినవిల్లి

డాక్టర్ బి ఆర్ కోనసీమ జిల్లా ఈ ప్రాంతం అందమైన ప్రకృతికి నిలయం. కోనసీమను మరో కేరళగా పిలుస్తారు. కోనసీమ నదీపాయల మధ్య ఉంది. కోనసీమలో నదీ సంగమ ప్రదేశాలు, బోటు షికారులు, అద్భుతమైన దేవాలయాలు వెరసి కోనసీమ అందాలు అదరహో అనిపిస్తాయి. రాజమహేంద్రవరం వరకు ఒకే పాయగా ఉండే గోదావరి అనంతరం వృద్ధ గోదావరి, వశిష్ట గోదావరి పాయలుగా చీలుపోయింది. వృద్ధ గోదావరి గౌతమి, నీలరేవుగా...వశిష్ట గోదావరి వశిష్ట, వైనతేయగా చీలిపోయింది. ఈ పాయలు మధ్య గోదావరి పరివాహక ప్రదేశాన్ని కోనసీమ ప్రాంతంగా పిలుస్తారు.అటువంటి కోనసీమలో తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న పి.గన్నవరం నియోజకవర్గంలో ఇన్చార్ కోసం ఎందుకు రగడ జరుగుతోంది.కేడర్ ఫుల్ నాయకులు నిల్ అన్నట్లుగా నియోజకవర్గం తయారవడానికి కారణం ఏమిటి? పి గన్నవరం నియోజకవర్గంలో తెలుగుతమ్ముళ్ల బాధ ఏంటి? టిడిపి కేడర్ ను అధిష్టానం పట్టించుకోకుండా ఇరువురు కమిటీతో ఎందుకు సరిపెడుతోంది?గెలుపించుకున్న జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అక్కున చేర్చుకుందాం అనుకున్నా తెలుగు తమ్ముళ్లు ఆయనతో అంటీముట్టనట్లుగానే ఎందుకు ఉంటున్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ నియోజకవర్గం పై దృష్టి పెట్టడం లేదా? పి.గన్నవరం టిడిపి లో జరుగుతున్న ఆ రాజకీయం ఏమిటి? ప్రజా భూమి అందిస్తున్న ప్రత్యేక కథనం.

పి. గన్నవరంలో టిడిపికి కేడర్ ఫుల్ గా ఉన్నప్పటికీ వారిని నడిపించే నాయకుడు మాత్రం కరువయ్యారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో పి. గన్నవరం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంగా ఏర్పడింది. అక్కడ మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థి పాముల రాజేశ్వరి దేవి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత టిడిపి అభ్యర్థి పులపర్తి నారాయణమూర్తి గెలుపొందారు.2014లో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన నారాయణమూర్తి 2019లో పార్టీ టిక్కెట్ ఇవ్వలేదని టిడిపినీ వీడి వెల్లిపోయారు.ఆయన వైసీపీలో చేరాలని అనుకున్నా తరువాత బిజేపీ పంచన చేరారు.తదనంతరం ఆయన మరణించారు.ఆ సమయంలో నేలపూడి స్టాలిన్ బాబును టిడిపి అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించింది.అయితే ఆ ఎన్నికల్లో స్టాలిన్ బాబు ఘోరంగా ఓడిపోగా వైసీపీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు గెలుపొందరు. ఈ నేపథ్యంలో స్టాలిన్ బాబు టిడిపికి రాజీనామా చేశారు. ఎన్నికల్లో పార్టీ ఫండ్ ఖర్చులపై ఆరోపణలు రావడంతో ఆయన మనస్థాపంతో టిడిపికి గుడ్ బై చెప్పేసారు.పి గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలైన అయినవిల్లి, అంబాజీపేట, పి గన్నవరం, మామిడికుదురు మండలాల్లో నదీ పరివాహక ప్రాంతంలో ఉండడంతో ఇక్కడ వరదలు వచ్చినప్పుడు లంకవాసులు బతుకు జీవుడా అంటూ జీవన గడుపుతుంటారు. అలాంటి సెగ్మెంట్లో పార్టీ కేడర్ ను కాపాడుకోవడంపై టిడిపి అధిష్టానం దృష్టి పెట్టడం లేదన్న అభిప్రాయం ఉంది. 2019 నుంచి ఇప్పటివరకు టిడిపి ఇన్చార్జిని నియమించకుండా కమిటీలను వేసి అగ్రవర్ణ నేతలతో తమపై పెత్తనం చేస్తున్నారని, ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ఆ నాయకుల పెత్తనం ఏంటని ఎస్సీ తెలుగు తమ్ముళ్లు మండిపడుతున్నారు. నాయకత్వ లోపంతో టిడిపిలో ఇప్పటికే చీలికలు ఏర్పడి క్యాడర్ తలో దిక్కుకు చెదిరిపోతున్నారన్న పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో బయట వారి నాయకత్వంలో పనిచేయలేమని, బలమైన ఎస్సీ స్థానిక అభ్యర్థిని ఇన్చార్జిగా నియమించాలంటూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తమ గోడు పట్టించుకున్న నాథుడే కురువయ్యారని తెలుగు తమ్ముళ్లు వాపోతున్నారు. 2024 ఎన్నికల సమయంలో టిడిపి అభ్యర్థిగా మహాసేన రాజేష్ ను అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించింది. అయితే సోషల్ మీడియాలో వివిధ వర్గాల మనోభావాలు దెబ్బతినేలా పెట్టిన పోస్టులతో మహాసేన రాజేష్ పై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రాజేష్ అభ్యర్థిత్వం పై పి.గన్నవరంలో తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం అవడంతో టిడిపి ఆ సీటు వదులుకొని చివరి నిమిషంలో జనసేనకు కేటాయించింది. పి గన్నవరంలో జనసేన నుండి పోటీ చేసిన గిడ్డి సత్యనారాయణ అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఆయన విజయానికి టిడిపి శ్రేణులు ఎంతో కృషి చేశారు. అయితే అప్పటివరకు ఒక రకంగా నడిచిన టిడిపి రాజకీయాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో టిడిపి క్యాడర్ కు కొత్త కష్టాలు మొదలయ్యాయట. పి గన్నవరం నియోజకవర్గంలో టిడిపి కార్యక్రమాలు నిర్వహించే నాయకుడు లేక, ఇంచార్జ్ లేక బయట నాయకుల పెత్తనాలు ఎక్కువ అవ్వడంతో జనసేన ఎమ్మెల్యే దగ్గర వారి బాధలు చెప్పుకోలేక తెలుగు తమ్ముళ్లు సతమతమవుతున్నారట. టిడిపి ఇన్చార్జ్ నియామక విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వెంటనే ప్రకటన చేస్తామన్న టిడిపి నాయకులు గ్రూపులుగా ఏర్పడి వారి మనుగడ కోసం పాకులాడుతున్నారు తప్పా తమ గోడు పట్టించుకునే వారే కరువయ్యారని తెలుగు తమ్ముళ్లు గోడు వెళ్లదీసుకుంటున్నారు. గ్రామాల్లో నియమించిన బూత్ కమిటీల నాయకులు గ్రూపులుగా ఏర్పడి తమ మనుగడ కోసం పార్టీ కేడర్ ను చీల్చుతున్నారట. వేరే నియోజకవర్గంలోని నాయకులు ఇక్కడ పెత్తనం చేస్తుండడం పి.గన్నవరం నియోజవర్గంలోని టిడిపి శ్రేణులకు మింగుడు పడటం లేదట. నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఐదారుగురు ఆశావాహులున్నా అధిష్టానం వారిని కూడా పట్టించుకోవడంలేదని, ఆ క్రమంలో బయట నేతలు ఏమి చెబితే అదే నడుస్తుందని, వారిదే ఇష్టారాజ్యంగా తయారయిందని పి. గన్నవరం టిడిపి కేడర్ ఆరోపిస్తోంది. ఇది ఇలా ఉంటే పి గన్నవరం మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, మహాసేన రాజేష్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,పి.గన్నవరం నియోజకవర్గ కో - కన్వీనర్ మోకా ఆనంద్ సాగర్ ఈ ఇరువురిలో ఎవరో ఒకరిని పి గన్నవరం టిడిపి ఇన్చార్జిగా పార్టీ అధిష్టానం నియమించే అవకాశాలు ఉన్నట్లు నియోజకవర్గంలో జోరుగా ప్రసారాలు సాగుతున్నాయి. ఇన్చార్చ్ ను ఎంపిక చేయడానికి మాత్రం టిడిపి అధిష్టానం చొరవ తీసుకోవడం లేదు.ఇన్చార్జి నియమకాన్ని లేటు చేస్తే నేతల మధ్య విభేదాలు ఇంకా రచ్చకెక్కుతాయని టీడీపీ కేడర్ ఆందోళన చెందుతుంది. పి గన్నవరం నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం కోసం అదిష్టానం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అందర్నీ కలుపుకుని పోయే స్థానిక నాయకుడిని ఇన్చార్జి గా నియమించాలని, లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో టిడిపి భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని కార్యకర్తలే చెబుతున్నారు.

## ఆయన మరణం పార్టీకి తీరని లోటు

**-దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

ప్రజాభూమి ప్రతినిధి- దెందులూరు



మద్దుల సన్యాసిరావు మరణం పార్టీకి తీరని లోటు అని ,వారు వారి కుటుంబం తెలుగుదేశం పార్టీకి విశేష సేవలను అందించారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం మం డలంలోని ఉంగ్రాజవరం గ్రామంలో సన్యాసిరావు పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే ప్రభాకర్ సందర్శించి పుష్పాంజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముద్దుల సన్యాసిరావు కుటుంబం ఆనాడు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీతోనే ఉంటూ గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వారి కుటుంబం చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నిరంతరం పార్టీ కోసం పరితపించే కుటుంబంలోని వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. బొడ్డేటి మోహన్, బాయి రాంప్రసాద్, సున్నా రాంబాబు, తలారి ధన్య కుమార్, గరక సుధాకర్, ఎన్నింటి పండు, కాళ్ళ చింటూ వారి వెంట ఉన్నారు.



## ఆచంట ఎంపిడిఓకు అవార్డు

ప్రజాభూమి ప్రతినిధి-ఆచంట

సూపర్ జి ఎస్ టి క్యాంపెయిన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఆచంట ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ కు ప్రభుత్వం ప్రత్యేక ప్రశంస అవార్డ్ ప్రకటించింది.నెల రోజుల పాటు మండల జి ఎస్ టి ఛాంపియన్ గా ఈ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించి అన్ని రిపోర్టులు సకాలంలో యాప్ లో నమోదు చేయడం పై ఈ అవార్డును అందించారు.ఈ అవార్డ్ ను ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణ ఎంపిడిఓ కు గురువారం ఆచంట లో నిర్వహించిన కార్యక్రమం లో అందచేసి అభినందించారు.

# ఎక్సైజ్ సురక్ష యాప్‌పై వినియోగదారులకు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు



కల్తీ మద్యానికి పర్మనెంట్ కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి - కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం విధానంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపడుతున్న ఎక్సైజ్ శాఖ - ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా కల్తీ మద్యం చెక్ పెట్టేలా ప్రభుత్వం చర్యలు - యాప్ ద్వారా మద్యం వినియోగదారులకు అరచేతిలోనే సమాచారం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.పెదపాడు మండలం పెదపాడు గ్రామంలోని మద్యం దుకాణం వద్ద కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పై గురువారం మద్యం వినియోగదారులకు అవగాహన కల్పించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్ లోనే కల్తీ మద్యం ఫార్ములా తమ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీహెచ్డీ చేశాడన్నారు.నకిలీ మద్యం విషయంలో ఏనుగుల మేతకు చీమల మేతకు ముడిపెట్టాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారు.గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి రూ.3500కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశ్యంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములా ను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారు.గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్ గుప్పిట్లో పెట్టుకొని జే బ్రాండ్లు మాత్రమే తయారు చేశారు. దీని ద్వారా రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కొల్పోయారు..30లక్షల మంది అనారోగ్యం పాడినట్టు వెల్లడించారు.గత ఐదేళ్లు సరఫరా చేసి జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశారు.

ముడుపుల సొమ్ముతో మనీ లాండరింగ్ ద్వారా దుబాయ్ వంటి దేశాల్లో వ్యాపారాలు, భూములు కొనుగోలు చేసినట్లు ఫోరెన్సిక్ విశ్లేషణలో బయటపడిన వైసీపీ నేతల నేతలేని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. మద్యం కుంభకోణంలో డీకార్డ్ లాజిస్టిక్స్ ఖాతా నుంచి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ (ప్రాజెక్ట్స్ ఖాతాలోకి (ఎండీగా పెద్ది రెడ్డి స్వర్ణలత- మిథున్ రెడ్డి తల్లి) రూ.5కోట్లు జమైనట్లు సిట్ తేల్చిందన్నారు.ఏలూరులో ఒకరు చనిపోతే విచారణ చేయించాం. పోస్టుమార్టం చేయించాం. ఏదో కారణంతో చనిపోతే దాన్ని కూడా మద్యానికి లింక్ చేసి వైసీపీ సైకో బ్యాచ్ పైశాచిక ఆనందం పొందుతున్నారు. యాచకులు చనిపోయిన కూడా నకిలీ మద్యం కారణమని పోస్టులు పెడుతున్నారు.ఏలూరు సంఘటనలకు సంబంధించిన మద్యాన్ని (రాయల్ లేన్సర్ విస్కీ) ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ కు పంపగా కల్తీ మద్యం కాదని ల్యాబ్ నిర్ధారించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శాంపిళ్లను సేకరించి పరీక్షించడం జరుగుతున్నాయని ఎమ్మెల్యే ప్రభాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు రహిత నియోజకవర్గంగా ఏలూరును తీర్చిదిద్దుతాం

**-ఎమ్మెల్యే బడేటి చంటి**



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. ఇదేక్రమంలో ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా సుపరిపాలనను అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. గురువారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. అలాగే వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని, పరిష్కారాలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా తమకు పెన్షన్లు మంజూరు చేయాలని పలువురు కోరగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను మరికొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతానంటూ వారికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే బడేటి చంటి రానున్న రోజుల్లో సమస్యల రహిత నియోజకవర్గంగా ఏలూరును తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నానని స్పష్టం చేశారు. మరోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సైతం ప్రగతి దిశగా పరుగులు పెట్టిస్తున్నామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**-ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్**



ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు జిల్లా

నైరుతి బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏలూరు జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల పెదపాడు మండలం లో వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ నేడు పలు గ్రామాలను సందర్శించి రైతుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.చైర్‌పర్సన్ రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంట నష్టాల వివరాలు తెలుసుకున్నారు. వరి పంటలు విస్తృతంగా దెబ్బతిన్నట్లు రైతులు తెలిపిన సందర్భంగా ఆమె వారిని ఆదుకునేలా ప్రభుత్వ స్థాయిలో తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రైతు కష్టమే దేశ భవిష్యత్తు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు అండగా నిలబడటం ప్రభుత్వ ధర్మం. జిల్లా స్థాయిలో పంట నష్టాల అంచనాలు వేగంగా పూర్తిచేసి, తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం అన్నారు.

## గోదావరి బ్రిడ్జి పై నుండి దూకబోయిన మహిళను రక్షించిన పోలీస్

ప్రజాభూమిప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా చించినాడ గోదావరి బ్రిడ్జిపై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న మహిళను కాపాడిన పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు సిబ్బంది. దీనికి సంబంధించిన వివరాల్లో ఉన్నాయి.భీమవరం ప్రాంతానికి చెందిన ఒక మహిళ వీరవాసరంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. తనకున్న సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై, జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని, గురువారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఆమె చించినాడ బ్రిడ్జి వద్దకు చేరుకుని గోదావరి నదిలోకి దూకడానికి ప్రయత్నించారు. అదే సమయంలో, ఎన్ హెచ్ -216 పై హైవే పెట్రోలింగ్ విధులు నిర్వహి స్తున్న పోలీసు హెూంగార్డు పిల్లి శ్రీనివాస్ ఆ దృశ్యాన్ని గమనించి. ఆయన సమయస్ఫూర్తితో స్పందించి, ఆమె దగ్గరకు వెళ్లి, బ్రిడ్జిపై నుంచి దూకడానికి ప్రయత్నిస్తున్న ఆమెను చాకచక్యంగా అడ్డుకుని, రక్షించారు.అనంతరం, హెూంగార్డు శ్రీనివాస్ ఈ విషయాన్ని సదరు మహిళ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకునే వరకు ఆమెను అక్కడే ఉంచి, ధైర్యం చెప్పారు. అనంతరం, ఆమెను సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు చెప్పాడు.చాకచక్యంగా వ్యవహరించి, ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన హెూంగార్డు పిల్లి శ్రీనివాస్‌ను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## షెడ్యూల్ కులాల శాసనసభ కమిటీ సభ్యులుగా రోషన్ కుమార్

**అభినందనలు తెలిపిన రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లె శ్రీను**



ప్రజాభూమిప్రతినిధి-లింగపాలెం

షెడ్యూల్ కులాల శాసనసభా కమిటీ సభ్యులుగా ఎన్నికైన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత, చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ను రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటీపీకేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చింతలపూడి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను, లింగపాలెం మండలం కూటమి నాయకులు అభినందనలు తెలిపారు. రోషన్ కుమార్ సేవలు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించాలని వారు కోరారు.

## పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యంకు '1+1' గన్‌మెన్ల భద్రత కేటాయింపు



ప్రజభూమి ప్రతినిధి - కొత్తపేట

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం కి రాష్ట్ర ప్రభుత్వం '1o1' గన్‌మెన్ల భద్రతను కేటాయించింది. భద్రతా అవసరాలను పరిగణలోకి తీసుకుని, రాష్ట్ర హెూం శాఖ తక్షణమే ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇంటిలిజెన్స్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఇద్దరు పిఎస్‌ఓ లను కేటాయిస్తూ ఈ నెల 18 న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇద్దరు పిఎస్‌ఓ లు జి.బాలకృష్ణ, జె.వెంకట రమణలను సుబ్రహ్మణ్యం కి నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని సుబ్రహ్మణ్యం సేవల పట్ల ప్రభుత్వ గుర్తింపుగా అభివర్ణిస్తున్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడు, లోకేష్ ఆశీస్సులతో అత్యున్నత పదవి పొందాలని టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఆకాంక్షించారు.

## ప్రారంభమైన పాపికొండల పర్యాటకం



ప్రజాభూమి - వి.ఆర్.పురం

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రదేశాల్లో ఒకటైన పాపికొండల పర్యాటకం, గురువారం పోచవరం బోట్ పాయింట్ నుంచి పర్యాటకం ప్రారంభమైంది. గత జూన్ నెల 12వ తారీకున గోదావరి వరద ఎక్కువ అవటం కారణంగా ఆగిపోయిన పాపికొండల పర్యాటకం, గురువారం మూడు నెలల తర్వాత పునః ప్రారంభమైంది. ఇదిలా ఉండగా దేవిపట్నం నుంచి పాపికొండలు పర్యాటకం పది రోజుల క్రితమే ప్రారంభమవగా, ఇటు పోచవరం బోటు పాయింట్ నుంచి పర్యాటకం నేడు ప్రారంభమైంది. మొదటి రోజు పాపికొండల విహారయాత్రకు దాదాపు 98 మంది పర్యాటకులు రాగా వారిని పున్నమి, లక్ష్మణ రెండు బోట్లలో పర్యాటకానికి పర్యాటకులు వెళ్లి పాపికొండల అందాలను తిలకించి తరించారు. మూడు నెలల తరువాత పునః ప్రారంభం అయిన పర్యాటకానికి బోటు యజమానులు లాంఛనంగా కొబ్బరికాయలు కొట్టి, పూజలు చేసి ప్రారంభించారు.

## రాయవరం అగ్ని ప్రమాదంలో ప్రభుత్వం అరాకొరా సాయం

### మాజీ ఎంపీ చింతా అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెం గ్రామంలోని బాణ సంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలైన ఘటనలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ అన్నారు. ఇంటి పెద్దలను కోల్పోయి అనాథలుగా మారిన కుటుంబ సభ్యులకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన 15 లక్షలు కేవలం అరకొర సాయం మాత్రమేనని ఆమె చెబుతూ, ఒక్కొక్కరికి కోటి రూపాయల పరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అనురాధ డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా, ప్రభుత్వం బాణాసంచా తయారీ కేంద్రాల్లో, సంబంధిత గోదాముల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పూర్తిగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని చింతా అనురాధ పేర్కొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు

- నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతి
- జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి



ప్రజభూమి ప్రతినిధి - కొత్తపేట

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు. దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. రావులపాలెం జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. గోదావరి డెల్టా ఆధునీకరణ పనులకు నిధుల మంజూరుకు కృషి



చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయా అంశాల పట్ల సానుకూలంగా స్పందించినట్ల ఎమ్మెల్యే తెలిపారు.

## హీరో ప్రభాస్ పుట్టిన రోజు వేడుకకు హాజరైన ఎంపీ



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

అమలాపురం పట్టణం కొంకాపల్లిలోని క్షత్రియా కళ్యాణ మండపంలో టౌన్ వైడ్ ఫాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హీరో ప్రభాస్ పుట్టినరోజు వేడుకకు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, ముమిడి వరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు హాజరయ్యారు. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసిన ఆయన అభిమానులను అభినందించి సర్టిఫికేట్ లను అందజేశారు. అనంతరం కేక్ ను కట్ చేసిన ఎంపీ హరీష్ అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## కార్తీక మాసం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కార్తీక మాసం సందర్భంగా జిల్లాలోని ప్రముఖ ఆలయాలు, నదీ తీరాలు,కార్తీక వన భోజన ప్రదేశాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన సమీక్షా సమావేశంలో, జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కార్తీక సోమవారాలు, పౌర్ణమి రోజున ముఖ్యంగాశివాలయాలు నదీ స్నాన ఘట్టాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాల న్నారు.రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పార్కింగ్ స్థలాలను ముందే గుర్తించి, వాటి గురించి భక్తులకు తెలియ జేయాలని ఎస్పీ అన్నారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని షీ టీమ్స్ నిఘా పెంచాలన్నారు.వన భోజనాల ప్రాంతాల్లో, దీపారాధన చేసే చోట అగ్నిమాపక జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్పీ అన్నారు. కార్తీక మాసం ప్రజల మనోభావాలకు సంబంధించిన పవిత్ర మాసం. పోలీస్ అధికారులు భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులు తమ పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ తో పాటు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు ,

## డైరెక్టర్ పదవి చేపట్టిన మల్ల వెంకట మురళి



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

ఏపీ స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్ డైరెక్ట్‌గా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం గవంపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మల్ల వెంకట మురళి అమరావతిలో గురువారం ప్రమాణ స్వీకారం చేసి,పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు డైరెక్టర్ మురళి స్థానిక విలేకరులకు తెలిపారు. చైర్మన్గా సంజయ్ కృష్ణ రంగారావు, మరో నలుగురు డైరెక్టర్లు గా పదవి బాధ్యతలు చేపట్టినట్లు మురళి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్లపు లోకేష్, ఎల్లపు వెంకట సత్యనారాయణ, దాడి వీరబాబు, సూరిశెట్టి ఆదినారాయణ పాల్గొన్నారు.

# అనపర్తిలో ఇన్నాళ్లకు జన్మభూమి హాల్ట్ సాధించాం

- రామచంద్రపురం, మండపేట వాసులకూ ప్రయోజనం
- ఎంపీ పురందేశ్వరి కృషికి ధన్యవాదాలు
- రాయవరం ఘటనలో బాధితులకు పరిహారం మంజూరు
- మంత్రి సుభాష్ సమక్షంలో పరిహారం అందజేస్తాం
- ఆరోగ్యశ్రీ బకాయిలకు కారణం వైసిపి కాదా
- కరోనా సమయంలో బయటపడ్డ సత్తి సూర్యనారాయణ రెడ్డి నైజం
- ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు

ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం



అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ ఆపాలన్న చిరకాల వాంఛ నెరవేరిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. ఎంపీ పురందేశ్వరి కృషితో ఈ విజయాన్ని సాధించామని ఆయన చెప్పారు. ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ కు అలాగే ఈ ఫైలు కదలడానికి ఎప్పటికపుడు సహకరించిన తమ పార్టీకి చెందిన రైల్వే ఎంప్లాయిస్ నాయకుడు ఉన్నికృష్ణన్ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. క్వారీ ఏరియాలోని జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడారు. 1996-97లో తన తండ్రి మూలారెడ్డి ఎమ్మెల్యేగా ఉండగా గోదావరి ఎక్స్ ప్రెస్ అనపర్తిలో హాల్ట్ కోసం చేసిన ప్రయత్నం నెరవేరిందన్నారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనపుడు రత్నాచల్, జన్మభూమి ఎక్స్ ప్రెస్ లు హాల్ట్ కోసం చేసిన ప్రయత్నంలో రత్నాచల్ సాధించామని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆతరువాత వైసిపి హయాంలో జన్మభూమి సాధించేసినట్లు గొప్పలు చెప్పుకున్నారు తప్ప సాధించిందేమీ లేదని ఆయన అన్నారు. 2024ఎన్నికల సందర్భంగా ఎంపీ పురందేశ్వరి, తాను ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చామని, ఎంపీ కృషితో ఈ 15నెలల్లో సాధించగలిగామని ఆయన వివరించారు. హాల్ట్ ఎప్పటి నుంచి అనేది త్వరలోనే ప్రకటించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారని ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి చెప్పారు.జన్మభూమి ఎక్స్ ప్రెస్ అనపర్తిలో ఆగడం వలన అనపర్తి, పరిసర ప్రాంత వాసులకే కాకుండా రామచంద్ర పురం, మండపేట నియోజక వర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి చెప్పారు. ఫైనాన్స్ వ్యాపారం చేసేవాళ్ళు నిత్యం విజయవాడ, విశాఖపట్నం ప్రయాణాలు సాగిస్తుంటారని వారందరికీ జన్మభూమి హాల్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. అనపర్తి రైల్వే స్టేషన్ అమృత పథకంలో రూ 39కోట్లతో అభివృద్ధి చేస్తున్నారని, బిక్కవోలు స్టేషన్ కి అమృత ఫేజ్ 2లో ఆమోదం లభించిందని ఆయన చెప్పారు. అనపర్తి, కేశవరం ఫ్లై ఓవర్లు కూడా పూర్తి అవుతాయని ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి చెప్పారు. ఈవిధంగా తమ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ఎంపీ పురందేశ్వరి సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఇక రాయవరంలో బాణసంచా పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ 15లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి చెప్పారు. ఈ ఘటన ప్రమాదవశాత్తూ జరిగిందే తప్ప మానవ తప్పిదం వలన కాదని ప్రభుత్వం నియమించిన కమిటీలు విచారణ అనంతరం నివేదిక ఇవ్వడంతో కార్మిక శాఖ నుంచి పరిహారం మంజూరు చేశారని ఆయన వివరించారు. కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో శుక్రవారం పరిహారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సాంకేతికంగా కోనసీమ జిల్లా అయినప్పటికీ ప్రమాదంలో చనిపోయినవాళ్లు అనపర్తి నియోజకవర్గ పరిధిలో వాళ్ళని ఆయన తెలిపారు. పరిహారం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకు పోవడానికి వైసీపీ ప్రభుత్వ విధానాలు కాదా అని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి అన్నారు. సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిసి మాట్లాడతారో, తెలియక మాట్లాడతారో అర్థం కాదన్నారు. కరోనా సమయంలో వాళ్ళ కూడా తిరిగే విలేకరికి కరోనా సోకితే, రూ 5లక్షలు కడితేనే ఆసుపత్రిలో ప్రవేశం అని చెప్పిన విషయం సూర్యనారాయణ రెడ్డి మరిచి పోయారా అని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ బకాయిలే కాదు, రైతుల బకాయిలు, కాంట్రాక్టర్ల బకాయిలకు వైసీపీ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి అన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి



ప్రజభూమి ప్రతినిధి - కొత్తపేట

ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన అడపాల కోటమ్మ భర్త కొండయ్య (61) గురువారం ఉదయం రావులపాలెం బస్టాండ్ సమీపంలో తణుకు వైపు నుండి రావులపాలెం బస్టాండ్ లోపలకు వస్తున్న భీమవరం డిపోకు చెందిన ఏపీ 39 సిఎమ్ 1079 బస్సును డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా హారన్ కొట్టకుండా బస్ స్టాండ్ కి నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలిని ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడగా, అక్కడున్న స్థానికులు 108 వాహనం లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు మృతురాలి మనవడు ఉండవల్లి దుర్గాప్రసాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా రిపోర్టు పై రావులపాలెం స్టేషన్ ఎస్ఐ జి చంటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మార్టేరు-ఆచంట ప్రధాన రహదారి రూ. 4 కోట్లతో అభివృద్ధి: పితాని




ప్రజాభూమి ప్రతినిధి - ఆచంట

ఆచంటలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని, మార్టేరు నుండి ఆచంట ప్రధాన రహదారి (ఆర్ & బీ)ను రూ. 4 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు తెలిపారు. బైపాస్ రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదలకు చర్యలు తీసుకున్నామని, అన్న కాంటీన్ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రికి తాగునీటి పైపులైన్లు, గైనకాలజీ విభాగానికి డాక్టర్ నియామకంచేపట్టినట్లు వివరించారు. ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి రూ. 2 లక్షల సహాయం అందిస్తామని, పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఆచంట నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి రూ. 15 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలి పారు. ఆచంట ముత్యాలగుడిమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 2.5 కోట్లతో నిర్మాణం చేయనున్నా మని, గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించామని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సురక్ష యాప్ పై వినియోగదారులకు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

కల్తీ మద్యానికి పర్మనెంట్ కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి - కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం విధానంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపడుతున్న ఎక్సైజ్ శాఖ - ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా కల్తీ మద్యం చెక్ పెట్టేలా ప్రభుత్వం చర్యలు - యాప్ ద్వారా మద్యం వినియోగదారులకు అరచేతిలోనే సమాచారం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు మండలం పెదపాడు గ్రామంలోని మద్యం దుకాణం వద్ద కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌పై గురువారం మద్యం వినియోగదారులకు అవగాహన కల్పించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా తమ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీహెచ్డీ చేశాడన్నారు.నకిలీ మద్యం విషయంలో ఏనుగుల మేతకు చీమల మేతకు ముడిపెట్టాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారు.గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి రూ.3500కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశ్యంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములా ను తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేశారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్ గుప్పిట్లో పెట్టుకొని జే బ్రాండ్లు మాత్రమే తయారు చేశారు. దీని ద్వారా రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కొల్పోయారు..30లక్షల మంది అనారోగ్యం పాడినట్టు వెల్లడించారు. గత ఐదేళ్లు సరఫరా చేసి జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశారు. మద్యం కుంభకోణంలో డీకార్ట్ లాజిస్టిక్స్ ఖాతా నుంచి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి (ఎండీగా పెద్ది రెడ్డి స్వర్ణలత- మిథున్ రెడ్డి తల్లి) రూ.5కోట్లు జమైనట్లు సిట్ తేల్చిందన్నారు. ఏలూరులో ఒకరు చనిపోతే విచారణ చేయించాం. పోస్టుమార్టం చేయించాం. ఏదో కారణంతో చనిపోతే దాన్ని కూడా మద్యానికి లింక్ చేసి వైసీపీ సైకో బ్యాచ్



పైశాచిక ఆనందం పొందుతున్నారు. యాచ కులు చనిపోయిన కూడా నకిలీ మద్యం కారణమని పోస్టులు పెడుతున్నారు. ఏలూరు సంఘటనలకు సంబంధించిన మద్యా న్ని (రాయల్ లేన్సర్ విస్కీ) ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్ ల్యాబ్ కు పంపగా కల్తీ మద్యం కాదని ల్యాబ్ నిర్ధారించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శాంపిళ్లను సేకరించి పరీక్షించ డం జరుగుతున్నాయని ఎమ్మెల్యే ప్రభాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి





స్థానికులతో సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

### -వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని మార్కండేయ నగర్, మేళాపురం ప్రాంతాలలో పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతాలలో ప్రధానంగా రహదారుల సమస్య ఎక్కువగా ఉందని, వర్షాల కారణంగా రహదారి మొత్తం బురదమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుకోసం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలోనే రహదారులు, కాలువల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న రూ.92 కోట్లతో వార్డుల అభివృద్ధి చేపడతామన్నారు. రాజకీయాలకు అతీతంగా వార్డుల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ముందుకెళతామని తెలిపారు. హిందూపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా నిలబెట్టేందుకు పట్టణ ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగమణి, వార్డు ఇంచార్జ్ మహమ్మద్ అమీన్, టిడిపి నాయకులు నజీర్, నూర్, జనసేన నాయకులు నాగభూషణ్, ఏఈ శంకర్, మున్సిపల్ అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో అప్రకటిత విద్యుత్ కోతలతో అవస్థలు

### భక్తులకు, వృద్ధులకు ఇబ్బంది కలిగించవద్దు
### విద్యుత్ కోతల సమయాలు తెలపండి
### నిరంతర విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోండి
### విద్యుత్ శాఖ అధికారులకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్ కుమార్ విజ్ఞప్తి



ప్రజాభూమి, అనంతపురము/ పుట్టపర్తి

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అనధికారికంగా ఎప్పుడు పడితే అప్పుడు ఏడాపెడా విద్యుత్ కోతలు విధిస్తున్నారని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్ కుమార్ అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. విద్యుత్ కోతల వల్ల భక్తులు, ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నవంబర్ లో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నందున, ఆ సమయం దగ్గర పడుతున్నదని, దీంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారన్నారు. ఇక, ఎక్కువ శాతం భక్తులు వివిధ రకాల అపార్ట్మెంట్లో స్థానికంగా నివాసం ఉన్నందున విద్యుత్ అంతరాయం వల్ల లిఫ్ట్, నీటిని ఉపయోగించుకునేందుకు అవస్థలు పడుతున్నారన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు విద్యుత్ అంతరాయం గురించి తెలియజేసినట్లయితే, ప్రజలు తగిన జాగ్రత్తల్లో ఉంటారన్నారు. విద్యుత్ శాఖ వారు సైతం శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లయితే, ప్రజలకు భక్తులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. వీటిని అన్నిటినీ పరిగణలోకి తీసుకుని, ఏ రోజు ఏ ప్రాంతం పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందో పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపినట్లయితే, కొంతవరకు ఇబ్బందులకు గురికాకుండా, ముందు జాగ్రత్తలు ప్రజలు తీసుకుంటారని జి.సురేష్ కుమార్ సూచించారు. అవకాశాన్ని బట్టి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఈ విధంగా అప్రకటిత విద్యుత్ కోతలను ఆపాలని ఆయన కోరారు.

## రెన్యూ సోలార్ ఎనర్జీ కంపెనీకి భూములను లీజుకు ఇవ్వడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు..!

### - గుత్తి మండల రైతులకు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భరోసా

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

రెన్యూ సోలార్ ఎనర్జీ సంస్థకు భూములను లీజుకు ఇవ్వడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండలానికి చెందిన పలు గ్రామాల రైతులకు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భరోసా ఇచ్చారు. ఈ మేరకు సోలార్ సంస్థకు భూములను అప్పగించే విషయమై గుత్తి రెవెన్యూ అధికారులు, గుత్తి మండల పరిధిలోని బేతాపల్లి, ధర్మాపురం, ఊబిచర్ల, బాచుపల్లి గ్రామాల రైతులతో గుంతకల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

సోలార్ సంస్థకు భూములు అప్పగించిన రైతులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా తక్షణమే పరిష్కరించాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్,గుత్తి తహశీల్దారు పుణ్యవతిలకు ఎమ్మెల్యే సూచించారు. పొలాల్లో పంటలు సాగుచేసిన రైతులకు బోర్లు , పండ్ల తోటలకు అయిన ఖర్చును అంచనా వేసి నష్టపరిహారాన్ని అందించేందుకు సోలార్ సంస్థ సిద్ధంగా ఉందని తెలియజేశారు. వర్షాకాలంలో పండే భూముల కంటే తరి పొలాలు కలిగిన రైతులకు కొంత అధికంగా లీజు మొత్తం చెల్లించాలని రైతులు కోరగా.. సోలార్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. 30 సంవత్సరాల పాటు సోలార్ సంస్థ ఆధీనంలో భూములు ఉంటాయి. భూములు ఏమవుతాయోనన్నా ఆందోళన చెందవద్దని. ఏ రైతుకు సంబంధించిన భూమి సరిహద్దులు ముందుగానే ఏర్పరిచి వారి వారి భూమి సర్వే నెంబరు, కోఆర్డినేట్స్ ద్వారా హద్దులు ఆన్లైన్లోనూ, మొబైల్లోనూ కూడా చూసుకోవచ్చని తెలిపారు. ఈ రెన్యూ సోలార్ సంస్థ ద్వారా సుమారు పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, మొదటగా ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రెన్యూ సంస్థ ప్రతినిధి ప్రకాష్, గుత్తి మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బేతాపల్లి, ధర్మాపురం, ఉబిచెర్ల, బాచుపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.






భూమి ని పరిశీలిస్తున్న దృశ్యం

## దళితుల భూముల అన్యాక్రాంతం చేయనివ్వం ..

### -ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు. రామాంజప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ గోళ్లాపురం పంచాయతీ పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు రామాంజప్ప పేర్కొన్నారు. గురువారం గ్రామంలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు.అదే పంచాయతీలో డైక్లాట్ లో సర్వే నంబర్ 169 /4లెటర్ లో 3.89 సెంట్లు, 170/1 లెటర్ లో 1.90 సెంట్లు మాదిగ మేకల రంగన్న గారి నరసింహప్ప పేరుమీద విక్రయం జరిగిందని, అతని వారసులైన ఆదిలక్ష్మమ్మ, నరసింహప్ప, రామాంజమ్మ ఆ భూమిని ప్రతి సంవత్సరం పంట పెట్టుకుని సాగులో ప్రస్తుతం ఉన్నారని తెలిపారు. అయితే బీసీ వర్గానికి చెందిన వారి పేరు మీద అడంగల్ రెవెన్యూ వారు ఎక్కించడం జరిగిందని, వారికి వత్తాసు పలుకుతూ పేదవారైనా దళితులు మీద చిన్న చూపు చూస్తూ అడంగల్లు వారి పేరు మీద ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అరపించారు. పేదవారైన దళితులు తమ దృష్టికి తీసుకురావడంతో పరిశీలించడం జరిగిందన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో చర్చించి దళితులకే అడంగల్ వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వివి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

అన్నదానం నిర్వహిస్తున్న ప్రభాస్ అభిమానులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వరల్డ్ వైడ్ స్టార్ ప్రభాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం హిందూపురం రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముద్దిరెడ్డిపల్లి లోని రూపశ్రీ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్వీ థియేటర్ లో వేసిన ప్రత్యేక షో లో అభిమానులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ప్రభాస్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని వెంకటేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ తేజ, సాయి చరణ్, రవి ,నితిన్, వినయ్, మంజునాథ్, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం.. వీరజవాన్ లాన్స్ నాయక్‌కు ఘన నివాళి

### ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి ఒంటిమిట్ట:

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు ఒంటిమిట్ట మండలంలోని రాచపల్లి గ్రామంలో ఘన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సరిహద్దుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించే క్రమంలో జరిగిన భీకర యుద్ధంలో వీరమరణం పొందిన రాచపల్లి గ్రామానికి చెందిన లాన్స్ నాయక్ స్మారకార్థంగా గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు అమర జవాన్ త్యాగాలను స్మరించుకుంటూ ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను ప్రతి పౌరుడు స్మరించుకోవాలి. వారి త్యాగమే మన భద్రతకు పునాది," అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొని అమరవీరునికి జోహార్లు అర్పించారు.

## సామాజిక చైతన్యంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ప్రజాభూమి, వేంపల్లె

సామాజిక చైతన్యంతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ముందడుగు వేస్తున్నారు.





ఎన్ఎస్ఎస్ యూనిట్ 11, 13, 14, 15 యూనిట్ ఆధ్వర్యంలో కొండవాండ్లపల్లి, తాళ్లపల్లి, కుమ్మరాం పల్లె, కుమార కాల్వ గ్రామాలలో రెండవ రోజు ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో అక్షరాస్యత, రోడ్డు భద్రత, స్వేచ్ఛ భారత్ వంటి అంశాలపై అవగాహన మరియు ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్, ఏఎస్సై. భాస్కర్ రెడ్డి, వేంపల్లె పంచాయతీ ఈవో ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి రెడ్డి, యూనిట్ ఆఫీసర్లు తిరుపతిరెడ్డి, సుబ్బరాయుడు, గోవర్ధన్, మరియు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సినీ నటుడు ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



సినీ నటుడు రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సినీ హీరో ప్రభాస్ 46వ పుట్టిన రోజు సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేంపల్లెకు చెందిన ఎలిశెట్టి రాజు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రెబల్ స్టార్ జిందాబాద్, రాజులకే రారాజు ప్రభాస్ రాజు అంటూ అభిమానులు జేజేలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు రాజేష్, వేమా పవన్, పవన్, హేమంత్, జగన్, అబ్దుల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ప్రజల భద్రతే ప్రాధాన్యం కడప నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకా శం ఉండటంతో, అక్కడి ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారని తెలిపారు.ప్రమాదకర ప్రాంతాల కు దూరంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించే ప్రమా దం ఉన్నం దున, ప్రజలు అవి దాటే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు.విద్యుత్ స్తంభాలు, తీగలు దగ్గర పిల్లలు, పెద్దలు వెళ్ళరాదని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం ఉన్నందున, చిన్నారులు వృద్ధులు ఇళ్లలోనే ఉండాలని సూచించారు.పాత ఇళ్లలో లేదా చెట్ల కింద ఉండకూడదని ప్రజలకు సూచించారు.అధికారులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు చర్యలు తీసుకోవాలి అన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న కాలనీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అత్యవసర సాయం అవసరమైన సందర్భాల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను సంప్రదించవచ్చని తెలిపారు.శానిటేషన్ పనులు వేగంగా చేపట్టాలని, దోమల సమస్యను నివారించేందుకు తగిన చర్య లు తీసుకోవాలనిఅధికారులకు ఆయన కోరారు.రాబోయే రెండు మూడు రోజులు ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## హాల్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులకు వైకాపా నాయకుల పరామర్శ



ప్రజాభూమి,పులివెందుల

కొద్దిరోజుల క్రితం కారు ప్రమాదంలో గాయపడ్డ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు పరామర్శించారు. వ్యక్తిగత కార్యక్రమాల్లో భాగంగా కడప నుండి పులివెందులకు తిరుగు ప్రయాణంలో గొందిపల్లి వద్ద హాల్ గంగాధర్ రెడ్డి కారు అదుపుతప్పి ప్రమాదానికి గురికాగా కారులో ప్రయాణిస్తున్నటు వంటి గంగాధర్ రెడ్డి సోదరుడు గంగిరెడ్డి తదితరులు గాయపడి మెరుగైన చికిత్స అనంతరం డిశ్చార్జ్ కాబడి తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న సతీష్ రెడ్డి గురువారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్ బాషా తదితరులతో కలిసి గంగాధర్ రెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి అధైర్యపడవద్దని అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో హాల్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు మహర్దశ

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు మహర్దశ పట్టనున్నట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్ర సాద్ అన్నారు. ఈ మేర కు గురువారం స్థానిక పట్టణంలోని బీజేపీ నాయకులతో కలిసి గ్రామ పంచాయతీ ఈఓ ఏమిరెడ్డి నాగభూషన్ రెడ్డి ని కలసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం వేంపల్లి పట్టణంలో ఉన్న పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబల్ ఇంజన్ సర్కార్లో 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు రూ. 410.76 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్న ఆవులను, కుక్కలను, పందులను గ్రామం నుండి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. వర్షాకాలం కాబట్టి దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని కోరినట్లు తెలిపారు. పారిశుద్ధ్యం పై ఎక్కువ శ్రద్ధ వహించి గ్రామంలో చెత్తాచెదారాలు లేకుండా శుభ్రం చేయించాలని కోరినట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిం చి స్వచ్ఛ వేంపల్లె గా గ్రామాన్ని తీర్చిదిద్దాలని ఈఓ నీ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివకృ ష్ణ, యువ మోర్చా నాయకులు ఎర్రబోయిన రవి యాదవ్, మునగల చంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే..!!

### -మట్టి రోడ్లతో గ్రామస్తుల ఇబ్బందులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సినీనటులు నందమూరి బాలకృష్ణ ప్రాతినిత్య వహిస్తున్న హిందూపురం నియోజకవర్గం లోని లేపాక్షి మండలం చోళ సము ద్రం పంచాయితీ పరిధిలో ఉన్న నాగన పల్లిలో చినుకు పడితే చిత్తడిగా మారిపోతుంది. గ్రామంలో రహదారులు, మురుగు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వర్షాకాలం వచ్చిం దంటే చాలు గ్రామస్తులు ఒక్కసారిగా భయపడాల్సిన పరి స్థితి నెలకొంది. దీనికి ప్రధానక కారణం గ్రామంలో సరైన రహదారులు లేకపోవడమే. కనీసం అంతర్గత రహదారి కూడా లేకపోవడం, ఉన్న రహదారు మట్టివి కావడంతో చినుకు పడితే గ్రామమంతా బురదమయంగా మారు తోంది. దీంతో గ్రామంలో వృద్ధులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు వర్ణణాతీతం. విద్యార్థులు బురదలో జారి పడటం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు పాడు చేసుకోవడం పరిపాటిగా మారిపోతున్నది. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం వెళ్లాల్సిన రోగులు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. సమస్యను ఎన్ని సార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్కరూ కూడా తమ సమస్యను పరిష్కరించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తమ గ్రామంలో రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలను చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



బురదగా మారిన గ్రామంలోని రహదారి



బురదలో పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు